సూక్తులు

# సుమధుర సుభాషితాలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# సుమధుర భాషితాలు

సంకలనం, రచన

డాక్టరు ఒ.ఎ. శర్మ

# ELOQUENT EXPRESSIONS

COMPILED & WRITTEN

By

**DR. O.A. SARMA**

**R.K. PUBLICATIONS**

NAMPALLY, HYDERABAD - 1

# ఈ పుస్తక పరిచయ వాక్కులు

సుమధుర భాషితాలు ఎంతో గంభీరమైన, విస్తృతమైన, మనోహరమైన భావాలతో ఇతరుల మనసులను రంజింపజేసే శక్తి గల పదాల/మాటల మూటలు. వీటిల్లో సూక్తులు, ఉద్ధారములు, నీతి వాక్యములు, సామెతలు, ఆర్యోక్తులు, కవివాక్కులు వగైరా అంశములు విశదీకరింపబడినవి. వీటిని వివిధ శీర్షికల్లో పొందుపరిచాను (అనుక్రమణిక చూడండి).

ఈ సుమధుర భాషితాలు అందరినీ అక్షరాస్యులుగా చేయడానికి, సమాజంలో సౌజన్యం పెంపొందించడానికి తోడ్పడతాయి. సర్వమానవ సౌభ్రాతృత్వమే ధ్యేయంగా పెట్టుకొని విశ్వకళ్యాణ ప్రాప్తి కొరకు ఈ కృషి సలపడం జరిగింది.

జాతి, మతం, కులం, ధనం, రాష్ట్రం, అభిమానం అనే అడ్డుగోడలకు అతీతంగా యోచనాశక్తిని సద్వినియోగం చేసేటట్లు మాతృభాష మరియు ఇంగ్లీషులో సరితూకం చిందించబడింది. వ్రాతలోని ప్రతి శీర్షికలో మాతృభాషకు అగ్రస్థానం ఇవ్వబడింది; అనగా తెలుగులో ముందు తదుపరి ఇంగ్లీషులో పదకూర్పు జరిగింది.

సేవానిరతి యొక్క ఉత్కృష్టత విస్తృతం కావాలి. కొంత సాహిత్యపరిచయం జరిగింది. ఆలోచనా దక్షతను పెంపొందిస్తుంది ఈ పుస్తకం. నిర్మాణాత్మక దృక్పథాన్ని పోషిస్తుంది.

ఈ పుస్తకం ఒక విజ్ఞాన ఖని/గని. మీకు టైమ్‌పాస్ (time-pass) కాలక్షేపం. మీ తీరిక సమయాల్లో కుటుంబసభ్యులతో గూడి చదువవచ్చును.

మాతృభాషా ప్రియత్వం ఉట్టిపడాలని ఆకాంక్షతో ఈ కార్యక్రమం తలపెట్టాను/ చేపట్టాను.

'I love and honour Learning ; if rightly used, it is the noblest and most powerful human acquisition' అని అన్నారు Montaigne.

ఈ సుభాషితములు వ్రాసిన/ఉచ్చరించిన మహనీయుల పేర్లు వాటి దిగువన పొందుపరచబడినవి; దిగువన పేరులేని సుమధుర భాషితములు నేను అల్లినవి.

The name of the Writer of the eloquent expression is printed underneath the expression ; such of those which do not carry the suffix name are coined by me.

A well-chosen word has the inherent power to change defeat into victory, to bring about harmony in chaos, to reform and resurrect a chequered career, and to widen the sphere of understanding - it is a medicine to set right lapses.

పాఠకుల ప్రతిస్పందన నాకు ఎంతో విలువ కావున ఎదురుచూస్తుంటాను.

ఆధార (reference) పుస్తకములు :

1. భావన - యువభారతి 1976
2. సూక్తులు-హితోక్తులు-2 రచన. సంకలనం - కప్పగంతుల మురళీకృష్ణ 1993

ఈ రచయితలకు ధన్యవాదములు.

గ్రంథకర్త author

డాక్టరు ఒ.ఎ.శర్మ

Dr. O.A. Sarma

# అనుక్రమణిక Contents


| Topic | Page |
|---|---|
| అంతఃకరణము mind ఆత్మ soul | 1 |
| అందం beauty | 1 |
| అత్యాశ greed | 2 |
| అదృష్టం luck | 2 |
| అధికబరువు obesity | 2 |
| అధికారం authority | 3 |
| అనుభవం experience | 3 |
| అపజయం defeat | 4 |
| అప్పు debt | 4 |
| అలంకారం decoration | 5 |
| అలంకారయుక్త ప్రవచనాలు figurative expressions | 5 |
| అలవాట్లు habits | 11 |
| అవకాశం opportunity | 12 |
| అసూయ jealousy | 12 |
| అహంభావం egoism, egotism | 13 |
| అహింస *ahimsa* | 13 |
| ఆకలి hunger, appetite | 13 |
| ఆనందం happiness, joy | 13 |
| ఆరోగ్యం health | 15 |
| ఆశ hope | 16 |
| ఆస్తి property | 17 |
| ఇంగ్లీషు English | 17 |
| ఇది మీకు తెలుసా? Do you know ? | 17 |
| ఇహము, ఇహలోకం this world | 22 |
| ఉల్లాసం cheerfulness | 23 |

| Topic | Page |
|---|---|
| ఓటమి defeat, failure | 23 |
| ఓర్పు, క్షమ patience, forbearance | 23 |
| కంప్యూటర్ computer | 24 |
| కర్మ *karma* | 24 |
| కష్టం difficulty | 24 |
| కానుక / జ్ఞాపిక memento | 24 |
| కామం lust | 25 |
| కార్యం, కర్తవ్యం action | 25 |
| కాలం time | 26 |
| కుటుంబం family | 27 |
| కృషి effort | 27 |
| కోపం, క్రోధం anger | 27 |
| కోరికలు desires | 28 |
| (స)క్రమశిక్షణ discipline | 29 |
| క్షమించడం forgiveness | 29 |
| గణతంత్ర దినం Republic day | 30 |
| గర్వం pride | 30 |
| గుణాలు, స్వభావం qualities & nature | 31 |
| గ్రంథాలయం library | 31 |
| జయం, విజయం success | 31 |
| జీవితం life | 31 |
| జోకులు jokes | 36 |
| టెర్రరిసమ్ terrorism | 37 |
| ట్రాఫిక్ నిబంధనలు traffic rules | 37 |
| డబ్బు money | 38 |
| తప్పు mistake | 39 |

# అనుక్రమణిక Contents


| Topic | Page |
|---|---|
| దాంపత్యం family life | 39 |
| దుఃఖం grief | 39 |
| దూషణ abuse | 39 |
| దేశం, దేశభక్తి patriotism | 40 |
| ద్వేషం hatred | 40 |
| దైవం God | 41 |
| ధనం wealth | 43 |
| ధర్మం *dharma* | 44 |
| ధైర్యం courage | 47 |
| నవ్వు laughter | 47 |
| నిజం reality, fact | 47 |
| నిజాయతి honesty | 48 |
| నీతి morals | 48 |
| నేరం offence, crime | 48 |
| న్యాయం, చట్టం justice, law | 49 |
| పగ enmity | 49 |
| పఠనం reading పుస్తకం book | 49 |
| పత్రికలు newspapers | 49 |
| పరలోకం, స్వర్గం heaven | 50 |
| పరోపకారం help to the needy | 50 |
| పుట్టుక, చావు life and death | 50 |
| పెద్దమనిషి gentleman | 51 |
| పెళ్ళి marriage, wedding | 51 |
| పొదుపు frugality, economy | 52 |
| ప్రజాస్వామ్యం democracy | 52 |
| ప్రపంచం world, universe | 52 |

| Topic | Page |
|---|---|
| ప్రవర్తనా నియమావళి Code of conduct | 53 |
| ప్రార్థన prayer | 58 |
| ప్రేమ love | 59 |
| బాధ pain | 60 |
| బాల్యం childhood | 60 |
| భంగపాటు fail, failure | 61 |
| భక్తి *bhakti*, devotion | 61 |
| భయం fear | 62 |
| భాష language | 62 |
| మంచితనం virtue | 62 |
| మతం religion | 64 |
| మనస్సు mind | 65 |
| మరణం death | 66 |
| ముక్తి *mukti*, liberation | 66 |
| మూర్తిమత్వం personality | 66 |
| మేధావి intellectual person | 66 |
| మోక్షం *moksha*, salvation | 67 |
| మోహం passion, concupiscence | 67 |
| మౌనం silence | 67 |
| యౌవనం youth | 67 |
| రాజకీయాలు politics, politicians | 67 |
| లోకం రీతి/పోకడ ways of the world | 68 |
| వదంతి, పుకార్లు hearsay, rumour | 72 |
| వార్ధక్యం senility, old age | 72 |
| విజ్ఞానదీపికలు rubies of wisdom | 73 |
| విద్య education | 77 |

# అనుక్రమణిక Contents


| Topic | Page |
|---|---|
| విధి fate | 77 |
| వివాహం marriage, wedlock | 77 |
| వివేకి sensible person | 78 |
| విశ్వం universe | 78 |
| వృద్ధి prosperity | 78 |
| వైరాగ్యం renunciation | 79 |
| వ్యసనాలు addictions, e.g. drinking, drugs | 79 |
| వ్యాకులము melancholy | 79 |
| వ్యాధులు, వైద్యం diseases, treatment | 79 |
| వ్యాయామం exercise | 79 |
| శత్రువు enemy | 80 |
| శరీరం body | 80 |
| శాంతి peace | 81 |
| శాస్త్రం science | 81 |
| శ్రద్ధ *shraddha* | 82 |
| సంఘం, సమాజం society | 82 |
| సంతోషం happiness | 82 |
| సంప్రదాయం tradition | 83 |
| సంభాషణ conversation | 84 |
| సంస్కారము, సంస్కరణ refinement, polished behaviour | 84 |
| సత్యం truth, అసత్యం untruth | 84 |
| సలహా advice | 85 |
| సహనం tolerance | 85 |
| సాధన practice | 86 |
| సామెతలు proverbs | 86 |
| సుఖం pleasure | 87 |
| సూక్తులు sayings | 87 |
| సృష్టి, కుటుంబనియంత్రణ family planning | 98 |
| సేవ service | 98 |
| సోమరితనం laziness | 98 |
| స్వామి వివేకానంద వాక్కులు/సూక్తులు Noble thoughts, inspiring emotions of Swami Vivekananda | 99 |
| స్వార్థము, స్వార్థపరత్వము selfishness | 100 |
| స్త్రీ woman | 100 |
| స్నేహం friendship | 100 |
| హక్కులు rights, privileges | 101 |
| హితవు, హితవాక్కులు, బోధ goodwill | 101 |

# సుమధుర భాషితాలు

## అంతఃకరణము mind ఆత్మ soul

* ఆత్మ అవినాశి; పుణ్యాత్ముల ఆత్మ అవినాశి మరియు దైవికం/ పవిత్రం.
All men's souls are immortal, but the souls of the righteous are immortal and divine. -Socrates

The soul, immortal as its sire, shall never die. -Montgomery

* నైనం ఛిందంతి శస్త్రాణి ... ... -భగవద్గీత

* 1. నీ మనసులోనే శాంతం ఉన్నదని భావించు.

* 2. నీ మనసులోనే శాంతం ఇమిడియున్నది. Search for Peace in your soul only.

* నిద్ర మనసుకే గాని ఆత్మ కెలా కాదో, చావు దేహానికి కాని ఆత్మకు అంటదు.
-స్వామి సుందర చైతన్యానంద

* దేహ బుద్ధితో చూచిన నేను నీకు దాసుడిని. జీవబుద్ధితో చూచిన నేను నీ అంశాన్ని. ఆత్మ బుద్ధితో చూస్తే 'నేనే నీవు - నీవే నేను'.
- ఆంజనేయుడు (సీతారామ సంవాదం) -సూక్తులు-హితోక్తులు-2

## అందం beauty

* అందం: శరీరం మీది కమాన్లు, వంపులు.
Beauty: arches and curves on the body.

* సౌందర్యము, ఆనందము విడదీయరాని రెండు శక్తులు. -అరవిందయోగి

* అందమె ఆనందం ఆనందమె జీవిత మకరందం. -లోకహిత గానం

* అందం చర్మపు తళుకేగా. Beauty is after all skin- deep.

* బాహ్యశుభ్రతతో పాటు అంతర అవయవముల శుభ్రత కూడా ముఖ్యం. నాలుక గీచుకోగలం గాని పేగుల్లోపల గీచుకోలేం కదా! - Dr. O.A.Sarma. -*Medical Dictionary*
Inner cleanliness is as important as outer beauty.

* సౌందర్యం భగవంతుని చేవ్రాలు. - Emerson.-సూక్తులు -హితోక్తులు-2

* 'అద్దమెందుకు లే' అందాలు తెలుప' Why a mirror to mirror beauty ?
* నిజమైన అందం సుస్థిర అంతరంగం. Real beauty is true conscience.
* చేపల్లాంటి కళ్ళు, శంఖాల్లాంటి చెవులు, కలువ కాడల్లాంటి చేతులూ, సన్నజాజితీగలా 'ఉన్నట్టా లేనట్టా' అనిపించే నడుమూ, కొంగకున్నట్టు కాళ్ళు, మందగమనం కలిగి ఉండటమేనా అందం!
* హృదయ సౌందర్యం లేని శరీర సౌందర్యం వ్యర్థం అన్నారు. -స్వామి వివేకానంద
* ప్రపంచంలో మిక్కిలి అందమైన వస్తువులు నిరుపయోగం. ఉదాహరణకు: నెమళ్ళు మరియు తామరపూలు.
  Remember that the most beautiful things in the world are the most useless, peacocks and lilies, for instance. -Ruskin

## అత్యాశ greed

* లంచగొండితనం/ అవినీతి అత్యాశకు తనయుడు.
  Corruption is the son of Greed.
* అత్యాశ మరియు అసూయ తోడు కష్టములు. Consumed with greed and envy.
* వయసు పెరిగిన కొద్దీ అత్యాశ ఉరకలు వేస్తూ పెరగొచ్చు.
  While man becomes old, his greed becomes youthful.
  -Brahma Kumaris

## అదృష్టం luck

* అదృష్టవంతుణ్ని సముద్రంలోకి తోసినా చేపను నోట కరుచుకొని తేలి వస్తాడు.
  Throw a lucky man into the sea, and he will come up with a fish in his mouth. -Arab proverb
* అదృష్టం చెప్పిరాదు, దురదృష్టం చెప్పిపోదు. -సామెత
* అదృష్ట జాతకుని ఎన్నుకోలేము, దురదృష్ట జాతకుణ్ని తీసివేయలేము.

## అధికబరువు obesity

* అధిక బరువు: శరీరంలోని కొవ్వుకణముల క్రూరప్రభుత్వం.
  Obesity: tyranny of the fat cells in the body.

* అధికబరువు జమచేసుకొన్నవారికి తిండే దైవం. సర్వస్వం.
Ever-eating and overeating campaign.

Dictum for the obese: Food is first, rest is next.

* ఒబిసిటీకి పరిహారం - చిరుయత్నం చిరకాల ఫలప్రదం : నడక.
Cure for the obese - The little wonder that works wonders : Walking

* కండకావాలి, కొవ్వు వద్దు. కండ కోరుకో. కొవ్వు కాదు. Be fit, not fatty.

* మందగిరి మాంసగిరి కావలెను. Kill 'Fat' before it kills you !

* గృహరాణికి కొవ్వు శరీరం, షుగర్/చక్కెర వ్యాధి; ఇంట్లో పనిమనిషికి దృఢకాయం.

* అధిక బరువుకు కారణం: ఎగుబడి ఎక్కువ (అధిక ఆహారం) దిగుమతి (కేలరీల వ్యయం/ వ్యాయామం) తక్కువ.
Obesity is due to overeating and under-exercising.

* 'తిందాం, ఖుషీగా ఉందాం' అనే సులువు మార్గం 'ఒబీసిటీ' కి దారి తీస్తుంది.
"Let us eat, and be merry" attitude leads to obesity.

* అధికబరువు జమచేసుకొన్న వారికి హితువు: బీదరిక రేఖ దిగువన అలమటించి పోతూ 'అన్నమో రామచంద్రా!' అని వాపోతూ ఉన్న వాళ్ళ దుస్థితి గ్రహించి పొట్టపెంచకండి.
Advice to obese people: See the plight of people below the poverty line.

## అధికారం authority

* అధికారంలో ఉన్నవాళ్లని ధిక్కరించకుండా ఉండటం ఉత్కృష్ట ధర్మం.
The highest duty is to respect Authority. -Pope LeoXII

* అల్పబుద్ధివాని కధికార మిచ్చిన దొడ్డవారినెల్ల దొలగగొట్టు -వేమన

## అనుభవం experience

* అనుభవం అనేది వాళ్ళ మూర్ఖత్వం, దుఃఖాల/విషాదాల జాబితా.
Experience is the name men give to their follies or their sorrows. -Alfred de Musset

* అనుభవం వాక్ష బాధల సారం.
Experience is the extract of suffering. -Arthur Helps

* అనుభవానికి బదులు నిలిచే సంఘటన మరొకటి లేదు.
There is no substitute for experience.

* అనుభవం పెద్దగురువు. Experience is a wise teacher.
Experience : a comb given by life after your hair is lost.

## అపజయం defeat

It is defeat that turns bone to flint;
it is defeat that turns gristle to muscle;
it is defeat that makes men invincible.

-Henry Ward Beecher, *Royal Truths*

* అపజయం అంటే ఏమిటి? అవగాహ(న)ము , పురోగమనానికి నాంది.
What is defeat? Nothing but education, nothing but the first step to something better. -Wendell Phillips

* అపజయం అంటే నిరాశ కాదు, తాజా చురక
Defeat should never be a source of discouragement but rather a fresh stimulus. -South

## అప్పు debt

* అప్పు చేసి పప్పు కూడు తిననేల? Why feast with borrowed money?

* మరణంతో అన్ని బాకీలు తీరిపోతాయి.
He that dies pays all debts. -Shakespeare, *Tempest* Act III, sc.2

* ఒకదేశం చేసిన అప్పు ఆ దేశసౌభాగ్యానికి ఆశీర్వాదం.
A national debt..... a national blessing. - Hamilton

* అప్పులేనివాడె అధికసంపన్నుడు. -వేమన

* అప్పు తీసుకునే ముందు అప్పిచ్చిన అప్పారావు స్నేహం కావాలా లేదా అప్పు ఎగ్గొట్టాలా నిర్ణయించు.
Before borrowing money from your friend, decide which/ whom you need more.

## అలంకారం decoration

* 1. చేతిలో ఖడ్గం రాణికి అందం 2. అందం రాణికి హంగు; చేతిలో ఖడ్గం దానికి చిహ్నం.
Beauty is power; a smile is its sword. -Charles Reade

* స్త్రీకి సిగ్గే అలంకారం

* మగువ కేల నగలు మనసిచ్చు మగదున్న? - నార్ల వెంకటేశ్వరరావు

## అలంకారయుక్త ప్రవచనాలు figurative expressions

* మిన్ను విరిగి మీదపడ్డట్లు Bolt from the blue

* ...టీ కప్పులో తుఫాన్ Storm in a tea cup

* సంతకాల సేకరణ ఉద్యమం Signature campaign

* క్రోధావేశం వద్దు, ఆశాజ్యోతి వెలిగించాలి.
Don't generate heat, we have to generate light.

* మూలిగే నక్కమీద తాటికాయ పడినట్లు. Heaping insult on injury.

* అసలుకి ఎసరైతే మరి కొసరుకి?

* నువ్వేనా! ఎన్నాళ్ళకు కలిశాం, మళ్ళీ!
Meeting after many years: Ah! Same old you!

* Suspicion has a parent: Fear. Suspicion can degenerate to hatred, at the whisper of a rumour ,which explodes to violence.

* టెర్రరిసమ్‌ను ఆపుట కొరకు యత్నం రాజ్యాంగ ఐద్ధం కాదు రాజ్యాంగ బద్ధకం.-ఒక వార్త

* వెలుగు అనేది భగవంతుని నీడ. -Plato, సూక్తులు-హితోక్తులు.2

* వివేకంతో కూడిన భయం భద్రతకు తల్లి వంటిది. -Burke,- సూక్తులు-హితోక్తులు.2

* టీకాయొక్క మేలు: భవిష్యత్తును ఊహించలేవు కాని కాపాడగలవు.
You can't predict her future... But you can protect it.
-principle of Vaccination

* స్వల్ప విషయాలే మనల్ని చికాకు పరచి బాధపెట్టేవి.

* ఏనుగును తప్పించుకోగలం గానీ దోమను ఏం చేయగలుగుతాం.
-Willings-సూక్తులు, హితోక్తులు.2

* శరీరానికి స్నానం వంటిది మనసుకు ధ్యానం -జిడ్డు కృష్ణమూర్తి

* సింహాసనమనగా ఏమున్నది? మఖ్మల్‌కుట్టి రాళ్ళు పొదిగిన కర్రకుర్చీ.
-Napoleon-సూక్తులు- హితోక్తులు-2

* సంస్కారం, సభ్యత అనేవి ఎక్కడికి వెళ్ళినా గౌరవం లభింపజేసే పాస్‌పోర్టులు.
-Johnson-సూక్తులు-హితోక్తులు-2

* వాగ్దానాలు కొండంత. చేసేది గోరంత. Tall on promises, short on action.

* ఒక్క నిప్పురవ్వ చాలు ఎంతటి మహాసౌధాన్నయినా భస్మీరాశిగా మార్చగలదు.
-Tolstoy సూక్తులు-హితోక్తులు.2

* కిరీట ధారికి శిరోభారం తప్పదు. Heavy is the head that wears a crown.
-Shakespeare సూక్తులు-హితోక్తులు.2

* బానిసకు బాధలెక్కువ, స్వతంత్రుడికి బాధ్యత లెక్కువ. -జిల్లెళ్ళమూడి అమ్మ

* తూ.గో.జి. తూర్పు గోదావరి జిల్లా ప.గో.జి. పశ్చిమ గోదావరి జిల్లా

* ఆ. కా. మా. వై అంటే ఆషాఢ, కార్తీక, మాఘ, వైశాఖ మాసాలు–ఈ నాలుగు మాసాలు పరమ పవిత్రమైనవి. -మురళీకృష్ణ

* పైన 'వగ'లు లోపల 'పగ'లు అయితే ఏమి అందం మనిషికి? లోపల పైన బంగారం వంటి వాడైతే అదీ అందం. -యం.కె. - సూక్తులు-హితోక్తులు-2

* స్వామి (సత్యసాయిబాబావారు) 'బంగారూ ' అని సంబోధిస్తుంటారు.

* మనస్సులో మేఘాలు నిండి ఉంటే కళ్ళ ద్వారా బాష్పవర్షం కురుస్తుంది.
If clouds remain in the mind, water will fall from the eyes.

* విషాదం గతాన్ని తలచుకుంటుంది. వ్యాకులతకు పరిసరాల ప్రభావం ఉంటుంది. ఆశ ఎప్పటికీ దివ్యో.
Sorrow looks back. Worry looks around. Faith looks up.

* తుఫాను బీభత్సం భువిని తుడిచేసిన తర్వాత ఒక మొగ్గ ఉద్భవిస్తుంది. పువ్వు పూస్తుంది.
A flower will bloom after the typhoon razes the country-side.
- Nakasone

* అగ్గిపుల్లను వెలిగిస్తేనే రగుల్తుంది.
Head of the match stick is flammable only if ignited.

* వ్రాతలో క్లుప్తత చదువరులను చూరగొంటుంది.
Brevity in writing is the best insurance for its perusal. - Virchow

* క్లుప్తత, హ్రస్వత అలవరుచుకో; టెలిఫోన్ బిల్లు తగ్గుతుంది.
Blessed are the brief, for they shall lower your phone bills.

* అనుమానం పెనుభూతం లాంటిది, మనల్ని అత్యంత హింస పెట్టడానికి.
Suspicion creates devils to torment us. -Rafael Sabatini

* పోయినవి గడచిపోనీ. Let begones be bygones. -Bhavan's Journal

* మిడిమిడి జ్ఞానం మంచిది కాదు.
A little learning is a dangerous thing. -Pope
Frankenstien: a monster that destroys its creator. బ్రహ్మాసురుడు

* 1. నక్షత్రాలననుసరించి నావ నడుపు, కాని గమ్యం/ దరి ఇసుకతిన్నెలని మరువకు.
2. పైసలు పోనీ కాని రూపాయి విలువ తెలుసుకో.
Steer your ship by the stars, but don't forget the sands.
- C.H.Spurgeon

* 1. హాస్యం/ఛలోక్తి జీవితరంగంలో సమైక్య జీవనానికి నాంది.

* 2. హాస్యం ఒక జీవిత హంగు.
Humour unites us in our common humanity. - Egon Larsen

* నలుపు ఎప్పటికీ తెలుపు కాజాలదు. Black can never be white.

* తంత్రాలు జపాలు సత్యంతో సమానం కావు.

* పగతో వగను రగుల్చవద్దు. Don't kindle grief with enmity.

* జీవిత రంగంలో యుక్తాయుక్త విచక్షణ ఉప్పులాంటిది, మోజు తీపిలాంటిది; ఉప్పు ఊరగాయకు, తీపి మాధుర్యానికి .
Discretion is the salt, and fancy the sugar of life; the one preserves, the other sweetens it . -Bover

* గుర్తింపు దక్షతకు గీటురాయి. Recognition is the yardstick for talent.

* స్పందన ప్రతిస్పందనకు దారి తీస్తుంది. Action revokes reaction.

* అందమైన అలంకార చిత్రం కన్నుల కాకరక్షణ. Arabesque is picturesque.

* ప్రహసనము ఒక నవ్వు పుట్టించు నటన.
Burlesque is a ludicrous caricature.

* తన్ను తాను పొగడుకోవటం ఆపినప్పుడే హోదా పెరుగుతుంది.
Where boasting ends, there dignity begins. -Young

* నిరీక్షణలో ఉన్న ఉల్లాసం అనుభవించడంలో లేదు.
Joy is in the hunt, not in the capture.

"Expectation is keener than enjoyment". "All things that are, Are with more spirit chased than enjoyed". - Shakespeare

* ముత్తెపు చిప్పలు సహనం ప్రదర్శిస్తే ముత్యాలు ఉండేవి/దొరికేవి కాదు గదా!
If oysters tolerated grit, there would be no pearls. - Medicine Digest

* Who overcomes by force, hath overcome but half his foe.
-John Milton, *Paradise Lost*

* "The hand contains the life, heart and the head lines, but it is surprising to note that the 'fate and fortune lines' are absent."

* Perfection is achieved, not when there is nothing left to add, but when there is nothing left to take away.
- Antoine de St. Exupery

Perfection means "not nothing to add but nothing to delete".

* పుట్టుక మరియు చావు తప్పవు. వీటి మధ్య జీవితాన్ని ఆనందం చేసుకో.
There is no cure for birth and death save to enjoy the interval.
- George Santayana

* Melancholy : Feeling good about being sad.
- Graffiti, Deccan Chronicle

✳ Egotists believe in humility in other people.

- Graffiti, Deccan Chronicle

✳ జ్ఞాపకశక్తి పథంలో Down the memory lane.

✳ దృష్టిలో లేకపోతే, దూరమయినట్లే Out of sight, out of mind.

✳ నిస్సహాయత, దుర్బలుల పక్షం:
Every gun that is made, every warship launched, every rocket fired, signifies in the final sense a theft from those who hunger and are not fed, those who are cold and not clothed. -Dwight D Eisenhower

✳ In theory, there is no difference between theory and practice; but in practice, there is.

✳ To succeed in politics it is important to rise above principles. -Anon

✳ If you are near the enemy, make him believe you are far from him. If you are far from the enemy, make him believe you are near. -Suntzu

✳ పురోగమనానికి బాట గుంతల్లో సవారి
Road to power/progress is full of bumpy rides.

✳ Sadism-sadistic satire- sarcastic satire: It is not enough to succeed...others must fail. -Gore Vidal

✳ సంభవాల కన్నా సత్యం శ్రేష్ఠం.
The truth is more important than the facts.

✳ పుఱ్ఱె వెన్నుపూసకు టోపీ; వెన్నుపూస దిగువన నీ పిరుదులు.
The spinal column is a stout string of bones. The skull sits on its top and you sit on its bottom.

✳ A patriot must always be ready to defend his country against his Government. -Abbey, Edward

* శుభారంభం సగం జయం. Well begun is half done.

* [illegible]! An elephant in your pocket!

* In any subject/issue : 'Everything has been said already, but nobody listens: so we must begin again'. -Andre Gide

* " True reverence is the reverencing of other people's reverence". -Mark Twain

* వార్తలు : నిరసన తెలియ పరుస్తూ ప్రజామూక కేకలు. కొట్లాటలకు సంసిద్ధులయినారు.
News : The mob demonstrated its larynx and muscle power opposing the move.

* "Leisure for men of business, and business for men of leisure, would cure many complaints". -Davis

* సుదీర్ఘ పరిచయం గలవారితో నిర్లక్ష్యంగా ప్రవర్తించడం ఒక లోకరీతిగా అప్పుడప్పుడు చూస్తుంటాం. Familiarity breeds contempt.

* సామాజిక పరివర్తనకు అక్షరాస్యత అత్యవసరం. టి.వెంకారెడ్డి

* సంశయాత్ముడికి అన్నీ సంశయాలే. -శాస్త్ర సూక్తి

* కొందరికి కొన్ని అవస్థలు తప్పవు. గాడిద ఎంతో కోమలంగా ఉండవచ్చు, పది పిల్లలను పెట్టవచ్చు. అయినా 'బరువు మోయడం' అనేది దానికి తప్పదు.
-సుభాషితాలు, సూక్తులు-హితోక్తులు2

* చందనాన్ని మోసే గాడిదకు దాని బరువే తెలుస్తుందిగాని, దాని విలువ ఏమి తెలుస్తుంది.
The donkey that carries sandalwood knows its weight only but not its value.

* బికినీలు సముద్రపుటొడ్డును నాభిప్రదర్శన శాలలుగా మారుస్తున్నారు.
BIKINIS turn beaches into navel observatories.

* World's shortest sermon: 'Keep right' -Deccan Chronicle

* Craziness is hereditary: parents get it from their kids.
-Deccan Chronicle

* ఉబ్బసవ్యాధిగ్రస్తుని యొక్క వేదన: మనం పీల్చే గాలికి 'టాక్స్'లేదు:అయినా ఏం సుఖం?
Plight of an asthmatic: What good is the air being free if you can't breathe it?

* There is no such thing as an omen. Destiny does not send us heralds. She is too wise or too cruel for that. -Oscar Wilde

* Deft definition: Melancholy: Feeling good about being sad.

* Well-timed silence hath more eloquence than speech.
-Martin Fraquhar Tupper

* శ్లో సమః శత్రౌచ మిత్రేచ తథామానావమానయోః
శీతోష్ణ సుఖదుఃఖేషు.......... -భగవద్గీత
"Love and scandal are the best sweeteners of tea".
-Henry Fielding

"We must look upon laughter of happiness and tears of misery as the play of destiny and attend to our duties with complete equanimity of mind." -లోకమాన్య బాలగంగాధర తిలక్

స్థితప్రజ్ఞ(sedate); కర్మయోగి (doing his duty only)
– Bhavan's Journal

* శకునాభిప్రాయాలు జీవితానికి చురకలు
Sentiment is the salt that gives savour to life. -M.C.Chagla

## అలవాట్లు habits

* అలవాట్లు ప్రథమంలో సాలీడు గూళ్ళే కాని తరువాత శృంఖలాలు.
Habits are at first cobwebs, then cables. -Spanish proverb

* అలవాటును లేతదశలో అరికట్టకపోతే ఆవశ్యకతగా మారే ప్రమాదం(వ్యసనం) ఉంది.
Habit if not resisted, soon becomes necessity. -St. Augustine

* కొందరు 'మితి'ని 'అతి' గా ఆచరిస్తారు.
Some people practice moderation to excess.

* Graffiti: Fresh Vegetables, especially greens are uncanny.
తాజా కూరలు. ముఖ్యంగా ఆకుకూరలంటే చులకన.

* 'మద్యపానం' అనే ఏర జాతి పతనానికి నాంది. ఈ వ్యసనంతో రాజ్యాలు నామరూపం లేకుండా తుడిచి పెట్టుకు పోయాయి. -మహాత్మా గాంధి
Nothing but ruin stares a nation in the face, that is prey to the drink habit. History records that empires have been destroyed through that habit. -Mahatma Gandhi

* మంచి అలవాట్లు అలవరచుకొనడం కష్టతరం, చెడు అలవాట్లు పోగొట్టుకొనటం మరీ కష్టం.
While good habits are hard to form, bad ones hardly die.
-Lifco Dictionary

## అవకాశం opportunity

* చేజిక్కిన అవకాశాన్ని గుప్పిట పెట్టుకో. Seize the opportunity by the forelock.
* 1. దీపం ఉండగానే ఇల్లు సర్దుకో/చక్కబెట్టుకో.
* 2. గాలి వీస్తున్నప్పుడే తూర్పార పట్టుకో. Make hay while the sun shines.
* 1. పెనం వేడిగా ఉన్నప్పుడే రొట్టె కాల్చు.
* 2 కొలిమి లో కాలుతున్నప్పుడే ఇనుమును లొంగదీయి.
Strike the iron when it is hot.

* 1. భూమితడిసినప్పుడే నాగలి పట్టుకో. 2. తొలిచినుకు పడగానే దున్ను.
Plough deep while sluggards sleep. -Benjamin Franklin

* అంగుళం స్థలమిస్తే అడుగు ఆక్రమిస్తారు.
Give some people an inch and they want to become a ruler.

## అసూయ jealousy

* అసూయ ఉంటేనే ప్రేమ విలువ తెలుస్తుంది.
He that is not jealous is not in love . -St. Augustine

* ఓ అసూయా! గోరంతలు కొండంతలు చేసేదానా
O Jealousy! thou magnifier of trifles. -Schiller

* అసూయ మనసు నావరించిన కామెర్ల వ్యాధి. -స్వామి సుందరచైతన్యానంద

Jealousy's eyes are green. -Shelly

## అహంభావం egoism, egotism

* నాకన్నామిన్న మరొకటిలేదు.

Egotism : Nothing is more to me than myself.

-Stirner, *The Ego and his Own*

* అహంభావులు ఇతరులలో నున్న నమ్రత ఆసరాగా తీసుకొని కాలక్షేపం చేస్తూఉంటారు.

Egotists believe in humility in other people.

## అహింస *ahimsa*

* అహింసా పరమో ధర్మః - ఆర్యోక్తి

* కలుగు నవశ్యమున్ సకలకర్మములందును హింస
హింస సేయని వాడు లేడి జగమున -ఎఱ్ఱన

* కుళ్ళిపోతున్న కురుపుమీద వైద్యుడు జరిపే శస్త్రప్రయోగాన్ని హింస అని ఎవ్వరూ అనలేదు. - శ్రీశ్రీ

## ఆకలి hunger, appetite

* శత్రువైనా సరే ఆకలిగొన్నవారికి అన్నంపెట్టు.

If thine enemy be hungry, give him bread to eat. - proverbs

* ఆకలి ఆరోగ్య సూచకం -O.A.Sarma, *Medical Dictionary*

* మానవుడు ఆకలి అయినప్పుడు అభిమానం, కులం, విద్య, జ్ఞానం, తపస్సు, హోదా, అనురాగం, అన్నిటినీ మరచిపోతాడు. - అవ్వైయ్యార్

* ఆకలి రుచి ఎరుగదు, నిద్ర సుఖమెరుగదు.

## ఆనందం happiness, joy

* అందమె ఆనందం ఆనందమె జీవిత మకరందం. - popular song

* ఆనందం చిరాయువుగా చేస్తుంది.

The joyfulness of a man prolongeth his days. -Ecclesiastes XXX 22

* ఆరోగ్యం లోనే ఆనందం ఉన్నది.
Happiness lies, first of all, in health. -George William Curtis

* మన ఇంటి పెరట్లోనే ఆనందం ఉంది.
Happiness grows at our own firesides,... -Douglas Jerrold

* ఆనందం : 'నా వాడు' అనిపించుకోవడం, నాకున్నవి గావు.
Happiness is 'belonging to', not belongings.
Happiness : 'I long to belong' attitude.

* ఆనందానికి చిట్కాలు Shortcuts to happiness

1. ఆప్యాయత, గౌరవం ఇవ్వు ; కాని ఇతరుల నుండి అవి రావాలని ఆశించవద్దు.

Give affection, respect etc., don't expect to get them.

2. వాంఛలు/కోరికలు తగ్గించుకో. Let your wants/desires be less.

3. అవసరాలు తీర్చుకో, అత్యాశకు పోవద్దు. Fulfil your need but not greed.

4. దైవాన్ని నమ్ము. Have faith in God.

5. ఈ రోజే పండుగ కాదు; రేపటికి దాచుకో.

Don't spend all now; save for tomorrow.

6. సరళ స్వభావం గల నిష్ఠ అలవరుచుకో. Practice austerity.

7. నచ్చని వానిని ద్వేషించకు. Don't hate the disliked.

8. కావల్సింది బుద్ధి కుశలత, ఆవేశం కాదు.

It is the cool mind that wins, not the hot head.

9. (i) సమస్యను ఆటంకంగా భావించరాదు.

Never let a problem become an excuse.

(ii) భంగపాట్లు పురోగమనానికి సోపానాలుగా భావించాలి.

Failures are to be considered as stepping stones to success.

10. ఇతరుల దైన్యం/దీనతతో చెలగాటం ఆడవద్దు.

Don't play/prey on other's fears.

## ఆరోగ్యం health

* Health is not merely the absence of disease and infirmity but it is a state of optimal physical, mental and social well-being.

* ఆరోగ్యమనే త్రాసుకి మనోబలం, పేశీబలం రెండు సిబ్బిల్లాంటివి.
In health : Sound mind in a sound body;
psyche and physique should be in equilibrium.

* చురుకుదనమే ఆరోగ్యానికి రక్ష. Activity sustains health.

* చురుకుదనం చిరాయువుని చేస్తుంది.
Activity prolongs longevity. - O.A.Sarma. *Medical Dictionary*

* ఆరోగ్యం అనే బాటలో అడ్డంకులు వస్తూనే ఉంటాయి.
The road to health is beset with obstacles.

* సకాల భోజనం ఆరోగ్యప్రదం. Timely food leads to health. -చరకుడు

* ఆరోగ్యాన్ని రక్షించండి! అది మిమ్మల్ని రక్షిస్తుంది. -డా॥ జి.వి. పూర్ణచంద్

* Laughter is the sap of life; laughter is a 'safety valve' in certain situations in life. Keep away worries. Laugh away troubles.

* Uproarious laughter is an exercise for the lungs.
- principle behind the 'Laughing Club', Indira Park, Hyderabad

* శ్రేష్టమైన ఆరుగురు డాక్టర్లు: సూర్యరశ్మి, నీరు, విశ్రాంతి, గాలి, వ్యాయామం, పోషకాహారం.
The best six doctors: sunshine, water, rest and air, and exercise, and diet,... -The Sunshine

* ఆయాసం, తిరుగుడు, ఛాతినొప్పి? ఇవి గుండెపోటుకు దారితీసే బాధలు. గుండె అస్వస్థతకు గురియైనవారు ఏమరుపాటుతో ఉండవద్దు, ఎందుచేతనంటె గుండె ఖరానా మృత్యువు.
Breathlessness, Giddiness, Chest pain? These are possible symptoms that could lead to a 'heart attack'. When it comes to matters of heart ailments, don't take a chance because heart is a master killer.

* మితాహారం మంచిది; ఎక్కువ ఆధరువులు తింటే ఎక్కువ జబ్బులు వస్తాయి. -ఆరోగ్య చిట్కా
"Simple diet is the best; for many dishes bring many diseases." -Pliny

* సరియైన వ్యాయామం ఆరోగ్యానికి ముఖ్యం.

* ఆరోగ్యం కాపాడుకోవడంలో ఉంటుంది. ప్రతి కండరాన్ని కదలికలో ఉంచాలి. ఆరోగ్యశిక్షణ/రక్షణ మన/తన బాధ్యతే.
Use measures to save health - Every muscle is important; dictum: 'Use it otherwise you lose it' ; activity sustains health. One's healthcare is one's responsibility.

* మధ్య వయస్సు దాటిన తర్వాత బరువు పెరగకూడదు, తరగకూడదు; బరువు నిర్ణీతమితిలో ఉండాలి. After middle age, don't gain weight, don't lose weight; keep weight constant.

* ఆరోగ్యవంతుని జీవితంలో దృఢవిశ్వాసం ఒక అంశం; దృఢ విశ్వాసం గనుక ఉంటే అన్నీ ఉన్నట్లే
He, who has health has hope, and he, who has hope has everything.

## ఆశ hope

* కీడెంచి మేలెంచు.
Hope for the best, but be prepared for the worst. -English proverb

* మనం ఆశాబద్ధులం. We, mortals are prisoners of hope.

* బీదప్రజకు ఆశే ఆధారం. Hope is the poor man's bread. -Thales

* జీవితాశ అనే తీపి యొక్క రుచి రోగికి బాగా తెలుసు.
To the sick, while there is life there is hope. -Cicero

* ఆశలేని ప్రాణి అణగారి పోవును; ఆశ జంపుకొనుట ఆత్మహత్య;
ఆశవలయు; కూడదత్యాశ మాత్రమ్మే -నార్ల వెంకటేశ్వరరావు

* ఆశ ఒక పాశం, కార్యనిమగ్నతకు కట్టుబాటు చేయటానికి.
Hope is a rope that binds us to a task.

* ఆశ అనేది జీవితానికి రక్షి. Hope is the balm of life.

## ఆస్తి property

* ఒక వస్తువు మీద ఉత్సుకత (తనది కావాలని కోరుకొనడం) మనిషి ముఖ్యనైజం.
The instinct of ownership is fundamental in man's nature.
- William James

* వకీలు ఆస్తి దక్కించాలని వాదిస్తాడు, డాక్టరు జీవితం నిలపాలని చూస్తాడు.
Lawyer fights for property, Doctor fights for life.

* ఆస్తి, అంతస్తు కొరకేగాదు తపన, నిజాయతి పరత్వం కొరకు గూడా
Fight not only for property and status but for integrity.

* దగా చేసి ఆస్తి సంపాదిస్తే ఇంకొకరిని దోచుకోవడమే గదా.
Ill-earned property is theft.

* చట్టం ఆస్తికి హక్కుదారు. Property exists by grace of the law.
-Stirner, *The Ego and His Own*

## ఇంగ్లీషు English

* ఇంగ్లీషు అంతర్జాతీయ, ప్రాపంచిక భాష.
English is an international/world language.

* అశోకుడు సంస్కృతభాషని పోషించాడు, అక్బరు ఉర్దూ భాషను పోషించాడు, అయినా బ్రిటిష్ వారి ఆంగ్లభాష మనల్ని సన్నిహితం చేసింది.

Glory to English !

Neither Asoka's Sanskrit nor Akbar's Urdu united the country(India) as did the Englishman's English.
-K.M.Balasubramaniam, The Indian Express 6-11-1967

## **ఇది మీకు తెలుసా?** Do you know?

* Lives of great men all remind us We can make our lives sublime
And departing leave behind us Footprints on the sands of time.

* "I dressed him, God cured him" -Ambroise Pare, Barber Surgeon

* Remember ! The two greatest healers are God and Time.

* A Wise saying 'Science must always be ready to re-examine its past'.

* 1.What is a disease? It is dis-ease: deficiency in ease.

* 2.Anatomy is Scrutiny.

* 3. Do you know? Rene Theophile Hyacinthe Laennec, the discoverer of the famous ornamental doctor's garland, i.e. stethoscope was a consumptive himself. The sick organ murmured its tale of woe into the ear of a physician /benefactor.

* 4. Do you know? Florence Nightingale, the English nursing pioneer is known as 'The Lady of the Lamp'.

* 5. Do you know? Rudolph Virchow discovered the might of a microscopic cell.

* 6. Do you know? Nobel prize was named after a Swedish scientist Alfred Bernhard Nobel.

* 7. Roentgen was the first to receive Nobel prize in physics in 1901 for his discovery of X-rays.

* 8. "Koch is really our medical Galileo"

  -compliment by Osler 1921

* 9. The Physician is the flower (such as it is) of our civilization. - R L Stevenson in praise of Sir William Osler.

* 10. Do you know? Thompson, Sir Joseph John is 'The father of the electron'.

* 11. Do you know? Sir Ronald Ross, a benefactor of mankind made the great discovery of the parasite of malaria.

* 12. Do you know? Alexander Fleming discovered Penicillin. Fleming's fame is as immortal as a flame.

* 13. Do you know? The greatest Mathematician. Srinivasa Ramanujan succumbed to TB at the age of 33.The old saying "Those whom Gods love die young" was true in his case. 1-13 -Dr. O.A.Sarma. *Jai Scientists*

* The little I know, I owe to my curiosity. -Graffiti, Deccan Chronicle

* The tongue runs fastest when the brain's on idle. -Graffiti, Deccan Chronicle

* అన్నమో రామచంద్రా! అని అలమటిల్లిపోయే వాళ్ళున్నారు, పాపం.
There are people in the world so hungry, that God cannot appear to them except in the form of bread. -Mahatma Gandhi

* సమస్యలే మనిషి శక్తియుక్తుల్ని బయటపెడతాయి. -మొలియర్, -సూక్తులు-హితోక్తులు 2

* సెన్సిటివ్‌గా వుండే మనిషికి పరుషవాక్యం స్లోపాయిజన్. -డా॥ ఆచార్య ధావన్

* తక్కువగా మాట్లాడండి, మెల్లగా మాట్లాడండి; మృదువుగా, మధురంగా మాట్లాడండి, ఇది అందరూ మెచ్చుతారు. ఇది ఎన్నో సమస్యలకు పరిష్కారమవుతుంది.
Speak shortly, speak slowly, softly, speak sweetly; this gives a solution to many problems - this will be appreciated.

* యుద్ధం అనేది గర్వం యొక్క పర్యవసానం, గర్వం అనేది ధనమదాంధం వలన కలుగుతుంది.
War is the child of pride, and pride the daughter of riches.
- Jonathan Swift

* కళ అనేది పురాతనకాలంలో శోభ ఎట్లాగో, శాస్త్రం అనేది ప్రస్తుత కాలంలో పరిశోధన.
What art was to the ancient world, science is to the modern.
-Benjamin Disraeli

* టంగుటూరి ప్రకాశం పంతులుగారు (రాజకీయ నాయకుడు) తన సొంత సొమ్ము లక్షల రూపాయలు పార్టీకి (అనగా దేశానికి) ఇచ్చి ముప్పావలా కూడా లేకుండా పోయారు. కాగా, ఇప్పుడు 12 అణాలు కూడా లేనివారు 12 కోట్లు సంపాదిస్తున్నారు. రాజకీయాల్లో ఈ తేడా గుర్తించాలి. -కాసు బ్రహ్మానందరెడ్డి, -సూక్తులు-హితోక్తులు-2

* నువ్వులలో నూనెలాగా, పెరుగులో వెన్నలాగా, భూమిలో నీటిలా, కట్టెలో నిప్పులా పరమాత్మ బుద్ధి యందున్నాడు. -ఉపనిషత్, -సూక్తులు-హితోక్తులు-2

* నీ ఇంద్రియములకు నీవు గురువైనచో, అందరకూ నీవు గురువవుతావు.

- గీతాచార్యులు, -సూక్తులు-హితోక్తులు-2

* భావం తెలుసుకుని ప్రవర్తించేది భార్య. బాధ్యత తీసుకుని భరించేవాడు భర్త.

-జిల్లెళ్ళమూడి అమ్మ

* లోకంలో మంచిపని దీపంలా ప్రకాశిస్తుంది. -Shakespeare

* లేనప్పుడు కాదు, ఉన్నప్పుడే పొదుపు గురించి ఆలోచించాలి.

-quoted in సూక్తులు-హితోక్తులు-2

Think of thrift in prosperity, not in adversity.

* సత్యం సంభవాల కన్నా మిన్న.
The truth is more important than the facts. - Frank Lloyd Wright

* ఏకార్యాన్నైనా ఓటమి నెదుర్కొని విడనాడకూడదు/విడవకూడదు.
A man is not finished when he is defeated; he is finished when he quits. -Richard Nixon

* నిజాయతీపరుడు, సత్యశీలి ఎప్పుడూ తేలికగా, ఎలాంటి ఉద్రిక్తత లేకుండా ఉంటాడు.
The one who is honest and has a true heart will always feel light and tension free. - Brahma Kumaris

* జ్ఞాపకాలు తరచుగా మఱచిపోయిన జీవిత పాఠాలు.
Remembrances are often forgotten lessons.

- modified from Brahma kumaris

* To err is human, to forgive is divine
To stir is human, to stay in idol is divine.

* 'Hear no evil, see no evil, and speak no evil' is O.K; but an important message is missing- spread no evil.

* You cannot predict the future...
But you can protect it. (i)-chemoprophylaxis of vaccination, (ii)-Life Insurance U.T.I. Raj Lakshmi Unit Plan II

* నువ్వులలో నూనెలాగా వేదమంతటా వేదాంతం సుప్రతిష్ఠమై ఉన్నది.

- ముక్తికోపనిషత్, -సూక్తులు-హితోక్తులు-2

* Chakras : Centres of consciousness
Three nerves in the spinal column - ఇడ, పింగళ, సుషుమ్న
Along the సుషుమ్న are six lotuses or centres of consciousness; they are మూలాధార, స్వాధిష్ఠాన, మణిపుర, అనాహత, విశుద్ధ, ఆజ్ఞా.

* It is not how 'long' we live that matters, but 'how' we live, for self-sacrifice is the key to spiritual sublimation.

* ద్వేషింపబడకుండా ఉండి నిరాకరించు.
Make sure that you disagree without being disagreeable.

* సామర్థ్యం ఏమి చేయాలో తెలియపరుస్తుంది, చాకచక్యం ఎట్లా చేయాలో తెలియపరుస్తుంది.
Talent knows what to do, tact knows how to do it.

* హోదా కాదు గీటురాయి, మనోనుకూలత మన జీవితంలో మీట నొక్కేది.
It is not your position but your disposition that matters.

* చొరవ చేసుకొనే వారే ఇతరులను లాగ గలరు కూడా.
It is only the people with a push who have a pull.

* ఆశ్రయమిచ్చే వారిని గౌరవించు. Honour the tree that gives you shelter.

* పొగడ్తల ఫలితం ఎండమావుల వేట. Flatterers feed you with empty spoons.

* భూతకాలం గడచిపోయింది, భవిష్యత్తును గురించి దిగులు పడుతుంటే వర్తమానంలో విఫలత పొందుతావు. - అనామధేయం
You can't change the past, but you can ruin a perfectly good present by worrying about the future. -Anonymous

* యోచన/ఆలోచన కృషికి దారి తీస్తుంది: కృషి వలన కార్యసిద్ధి కలుగుతుంది. కార్యసిద్ధి తృప్తి నిస్తుంది. –మహర్షి మహేష్ యోగి
Thought leads to action. Action leads to achievement. Achievement leads to fulfilment. -Maharshi Mahesh Yogi

* నాభి(బొడ్డు) కి పై గల ఇంద్రియములు పవిత్రమైనవి, క్రిందివి అపవిత్రమైనవి.
-మనువు, -సూక్తులు-హితోక్తులు

* Fall seven times, stand up eighth time. - Japanese proverb

* Our greatest glory is not in never falling, but in rising every time we fall. - Confucius

* కాలుజారితే వెనక్కు తీసుకోగలము. కానీ మాట జారితే వెనక్కు తీసుకోలేము, అది కలకాలం నిలిచిఉంటుంది. A slip of the foot we may recover, but a slip of the tongue leaves a deep imprint.

* మనిషిని సముదాయించేవారు కాలం, భగవంతుడు మాత్రమే.
The two greatest healers are God and Time.

* సత్యశీలి = With a true heart. Honest = నిజాయితీపరుడు.

* నేత్రం : శరీరం యొక్క కాంతిపుంజం. Eye = The light of the body. - Mathew

* ఉత్తములకు కార్యసాధన ధ్యేయం, అధములకు కోరికలే శరణ్యం.
Great souls have will, feeble ones have only wishes.

* ఫలితం కృషి మీద ఆధారపడి ఉంటుంది.
If the toil is great, so is the fruit thereof. -Mahatma Gandhi

* క్రోధం ఎదుటివాడిని శిక్షించే ముందు నిన్నే దహించి వేస్తుంది. -మహర్షి
Anger harms you long before it harms the other person. - Maharishi

* కోపం తెలివితక్కువతనంతో మొదలిడి పశ్చాత్తాపంతో అంతం అవుతుంది.
Anger begins in folly and ends in repentance.

* ఏమీ తెలియని వాడంటూ ఉండడు, అన్నీ తెలిసినవాడూ ఉండడు.
There is no one who knows everything; there is no one who knows nothing.

## ఇహము, ఇహలోకం this world

* భూతలం మీద ఉన్నత శిఖరాలు చేరుకోవాలంటే మార్గం ఎత్తుపల్లాలతో ఉండి, నిటమై ఉంటుంది. The road to the good is the roughest and steepest in the universe. - Swami Vivekananda

* ప్రథమంగా/ ముందు నౌకరుగా పనిచేయడం నేర్చుకో. అప్పుడే కామందులా చలామణి అవుతావు. Always first learn to be a servant. and then you will be fit to be a master. - Swami Vivekananda

## ఉల్లాసం cheerfulness

* ఉల్లాస హృదయం ఆనందముఖ వర్ఛస్సునిస్తుంది.
* ఉల్లాస హృదయం ఆనందభరితం, ఆరోగ్యదాయకం.
* వేపపువ్వు పచ్చడి ఉగాది ఉల్లాసానికి చురుకు.

## ఓటమి defeat,failure

* భంగం/ఓటమి అనే పదాలు యౌవన నిఘంటువులో ఉండరాదు.
  In the lexicon of youth, there should be no word 'fail'.
* Failure : the raw material of success. -Deccan Chronicle
* భంగపాట్లు జయానికి సోపానాలు.
  Failures are stepping stones to success.

## ఓర్పు, క్షమ patience, forbearance

* మేరు పర్వతమంత మేధాశక్తి కన్నా కాస్తంత సహనశక్తి మిన్న.
  A handful of patience is worth more than a bushel of brains.
  -Dutch proverb
* ఓర్పు ఓటమికి శత్రువు. Patience/tolerance annuls defeat.
* డాక్టరుకు హితవు: మీ రోగి మీద తాలిమి చూపండి.
  Note to medical doctor : Be patient to/with your patient.
  -Dr O.A. Sarma, *Medical Dictionary*
* ఓర్పు ఒక నేర్పు. Forbearance is an art/a tact/a skill.
* లవంగం నోట్లో వేసుకోగానే కొరికితే కారంగా ఉంటుంది, నోరు మంటెక్కుతుంది కాని అది నానిన తర్వాత రుచిగా ఉంటుంది.

## కంప్యూటర్ computer

* ఇప్పుడు తలెత్తిన కంప్యూటర్ల మీద మునుపటి టైప్ మెషిన్లు ఉక్రోషంతో పగతీర్చుకుంటున్నాయి. Abandoned typewriters are organizing a revenge war against computers. -Deccan Chronicle

## కర్మ *karma*

* నా దక్షిణ హస్తంలో కర్మవుంది, నా వామ హస్తంలో విజయం వుంది. -అధర్వణవేదం

* శ్లో: నియతం కురు కర్మ త్వం కర్మజ్యాయః హి అకర్మణః -భగవద్గీత

* సమస్త కర్మలకు లక్ష్యం ఆనందం. -రవీంద్రనాథ్ టాగోర్

* శ్లో: యద్భృవ్యం భవతు భగవన్! పూర్వ కర్మాను రూపం.
పూర్వకర్మ ననుసరించి కానున్నది కాక మానదు.

* ఎట్టివారికిని తప్పునె తొలి జన్మ వాసనల్ -పాండవ క్షేత్ర మహాత్మ్యము

## కష్టం difficulty

* కష్టాన్ని గట్టెక్కడానికి ఉపాయం అందులో మునగడమే.
The best way out of a difficulty is to go through it.-Anonymous

* చీకటిలోనే నక్షత్రాలు కనిపించినట్లు కష్టాల్లోనే కటిక నిజాలు బోధపడతాయి.
-సూక్తులు-హితోక్తులు-2

* ఉక్కు మనిషి యెవడొ, ఊకమూట యెవడొ కష్టకాలమందె స్పష్టపడును;
ఉత్తవేళలందు ఉత్తములందరు. -నార్ల వేంకటేశ్వరరావు

## కానుక / జ్ఞాపిక memento

* కంటికి ఇంపుగా చూసేది కనుకనే 'కానుక' అన్నారు.

* జీవితమంతా జ్ఞాపకం పెట్టుకునేది కాబట్టి 'జ్ఞాపిక' అన్నారు.

* కానుక/జ్ఞాపిక కాదు అంత ముఖ్యం, కానుక/జ్ఞాపికను అందజేసే రీతి/విధం ఆకర్షణీయంగా ఉండాలి. If is not the memento that matters but it is the manner of presentation of the memento.

## కామం lust

* కామం (lust) ఇతరుల నుండి సుఖాన్ని తను తెచ్చుకోవాలని కోరుతుంది. ప్రేమ (love) తననుండి ఇతరులకు సుఖం అందించాలని కోరుకుంటుంది.

  -నారద భక్తి దర్శనం,సూక్తులు-హితోక్తులు-2

* అతి కామం/లైంగిక ప్రకోపం తీపివిషం లాంటిది. Lust is a sweet poison.

* రెండు కాళ్ళ సందున కామం, రెండు మనసుల మధ్య ప్రేమ.
  Lust is in between two legs, love is in between two minds.

## కార్యం, కర్తవ్యం action

* కార్యదీక్షను పూను. Think like a man of action.

* యోచనతో ప్రవర్తించు. Act like a man of thought.

* ఈ రోజు నీదే. Seize the day.

* జీవితాన్ని సఫలీకృతం చేసుకో. Make your lives extraordinary. -Henri Bergson

* కార్యదీక్ష గురించి దిగులు లేదు కాని స్తబ్ధత పనికి రాదు.
  I never worry about action, only inaction. -Winston Churchill

* పలుకులకు/వాగ్దానాలకు తగినట్లుగా పనులుండాలి.
  Let deeds match words. -Plautus

* ఇప్పుడే చేయాలి చేయాల్సిన పని; రేపటి రోజున రేపటిపని ఉంటుంది.
  Do it now! Tomorrow will have its own work to be done.

* కాలవిలంబనం పనిదొంగ యొక్క లక్షణం. Procrastination is the thief of time.

* గడిచిన కాలం తిరిగి రాదు. Time wasted is time lost.

* ఉల్లాసం కొరకు ఉబలాటం/ఆరాటనకు మితం ఉండాలి.
  Pleasure hunting seeks nothing.

* వేరొకరితో ఒక పని ఏర్పాటు(appointment) చేసుకున్నప్పుడు దానిని సఫలీకృతం చేయకపోతే వారిని నిర్లక్ష్యం చేసినట్లే. Non-fulfilment of appointment indicates disrespect to the party to whom the appointment is given.

* ఒక వ్యక్తిని కలుసుకొనడానికి ఏర్పాటు చేసుకున్నట్లయితే ఏ కారణంచేత నైనా అతనిని ఆ సమయానికి కలుసుకొనలేని పక్షమున అతనికి ముందుగా తెలియపరచుట వినయ సూచకం; లేదా అతను నీ కొరకు వేచియుండటం, నిరాశపడటం నీ తప్పు; అతని కాలక్రమ పట్టికకు ఆటంకం.
If you cannot keep an appointment, inform the party concerned in time. Do not let him wait for you. -Lifco Dictionary

* నీ యొక్క ప్రతికార్యం భగవంతుడు చూస్తూనే ఉంటాడు.
Every action of yours is being watched by God.

* జీవన్మృతుడుగా కాదు మృతజీవుడిలా ఉండాలి. Achieve immortality through work.

* పనియే పూజ. Work is worship. Duty is divine.

* కార్యసాధన, కార్యసిద్ధి; సాధనమున పనులు సమకూరు ధరలోన -వేమన

* మాటలతో కాదు చేతలతో నిరూపించు నీ కార్యం.
Prove with deeds rather than with words.

* మాటల కన్నా చేతలు మిన్న. Deeds are more important than words.

## కాలం time

* మనం స్థిరమని భావించే ప్రతి వస్తువునూ కాలం అనేది హరిస్తూవుంటుంది. -శంకరాచార్య

* కాలాన్ని మించిన నియంత లేదు. -గోల్డ్‌స్మిత్(ఆభరణాల ఆచారి, నగలు నగిషీ చేసే ఆయన)

* కాలానికి నిజాన్ని నిరూపించే శక్తి ఉంటుంది.
Time has a way of revealing the truth.

* క్రమేణా కాలం గడచిన కొద్దీ బాధలు ఉపశమనమవుతాయి. బాధ తగ్గుతుందిగాని భౌతిక కాయం బ్యూటీ కోల్పోతుంది. Time is a great healer but a poor beautician. -Graffiti, -Deccan Chronicle

* కాలం కృపగల డాక్టరైనప్పటికీ, రోగికి పరిచర్యవలన సత్వర చికిత్స జరుగుతుంది.
Even though time is the best healer, it heals faster when someone cares. Cure lies in care.

* కాలము జరుగుతుంటుంది, కానీ కనబడదు. Time is passing, but not visible.

* కాలమే జీవితం. కాలం వృథా చేస్తే జీవితమే వృథాచేసినట్లు.
Time is life. If time is wasted one's life is wasted.
-Prajapita Brahma Kumaris

## కుటుంబం family

* కుటుంబ సన్నిధి నాపెన్నిధి. In the bosom of my family.

* ఇంట్లో ఈగలమోత బయట పల్లకీల మోత కాదు, ఇంట్లో గూడా పల్లకీల మోతకు ప్రయత్నించు.

* చిన్న / చిన్ని కుటుంబమే చింతలులేని కుటుంబం. –Family planning

* జనాభా విస్ఫోటనం గురించి అందరూ ఆదుర్దాపడాలి.
The population explosion is everybody's baby.-Deccan Chronicle

## కృషి effort

* కృషి మనిషిని ఎప్పటికీ క్రుంగదీయదు. Untiring effort has its own reward.

* మాటల కన్నా చేతలు/చేతులు మిన్న.
Give me the ready hand rather than the ready tongue.-Garibaldi

* Little deeds of kindness, little words of love,
Make our earth an Eden like the heaven above.
–Julia F. Carney, *Little Things*

* కృషి ఫలిస్తే కనుకొలికిల్లో ఆనందబాష్పాలు.
Successful attempt produces tears of joy.

* కృషి ఉంటే దుర్భిక్షం ఉండదు. –ఆర్యోక్తి

## కోపం, క్రోధం anger

* తన కోపమే తన శత్రువు. తన కోపమే తన భంగము. –సుమతీ శతకం

* సున్నితమైన జవాబు క్రోధాన్ని జయిస్తుంది.
A polite reply is the medicine for mad anger.

* క్రోధం మనిషిని పిచ్చివాడిగా చేస్తుంది. మరి మనం విజ్ఞతతో ఎందుకు నడచుకోకూడదు?
Anger makes a man mad, why not be sensible? -Brahma Kumaris

* నీ కోపావేశాన్ని నీవద్దనే ఉండనీ; ఇంకెవరికీ ఉపయోగపడదు.
Keep your temper; no one else wants it. -Deccan Chronicle

* కోపిష్టి జిందాబాద్! He who angers you conquers you. -Elizabeth Kenny

* క్రోధం: దీనికి కారణాలకన్నా దీని పర్యవసానం దుర్భరం.
How much more grievous are the consequences of anger than the causes of it. -Marcus Aurelius

* తనకోపమె తన(కు) శత్రువు. తనకోపమె తన భంగము. People who fly into rages always make a bad landing. -Deccan Chronicle

* కోపము పాపమునకు ధూపము. -బాబా
Anger is an incense which spreads malevolence.

* క్రోధావేశాలలోకి వచ్చినప్పుడు మనం నిగ్రహాన్నే కాదు ఎన్నో శక్తులను నష్టపోతాము/ కోల్పోతాము. When you get angry you lose more than your temper.

* క్రోధం: నీ శత్రువు యొక్క వినాశనం కొరకు రగిల్చిన నిప్పు, అతని కంటే ముందు నిన్నే ఎక్కువ కాలుస్తుంది. Anger : The fire you kindle for your enemy often burns yourself more than him. -Chinese Proverb

## కోరికలు desires

* జీవితంలో ముందడుగు వేయాలనుకుంటే కోరికలు పెరిగిపోకుండా చూసుకోవాలి. If you want to advance in life make sure that your WANTS don't advance.

* కాముడిపై (కోరికలపై) ఉండే మనస్సును రాముడిపై (భగవంతునిపై) తిప్పాలి.
-శాంతి శ్రీ నారద భక్తి దర్శనం

* కోరిక లేని స్థితిని సంపాదించుకోవడానికి చేసే ప్రయత్నమే సన్యాసం. -జిల్లెళ్ళమూడి అమ్మ

* ధర్మము నందును, భక్తియందును, మోక్షమునందు కోరిక లేనిచో మానవుడు తరింపలేడు. కావున ఇవి వదలదగినవి కావు. ఇతర కోరికలన్నీ బంధహేతువులు జాగ్రత్త! -పతంజలి (యోగశాస్త్రం), సూక్తులు-హితోక్తులు-2

## (స)క్రమశిక్షణ discipline

* క్రమశిక్షణ ఆదర్శజీవనానికి ప్రాపు(prop).
Discipline is the backbone of austere living.

* సక్రమశిక్షణ లేని చోట అక్రమశిక్షణ ప్రబలుతుంది.
Where/when discipline is lacking, indiscipline ushers in/prevails.

* మానవునిలో దాగియున్న ఉత్తమ గుణముల వికాసము కొరకు, దుర్గుణముల నిర్మూలన కొరకు ఉత్తమ సాధనము ఒక (స)క్రమశిక్షణమే. -స్వామి వివేకానంద

* కట్టు బట్టలు ఎంత అవసరమో, కట్టుబాటు అంత అవసరం. -యం.కె. -సూక్తులు,హితోక్తులు-2

* అన్ని తరగతుల/అంతస్తుల వారు విజయంపొందినా లేకున్నా వారి విధి వారు నిర్వర్తిస్తే మనశ్శాంతి లభిస్తుంది. Let men of all ranks, whether they are successful or unsuccessful, whether they triumph or not- let them do their duty, and rest satisfied. -Plato

* లేవండి! మేల్కొండి! గమ్యం చేరేవరకు ఆగకండి. -స్వామి వివేకానంద
Arise! awake! and stop not till the goal is reached.-Swami Vivekananda

## క్షమించడం forgiveness

* తల్లి/దైవం పుత్రుని క్షమించడం ముదావహం. అతను చేసిన తప్పును సరిదిద్ది మరచిపోవాలి (మరపు లేకపోతే మనుగడలో మురిపము లేదు).

God pardons like a mother, who kisses the offense into everlasting forgetfulness (which is Nature's safety valve).
-Henry Ward Beecher

* పొరపాటు క్షమించడం మంచిదే; మరచిపోవడం ఉత్తమం.
Good, to forgive; Best, to forget. -Browning, *La Saisiaz*

* వహించు, సహించు. Bear and forbear. -Epictetus

* ఇతరులను క్షమించు, కాని నిన్ను మాత్రం కాదు.
Forgive others often, yourself never. -Syrus

* శత్రువును క్షమించడం అతన్ని జయించడమే. - HazratAli,-భావన

## గణతంత్ర దినం Republic Day

### రాజ్యాంగం Constitution

### THE REPUBLIC OF INDIA

26th January 1950

WE, THE PEOPLE OF INDIA, having solemnly resolved to constitute Indi :nto a SOVEREIGN DEMOCRATIC REPUBLIC and to secure to all its citizens :

JUSTICE, social, economic and political;

LIBERTY of thought, expression, belief, faith, and worship;

EQUALITY of status and of opportunity; and to promote among them all

FRATERNITY assuring the dignity of the individual and the unity of the Nation:

IN OUR CONSTITUENT ASSEMBLY DO HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION.

## గర్వం pride

* నమ్రత ఉన్నవాళ్ళు నిగర్వులు; వారు తమకు గర్వం లేనందుకు గర్విస్తున్నారు.
  They are proud in humility, proud in that they are not proud.
  – Burton, *Anatomy of Melancholy*

* గర్వం దేవదూతల్ని నాశనం చేసింది.
  Pride ruined the angels. –Emerson, *The Sphinx*

* గర్వం బలహీనం విడదీయరాని కవలలు.
  Pride and weakness are Siamese twins. –Lowell

* ముసలితనం రూపాన్ని, ఆశ ధైర్యాన్ని, మృత్యువు ప్రాణాన్ని, అసూయ ధర్మాచరణాన్ని, క్రోధం సంపదను, కామం సిగ్గును, గర్వం సమస్తాన్ని హరిస్తుంది. –విదురనీతి, –భావన

## గుణాలు, స్వభావం qualities & nature

* గొప్ప వ్యక్తులు ఆశయాలకై జీవిస్తే, దుర్బలులు ఆశల కొరకు జీవిస్తారు. -జైనా సామెత, -భావన
* సజ్జన దుర్జనులు జగమందు కలిసే జన్మిస్తారు; కాని తామరపువ్వుకీ జలగకీ తారతమ్యం ఉన్నట్లు గుణాలు మాత్రం వేరుగా వుంటాయి. -తులసీదాసు, -భావన
* తనను నరికేవరకూ చెట్టు మానవునకు నీడనూ, ఫలాల్నీ ఇస్తూనే వుంటుంది. గొప్పవారు తాము మరణించేవరకూ దుర్జనుల క్కూడా మేలు చేస్తూనే వుంటారు. -అవ్వైయార్, -భావన
* ఉత్తముడు మాటల్లో మూగిగానూ, చేతల్లో చురుకుగానూ వుంటాడు. -Confucius -భావన

## గ్రంథాలయం library

* నిశ్శబ్దక్రియాయోగి గ్రంథాలయం -మాదుగుల. గ్రంథాలయం మౌన విద్యాలయం-సి.నా.రె.

## జయం, విజయం success

* పట్టుదల ఉంటే జయం తప్పదు.
Victory belongs to the most persevering. - Napoleon
* నీటి ధార రాయిని గూడాతొలిచి వేస్తుంది.
The waters wear the stones. --Job XIV.19
* ఏ పనైనా సరే హీనం కాదు. No work is petty. -Swami Vivekananda
* శ్రద్ధ, సహనం, ఉడుముపట్టు కార్యనిర్వహణకు మరియు జయానికి సోపానములు.
Purity, patience, and perseverance are the three essentials to success. -Swami Vivekananda

## జీవితం life

* నరాలకి బలం చేకూర్చుకొనండి. మనకు కావలసిందేమంటే ఇనుము లాంటి పేశీలు మరియు ఉక్కులాంటి నరాలు. Make your nerves strong. What we want is muscles of iron and nerves of steel. -Swami Vivekananda
* నీ ఆత్మ కన్నా మిన్నయైన గురువు మరి యొకరు లేరు. -స్వామి వివేకానంద
There is no other teacher but your own soul. -Swami Vivekananda

* వృద్ధిచెందుట జీవిత లక్షణం, ముడుచుకొని కట్టెబారి పొవుట మృతి. –స్వామి వివేకానంద
Expansion is life, contraction is death. –Swami Vivekananda

* జీవితజయం యొక్క రహస్యం: కార్యసాధనలో తుది సాఫల్యానికి ఎంత ప్రాముఖ్యతనిస్తామో అలాగే ఆ కృషిలోని ఘట్టములకు అంత ప్రాముఖ్యత నివ్వాలి.
Secret of success: to pay as much attention to the means as to the end. –SwamiVivekananda

* కండబలం, దయ ప్రజల నడవడిని, ప్రవర్తనను రూపు దిద్దుతాయి. Might and mercy guide the conduct of human beings. –Swami Vivekananda

* ఆడంబరమయమైన జీవితమా లేక ఆదర్శప్రాయమైన/ ఆదర్శవిలువలతో కూడుకొన్న జీవితమా? ఏది ముఖ్యం? What is more important- your standard of living or living a life with correct standards? –Brahma Kumaris

* నీ జీవితం కాలచక్రం అంచున, తామరాకు మీద నీటి బొట్టువలె నాట్యమాడనీ.

* కాలమే జీవితం. కాలాన్ని వృధాచేయడం అంటే జీవితాన్ని వృధా చేసుకోవటమే.
Time is life. Wasting time is wasting one's life. –Brahma Kumaris

* చాలా మందికి జీవితం అంటే రోజులు గడవటమే.
Too many people live their lives by the calendar. –John Glenn

* భగవంతుడు ఈ జీవితం అనే గడియారానికి కీ ఇచ్చి మనల్ని లోకంలో వదిలాడు, మధ్య మధ్య 'అలారం' కీ (శరీర అస్వస్థత) గూడా ఇస్తూ ఉంటాడు. గడియారం కీ ఆగిపోయేవరకూ/అయిపోయేవరకూ జీవిస్తాం.
God has given key to this watch, viz. life, punctuated by spells of alarm, viz. ill health. We live till the key lasts.

* వయసు ముదురుతున్న కొద్దీ ఆలోచనలు పెరగాలి. Think in a big way to grow big.

* జీవితం ఒక నాటకం వంటిది కానీ అందులోని రహస్యాన్ని అర్థం చేసుకుంటే ఎంతో సంతోషంగా ఉంటుంది. Life is like a drama. If one understandands the plot, there is great happiness.

* జీవితం అంటే ఏమిటి? ఆశలను రేకెత్తించడం, ఉల్లాసం ఉన్నప్పుడు నవ్వులు. విషాదం కలిగినప్పుడు ఏడుపులు.
What is life ? Triggers of hope, smiles of joy, cries of loss.

* Everybody wants to be somebody; nobody wants to grow. -Goethe

* I hate to love you because you hate to love me or love to hate me.

* Life is a continued balancing act between your efforts and destiny.

* జీవితం : పుట్టుట మరియు గిట్టుట మధ్య నున్న అనివార్యమైన వ్యవధి లోని ఖుషీ.
There is no cure for birth and death save to enjoy the interval.
-George Santayana

* జీవితమంటేనే బంధం. పుట్టేటప్పుడే మాతాశిశుబంధం(బొడ్డుతాడు) తో వస్తారు.
Life is full of complications. Even when you are born, there is a string attached(umblical cord). -Jacqui Bronts

* నదీ ప్రవాహంలో రెండు కట్టెలు కొంతదూరం కలిసి ప్రయాణం చేస్తూ విడిపోతాయి. ఈ జన్మలో అనుబంధాలు అలాంటివే ! సంయోగవియోగాలకు బాధపడవలసిన పని లేదు. -ఋగ్వేదం -సూక్తులు-హితోక్తులు-2

* మార్పు కోరుకుంటే జీవితసమరంలో సబబు మార్పు ఎన్నుకో.
If you want to truly change, choose the change for the better.

* 'మా' మరియు 'మీ' మధ్య ఉన్న భేదాల్ని సమసిపోనివ్వండి.
Strive to fill the abyss between 'myself' and 'yourself'.

* గులాబి పువ్వు ముళ్ల మధ్యన ఉంటూ గూడా ఆ ముళ్ళ చేత ఎప్పుడూ గాయపడదు, మరి మనం?
A rose can live amongst the thorns and yet never get injured by them; how about you/us ?

* రసజ్ఞ నోట్లో పళ్ల మధ్య వాటిచే కొరకబడకుండా తిరుగాడుతూనే ఉంటుంది; అదే విధంగా సమాజ సభ్యులలో మనమెందుకు మెలగకూడదు?
The tongue will manipulate to turn insde the teeth without getting injured by them. Why not a human being adjust the same way in the members of a society ?

* జీవితం విలువ అమూల్యం. Life is precious. -Swami Sivananda

* ధర్తి మీద తనువుల్లో కల్లా మనిషికాయమే అతివిలువైనది.
Human life is more precious than any other life on the earth.

* గెలిస్తే గంభీరంగా ఉండు, ఓడితే మితభాషిగా ఉండు.
When you win, say nothing. When you lose, say less. -Paul Brown

* విభిన్న రుచులు జీవిత రంజు. లోకో భిన్నరుచిః. Variety is the spice of life.

* మనిషి ఆరాటపడాల్సింది దీర్ఘజీవితానికే గాదు, దివ్యజీవనానికి గూడా.
Man should not only aspire for a long life but a sacred life, too.

* జీవితం అంటే వివిధ ఘట్టముల వరుస/జాబితా. Life is a series of incidents.

* బీజం అంతరించి మొక్క అవుతుంది. మనిషి బ్రతుకు కూడా ఇంతే, అనగా పునర్జన్మ(పొందుతాడు). The seed dies, transforms into a new life and so does man. - modified from George Macdonald

* ప్రస్తుత జీవితం భ్రూణం యొక్క ముగింపు. ఈ జీవితం తర్వాత మరి ఏ రకమైన జీవిలోనికి మారుతామో! Birth into this life was the culmination of the foetus, and the death of this life will be the birth into some new mode of living. -modified saying of Rev.Dr. Hedge

* పరోపకారార్థం ఇదం శరీరం. This life is for service to others.
If I had to define life in a word, it would be: Life is creation. -Claude Bernard

* జీవితం వెల అమూల్యం. దీర్ఘాయువు కలిగి సుఖసంతోషాలతో జీవించాలి.
Life is precious. It has to be lived fully and happily too.

చాతుర్య నిర్వచనములు deft definitions

* 1. జీవితం ఒక సాహసం - సాహసించు. Life is an adventure - dare it.

* 2. జీవితం మిథ్య/ గూఢం - దాని అంతు కనుక్కో. Life is a mystery - unfold it.

* 3. జీవిత చదరంగంలో నీవు ఒక పావు(భటుడు, ఏనుగు,గుర్రం, వగైరా). ఆ పావును జరుపు. Life is a game - play it.

* 4. జీవితం ప్రపంచంలో ఒక అవకాశ వెలుగు - ఆ ఆశాకిరణాన్ని పట్టుకో అనుభవించు. Life is an opportunity - Grab it.

* 5. జీవితం ఒక ప్రయాణం - శుభయాత్ర. Life is a journey - Happy journey

* 6. జీవితం అంటే గానమాధుర్యం - పాటపాడి చూడు. Life is a song - sing it

* 7. జీవితమంటే ప్రేమయే - ప్రేమలో/ప్రేమతో జీవించు. Life is love - Live in love.

* 8. జీవితం ఒక ప్రతిజ్ఞ/ఇచ్చినమాట - ప్రతిజ్ఞ నెరవేర్చు. ఇచ్చిన మాటకు కట్టుబడివుండు. Life is a promise - fulfil it.

* 9. జీవితం కర్తవ్యం/విధి. దానిని నిర్వర్తించు. Life is a duty - perform it.

* 10. జీవితానికి హంగు అందం. ఆ అందాన్ని మెచ్చుకో. Life is a beauty - appreciate it.

* 11. జీవితం ఒక పోరాటం - పోరాటంలో గెలుపొందు. Life is a struggle - come victorious.

* 12. జీవితం సంభ్రమము/చిక్కు. చిక్కును విడదీసి చక్కగా చేయి, దానికి ఉపాయం కనిపెట్టు. జీవితంలో జయం నీ ధ్యేయం. Life is a puzzle - solve it. The goal in life is success.

* 13. జీవితం ఒక సవాలు - ఎదుర్కో. Life is a challenge - meet it.

* 14. జీవితం: బేరగాళ్ళకు బేరం లాంటిది - మధ్యతీరులో నడుచుకో. Life is a bargain - go via media.

* 15. జీవితం వివిధార్థ విశారదం. Life is a pun.

* 16. జీవితం ఒక శ్లేష. Life is a quibble.

* 17. జీవితం ఒక క్విజ్ - జీవితం అనే క్విజ్ పోటీలో నెగ్గాలి. Life is a Quiz; win in the quiz.

* 18. జీవితం కొందరికి దుర్భరమవచ్చు కాని ధైర్యం విడనాడకు, జీవయాత్ర సాగించు. Life may be a tragedy - face it.

* 19. జీవితం అంటె విషాదం-విషాదాన్ని దిగమ్రింగుకో. Life is a sorrow - overcome it.

* 4. జీవితం ప్రపంచంలో ఒక అవకాశ వెలుగు - ఆ ఆశాకిరణాన్ని పట్టుకో/అనుభవించు. Life is an opportunity - Grab it.

* 5. జీవితం ఒక ప్రయాణం - శుభయాత్ర. Life is a journey - Happy journey!

* 6. జీవితం అంటే గానమాధుర్యం - పాటపాడి చూడు. Life is a song - sing it.

* 7. జీవితమంటే ప్రేమయే - ప్రేమలో/ప్రేమతో జీవించు.
Life is love - Live in love.

* 8. జీవితం ఒక ప్రతిజ్ఞ/ఇచ్చినమాట - ప్రతిజ్ఞ నెరవేర్చు. ఇచ్చిన మాటకు కట్టుబడివుండు. Life is a promise - fulfil it.

* 9. జీవితం కర్తవ్యం/విధి. దానిని నిర్వర్తించు. Life is a duty - perform it.

* 10. జీవితానికి హంగు అందం. ఆ అందాన్ని మెచ్చుకో.
Life is a beauty - appreciate it.

* 11. జీవితం ఒక పోరాటం - పోరాటంలో గెలుపొందు.
Life is a struggle - come victorious.

* 12. జీవితం సంభ్రమము/చిక్కు. చిక్కును విడదీసి చక్కగా చేయి, దానికి ఉపాయం కనిపెట్టు. జీవితంలో జయం నీ ధ్యేయం.
Life is a puzzle - solve it. The goal in life is success.

* 13. జీవితం ఒక సవాలు - ఎదుర్కో. Life is a challenge - meet it.

* 14. జీవితం: బేరగాళ్ళకు బేరం లాంటిది - మధ్యేతీరులో నడుచుకో.
Life is a bargain - go via media.

* 15. జీవితం వివిధార్థ విశారదం. Life is a pun.

* 16. జీవితం ఒక శ్లేష. Life is a quibble.

* 17. జీవితం ఒక క్విజ్ - జీవితం అనే క్విజ్ పోటీలో నెగ్గాలి.
Life is a Quiz; win in the quiz.

* 18. జీవితం కొందరికి దుర్భరమవచ్చు కాని ధైర్యం విడనాడకు, జీవయాత్ర సాగించు.
Life may be a tragedy - face it.

* 19. జీవితం అంటె విషాదం-విషాదాన్ని దిగమ్రింగుకో.
Life is a sorrow - overcome it.

* 20. జీవితం ఒక కళ – దాన్ని పోషించు. Life is an art - promote it.

* 21. జీవితం దీర్ఘం – దాన్ని కురచ చేయవద్దు. Life is long - don't make it short. 1-21, –modified from *"The Mirror of Human Life"*

* వీలు కానిది అంటూ లేదని ధైర్యం తెచ్చుకో.
Delete "impossible", in your dictionary. Interpret it as 'I'm possible,

* సెక్సు మనుగడకు మూలం. Sex lies at the root of life. -Havelock Ellis

* నీకు కావలసిన వాడిని ప్రేమించు, ద్వేషించు; కాని 'నా వాడు' అని మాత్రం మరవవద్దు.
Love him, hate him; but don't disown him.

## జోకులు Jokes

* జోకు: అమాయకపు ఆనందప్రదాత Joke: innocent merriment / mirth

* హార్దిక హృదయ స్పందన ఒక దివ్యౌషధం (లా పనిచేస్తుంది).
A merry heart is a good medicine.

* Girl friend to a boy friend: "You must try to be more affectionate."

Boy friend: "So I made two more girl friends."

* Worry(దిగులు) : When one's wife is pregnant ;
tension(ఒత్తిడి) : when one's girl-friend is pregnant.

* Don't allow mom to brush your hair when she is cross with dad.

* Lullaby for a baby: Whether she sleeps at the melody or wants to pay deaf ear to it.

* Doc to patient: Wherefrom did you get that advice?
Patient: From the pharmacist
Doc: What idiotic advice did he give you?
Patient: To consult you (doctor).

* Master stroke
Loud buzzing annoying noise from an airvent distracting a lecturer
Lecturer: "Is that noise annoying you as much as me?"
"Oh, no," replied a student from the back benches,
"You' re not that bad." - Reader's Digest

## టెర్రరిసమ్ terrorism

* మనుష్యుల్లో ఒకరికొకరికి అమానుషత్వం వలన అసంఖ్యాకులు శోకదగ్ధులగుచున్నారు.
"Man's inhumanity to man makes countless thousands mourn!" -Robert Burns

* విమానాశ్రయాల్లో భద్రతారక్షణ వ్యవస్థను కట్టుదిట్టం చేశారు.
Security beefed up at airports.

## ట్రాఫిక్ నిబంధనలు traffic rules

* ఎరుపు సిగ్నల్ ఉంటే 'ఆగు' అని అర్థం. Don't jump red signal.

* వామ భాగం మీది. Keep to left.

* రెండు రోడ్ల జంక్షన్ వద్ద : ఎడమవైపు దారిని అరికట్టవద్దు; ఎడమవైపు వెళ్ళేవారిని వెళ్ళనీయండి. At cross road junctions: Don't block the left; keep the left open.

* మీ కుడివైపు వేగంగా పోతున్న ట్రాఫిక్‌ను పోనీయండి. Give way to the traffic on your right side, viz, those who overtake you.

* వేగంగా పోయే వాహనాలకు దారి ఇవ్వండి. Give way to faster vehicles.



* Tజంక్షన్ వద్ద కుడివైపు తిరగాలంటే Tలో సెంటర్ పాయింట్( ● ) కు ఎడమవైపు నుండి తిరగాలి. కుడివైపు తిరగడం తప్పు, ఎందుచేతనంటే అటు వచ్చేవారికి అది ఎడమవైపు.
At T junction, if you want to turn to the right, proceed left to the centre point( ● ); going right to the centre point is wrong since it is the right of way for the traffic coming from the opposite direction.

* రోడ్డు మధ్యన గీసిన పసుపుపచ్చ రంగు గీత దాటవద్దు. Don't cross the yellow line drawn on the middle of the road.

* కాలినడక పోయేవారి మీద కరుణ / కనికరం చూపండి.
Be pedestrian friendly.

* "ప్రవేశ నిషేధం" చోటకు పోవద్దు. Don't enter 'No Entry' area.

* ట్రాఫిక్ నిబంధనలను పాటించండి. మీరు సురక్షితంగా ఉండండి. ఇతరులను సురక్షితంగా ఉండనివ్వండి. Follow traffic rules - Be safe and let others be safe.

* రోడ్డు ప్రజలది. ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.
Don't rule the road. Follow rule of the road.

* ముందువాళ్ళను చూడటమేగాదు వెనుకనుంచి వస్తున్న ట్రాఫిక్‌ను గూడ గమనిస్తూ ఉండాలి.
Be careful / mindful of the traffic coming from your back.

* వేగం ఝళిపిస్తుంది! జళిపిస్తుంది సరే కాని ప్రాణం తీస్తుంది.
Speed thrills but kills.

* వేగం కన్నా భద్రం ముఖ్యం. భద్రత మన బాధ్యతే.

* Graffiti in Traffic
In India, in traffic rules: "keep to the left; then you are right"

* *"Stop says the red light, Go says the green*
*Change says the amber one, blinking in between*
*That is what they say That is what they mean*
*All must obey them, even the queen."*
Thus runs the nursery rhyme.

## డబ్బు money

* డబ్బులేనివాడు దుబ్బుకు కొరగాడు.
A man without a penny is worth for nothing.

* డబ్బు పెక్కు సౌకర్యాలనిస్తుంది. Money makes many things.

* 1. పైసలే పురుషలక్షణం 2. డబ్బుగలవాడే ధన్యుడు.
Money makes the man. - Aristodemus

* 1. రూపాయిలు పోతుంటే నయాపైసలకు ఆశపడ్డట్లు

* 2. దూలాలు కొట్టుకుపోతుంటే గడ్డిపోచలకు ఆశపడ్డట్లు.
Penny wise, pound foolish. - Burton

* రూక/డబ్బు పాపిష్టిది, దొంగప్రజలను తయారుచేస్తుంది.
Money can make counterfeit men.

* ధనం చెట్టుకొమ్మల మీద దొరికేటట్లయితే .... బేరాలే ఉండవు.
If money grew on trees... one need not bargain.

* డబ్బులేని బ్రతుకు మబ్బుపట్టిన రాత్రి; డబ్బుతోన వచ్చు నిబ్బరమ్ము;
డబ్బులేనివాడు డుబ్బుకు కొఱగాడు. -నార్ల వెంకటేశ్వరరావు

## తప్పు mistake

'mis' - prefix meaning wrong

* తప్పులెన్నువారు తమతప్పు లెరుగరయా విశ్వదాభిరామ వినురవేమ.

* అవగాహన/ఇష్టం సన్నగిలితే అపరాధాలు గోరంతలు కొండంతలవుతాయి.
Faults are thick when understanding/ love is thin.

* సత్యాన్వేషణ మార్గంలో తప్పుకూడా ఒక మజిలీయే. - రాధాకృష్ణన్, -సూక్తులు-హితోక్తులు -2

* పొరపాట్లకు (ఉప) శమనౌషధం : మరపే
The remedy for wrongs is to forget them. - Syrus

## దాంపత్యం family life

* రోగం రట్టు కాపురం గుట్టు అన్నారు.
Reveal disease but hide family quarrel/secret.

* దాంపత్య జీవనం జోడెద్ల బండి. Married life is a ride on a 'double bullock' cart.

* దాంపత్యసుఖం: సాలెగూడులో నిర్బంధం. Family ties: spider web

* జీవితం అనే రేడియో సెట్టుకి భర్త ఏరియల్ భార్య ఎర్తు. - ఆరుద్ర

## దుఃఖం grief

* దుఃఖానుభవమే ఒక విధమైన ఔషధం. Grief, in itself, is a medicine.

## దూషణ abuse

* పోషించేవారు దూషిస్తే ఫరవాలేదు.

* వెధవ: వె=వెయ్యేళ్ళు, ధ=ధనముతో, వ=వర్ధిల్లు

* భూషణమిస్తే దూషణ మరచిపోతారు. Abuse is annulled by a present.

* తిట్లు తినేవారికి, పాట్లు పడేవారికి సహనమే దిక్కు.

* దూషణ పైకి విసిరిన రాయి వంటిది. అది విసిరిన వారి నెత్తిమీదనే పడుతుంది.
- quoted in సూక్తులు - హితోక్తులు -2

## దేశం, దేశభక్తి patriotism

* Patriotism: Swim or sink, live or die, survive or perish for the cause of your country.

* దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ - గురజాడ అప్పారావు

* ఏ దేశమేగినా ఎందుకాలిడినా ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా
పొగడరా నీతల్లి భూమి భారతిని నిలుపరా నీ జాతి నిండుగౌరవమును. – రాయప్రోలు సుబ్బారావు

* సమస్త లోకాః సుఖినోభవన్తు: సర్వేజనాః సుఖినోభవన్తు;
సర్వేమిత్ర బాంధవాః సుఖినోభవన్తు
The world is my country, all mankind are my brethren, and to do good is my religion. - Thomas Paine, *Rights of Man*

## ద్వేషం hatred

* Definition of hatred: hate and get red

* ఇటు చూస్తే నుయ్యి, అటు చూస్తే గొయ్యి
Between the Devil and deep (blue) Sea.

* దయ్యాన్ని మాత్రమే ద్వేషించు. Hate only the devil.

* ద్వేషభావాల నుండి సురక్షితంగా ఉండేందుకు ఎదుటివారికి గౌరవం ఇవ్వడం ఒక మార్గం.
One way to guard against the feelings of hate /hatred is to give regards to them. --Brahma Kumaris

## దైవం god

* భగవంతుడు సద్గుణ సాగరుడు. నీవు ఏదైనా అవగుణంతో దహించుకుపోతుంటే, ఒకసారి ఆ సాగరంలో/ 'కుంభమేలా' లో మునిగి చూడండి; పునీతుడవు 'అవుతావు! God is the Ocean of Virtues. If you are burning with any vice, take a holy dip in that Ocean / Kumbh Mela.

* ఉచ్ఛ్రాయ యోచన: "నాజీవితం నాది కాదు, ఆ పరమాత్మ సొత్తు" అనే భక్తి పంథ For one's spirit to remain strong:

  "My life doesn't belong to me, but to the Almighty" attitude

* పరమాత్మ నామోచ్చారణ జీవితంలోని ఒడుదుడుకులను ఊరడిస్తుంది. Recitation of Lord Almighty's name softens gently every knock of/in life.

* దైవాన్ని స్మరించు. Seek solace in God.

* మనం ఎవర్ని ప్రేమిస్తే వారిలా ఉండాలని ప్రయత్నిస్తాం, మరి దేవుణ్ణి ప్రేమిస్తే దేవునిలా ఉండేందుకు ప్రయత్నించాలి కదా? If we love someone we try to be like that person. If we love God should we not attempt to be Godly ? - Brahma kumaris

* ప్రతి దేశం భగవంతుని భవనంలో ఒక గది మాత్రమే. Each country is an annexe in God's mansion.

* దేవాలయాలు శిథిలమై పోవచ్చు కాని వాటిలోని దేవుడు చిరస్థాయి. Temples may perish but God inside lives ever.

* గురువును సేవిస్తే భగవంతుడిని సేవించినట్లే. -శివానంద స్వామి

* పంచదారలో తియ్యదనమున్నట్లు ప్రతిప్రాణిలో భగవంతుడున్నాడు. - స్వామి సుందర చైతన్యానంద

* పూవులోని పరిమళం లాగా, అద్దంలోని ప్రతిబింబంలాగా దైవం నీలోనే ఉన్నాడు. God is within you, just like the fragrance in a flower, image in a mirror.

* దేవుణ్ణి ప్రేమించడం జీవితలక్ష్యం, దేవునిలో ఐక్యం కావటం జీవిత గమ్యం. -మెహర్ బాబా

* తల్లితండ్రులే ధర్తి మీద దేవుళ్ళు Parents are Gods on earth.

* మనం దైవాన్ని స్మరించినప్పుడు మన ఖాతాలో సుఖశాంతులు జమ అవుతాయి, మరిచిపోతే అవి ఖర్చయి పోతాయి.
Peace and happiness are credited into your account when God is remembered, but debited when He is forgotten.

భగవదంశ

* మృదువుగా, తీయగా మాట్లాడు. మహాత్ముల సత్సాంగత్యంలో ఉండు/జీవించు. మితంగా భోజనం చేయి. నీ ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకో. సర్వమానవ సౌభ్రాతృత్వం అలవాటు చేసుకుని, తోటి మానవుని 'అన్నా' అని సంబోధించి సత్పురుషుడవగు. జాగరూకత అలవరచుకో. పరాకు, ఏమరుపాటు వద్దు. మితభాషివి కమ్ము.

Live in God

Speak kind and sweet words. Have *satsang* of Mahatmas. Eat moderately. Take care of your health. Cultivate fellow feeling and universal brotherhood.... Be on the alert. Speak little.
- Sri Swami Sivananda

* అగ్ని దగ్గరున్నవారి చలి పోగొడుతుంది, దూరస్థుల చలి పోగొట్టలేదు. అలాగే భగవంతుడు అందరియందు సమభావంతో ఉన్నా శరణన్న వారి భవబంధాలు పోగొడతాడు.
-నీలకంఠ దీక్షితులు

* ఈ కనిపించేదంతా భగవంతునికి చెందినదే! -ఉపనిషత్

* జీవితం భగవంతుడు ఇచ్చిన వరం - దానికి వెలకట్టలేం.
Life is a gift (from God) - treasure it.

* భగవన్నామోచ్చారణ ఆయన మీద నమ్మకానికి / గురికి రుజువు.
Even the merest gesture is holy if it is filled with faith.
- Franz Kafka

* నిశ్చలంగా ఉండు. నేను దేవుడినని గ్రహించు. -బైబిలు, -సూక్తులు-హితోక్తులు-2

* మహావాక్యం : అహం బ్రహ్మాస్మి.

* పరమాత్మ ఒక్కడే! ఋషుల చేత వివిధ నామాలతో పిలువబడుతుంటాడు. -శ్రుతి వాక్యం
ఏకం సత్ విప్రా బహుధా వదన్తి

* My concept about God : దైవం/భగవంతుడు నీయొక్క ప్రతిచర్యనూ గమనిస్తున్నాడు/పరిశీలిస్తున్నాడు.
God is watching every action of yours.

## ధనం wealth

* ధనమే దేశాన్ని, సంఘాన్ని, ఆఖరికి కుటుంబాన్ని నడిపే ఇంధనం.
-Swift. -సూక్తులు-హితోక్తులు-2
Almighty Dollar

* ధనం జీవన ఎరువు లాంటిది. ఎరువును దిగజల్లితే పంటకు దోహదమవుతుంది. శరీరంలో రక్తం ఎట్లా గయితే ప్రసరణ అవుతుందో అట్లాగే ధనం సద్వినియోగంలో ఉండాలి, ఒకచోట మూలగగూడదు. "Money is life manure. If it is spread around, it does lot of good. Money, like blood, should be in circulation and not to be accumulated." -Charles Lamb

* ధనం ఎరువులాంటిది. దాన్ని వెదజల్లకపోతే కంపుకొడుతుంది.
Money is like manure. You have to spread it around or it smells. - J Paul Getty

* ధర్మబద్ధం కాని అర్థం అనర్థ హేతువు. -సుభాషితం, -సూక్తులు-హితోక్తులు-2

* ధనవంతుని గీటురాయి ఏమిటంటె తనకు ఎంత ఉన్నది అనికాదు తను ఎంత ఇతరులకు ఇచ్చాడు అన్న సత్యం. Wealth is measured not by how much we have but by how much we give.

* మనుగడలోనే మరియొకరికి దానం మిన్న. To give while living is far superior than to leave everything behind.

* ధనము సంపాదించుట దైవయోగము కాదు. సంపాదించినది సద్వినియోగము చేయుట భగవదనుగ్రహము. -అవధూత స్వామి

* భోగం ఉండి భువిని వదిలిపోతే అది చెప్పుకోతగ్గ విషయం కాదు.
'Any body who dies rich dies disgraced'. - John D. Rockfeller

* విత్తం వినాశానికి విత్తనం ...కాని విషాదమాపకం ఒకప్పుడు. Money, the root of all evil... but the cure for all sadness. - Mike Gill

* Money is the most egalitarian force in society. It confers power on whoever holds it. -Roger Starr

* ధనం ఆశను రగిలిస్తుంది. కాని ఎక్కువ కాలం ఉండకపోవచ్చు.
Money may kindle, but it cannot by itself, and for very long, burn. - Igor Stravinski

* 1. భోగాలు తక్కువ ఉన్నవాడే నిజమైన ధనవంతుడు
* 2. భోగలాలసుడి ధనం బూడిదలో పోసిన పన్నీరే.
That man is the richest whose pleasures are the cheapest. - Thoreau

* ఈ జగత్తుకు ధనమే మూలం. -భర్తృహరి. ధనమూల మిదమ్ జగత్

## ధర్మం *dharma*

* ధర్మో రక్షతి రక్షితః - ధర్మాన్ని నీవు రక్షిస్తే, ధర్మం నిన్ను రక్షిస్తుంది.

* ధర్మము అనగానేమి? శబ్ద రత్నాకరము: 1. పుణ్యము 2.న్యాయము 3.సామ్యము = సమత్వము 4. స్వభావం (personality మూర్తిమత్వం) 5. ఆచారము, మడి = cleanliness శౌచము 6. అహింస 7. వేదోక్తవిధి-మనుస్మృతి 8. ఉపనిషత్తు 9. యజ్ఞము

* Sankaranarayana Dictionary : ధర్మము :
1.duty 2. prescribed code of conduct 3. law, statute 4. ordinance 5. rule 6. precept 7. practice, custom 8. justice, equity, right; virtue, morality, rectitude, righteousness 9. moral and religious merit 10. good work, character 11. colloq. alms-giving

* ధైర్యము, ఓర్పు, మనోనిగ్రహము, తనది కాని వస్తువునందు ఆశలేకుండుట, శుచిత్వము, ఇంద్రియనిగ్రహము, బుద్ధిమత్వము, విద్య, సత్యభాషణము, కోపరాహిత్యము-ఈ పదిన్నీ ధర్మమునకు లక్షణములు. -మనుస్మృతి

ధర్మానుష్ఠాన చంద్రిక - పరిమి రామకృష్ణ శాస్త్రి

* 1. పురుషులు మాత్రమే భూమి మీద ఆని సాష్టాంగ నమస్కారము చేయవలెను.

* 2. స్త్రీలు వక్షస్థలం నేలమీద ఆన్చిన స్త్రీత్వం నశిస్తుంది. కనుక మోకాళ్ళు నేలపై ఆన్చి, తమ యెడమ పాదము మీద కుడిపాదము ఆన్చి సాష్టాంగ నమస్కారము చేయాలి.

* 3. ఇద్దరు కూడిన భుక్తి, ముగ్గురు కూడిన భోజ్యము. నలుగురు కూడిన భోజనము.

* 4. భార్య చేసిన పాపంలో భర్తకు భాగముండదు. కాని భర్త చేసిన పుణ్యంలో భార్యకు సగం భాగం ఉంటుంది; పాపంలో ఉండదు.

* 5. 16 సంవత్సరములు వచ్చిన తర్వాత కుమారుని మిత్రునిగా చూడవలెను.

* 6. పతివ్రత : భర్తనే వ్రతంగా భావించే ఆమె.

* 7. అశ్లీలము, అమంగళము అగు మాటలు ఎప్పుడూ అనకూడదు.

* 8. మౌనము వలన ఆయుర్దాయము పెరుగును.

* 9. గృహప్రవేశము రాత్రిపూట చేయవలెను. పగలు చేయరాదు.

* 10. పెండ్లిలో తుమ్ము వచ్చిన శుభప్రదము.

* 11. ఆశకు అవలి వద్దు తృప్తి.

* 12. దేహాభిమానము వుండరాదు. ఆత్మాభిమానము ఉండాలి.

* 13. విష్ణువు అలంకార ప్రియుడు, సూర్యుడు నమస్కార ప్రియుడు.

* 14. తీర్థం శివస్వరూపం; ప్రసాదం విష్ణుస్వరూపం.

* 15. ఘంటానాదం దేవతలకు పిలుపు.

* 16. ఒక దీపం కుందిలో రెండు జ్యోతులు(దీపములు)కు తక్కువ కాకుండా వుంచవలెను. ఒక్క దీపం అశుభం.

* 17. నమస్కారం చేయునపుడు 'నమస్తే' అని అనరాదు. పెద్దలకు 'నమోనమః'. సామాన్యులకు 'నమోవః' అనాలి.

* 18. కొద్ది స్నేహాన్ని నడిపేవాడు స్నేహితుడు. చిరకాల స్నేహం చేసేవాడు మిత్రుడు.

* 19. దానము పాత్రత నెరిగి యిచ్చుట మంచిది.

* 20. అతి దానము వలన పాడైన వాడు బలిచక్రవర్తి. అతి కామము వలన పాడైన వాడు రావణుడు. అతి లోభము వలన పాడైన వాడు దుర్యోధనుడు.

* 21. దీనమైన జీవితము గడపకపోవటం, అనాయాస మరణం-ఈ రెండూ మానవుడు కోరుకోవాలి.

* 22. భర్త సేవకు మించిన అలంకారము లేదు భార్యకు.

* 23. హస్త మస్తక సంయోగం : వధూవరులకు జీలకర్ర వెల్లం శిరస్సుపై పెట్టినప్పుడే ముహూర్తసమయం.

* 24. ధర్మార్థ కామములకు కట్టుబడి వుంటాము-అని వేసేవే వివాహ సమయమున వేసే మూడుముళ్ళు.

* 25. గడప ఇవతల నుంచి భిక్షం పెడితే లక్ష్మి తొలగిపోవును కాబట్టి గడప అవతల నుంచి భిక్షం పెట్టాలి.

* 26. మానవునికి వుండి కనబడకుండా వుండేది దయ. తెలిసి కూడా తెలియనిది మరణం.

* 27. యజమానికి భార్య ఎడమవైపున(ఆమె ఆయన గుండె కాబట్టి), కుమారుడు కుడి వైపున కూర్చొనవలెను(శుభకార్యాల్లో).

* 28. మంగళవాద్యాలతో యిచ్చే స్వాగతము శుభప్రదము. దోసిలి వొగ్గి పిలుచుట గౌరవప్రదము.

* 29. కాళ్ళు చేతితో కడుగుకొనవలెను. కాని కాలు మీద కాలుపెట్టి తోమరాదు.

* 30. అసంతృప్తి ఉన్నవాడు, సంతుష్టి గల-ప్రభువు, సిగ్గు లేని గృహిణి, సిగ్గు వున్న వేశ్య నష్టపోవుదురు.

* 31. జుట్టు విదల్చరాదు. నేలపై శబ్దం చేస్తూ నడవకూడదు(అరిష్టం కాబట్టి).

* 32. దాచవలసినవి : వయస్సు, విత్తము, మంత్రము, గృహచ్ఛిద్రము, ఔషధము(?), సంగమము, దానము, మానము, అవమానము.

* 33. చాలా పూజలు చేస్తూ ఉండి, భర్తను పూజించని స్త్రీ పాతకురాలగును.

* 34. పురుషునికి వైశ్వదేవము చేస్తే ఎంత పుణ్యమో, స్త్రీకి రెండు బియ్యపు గింజలు అగ్నిహోత్రములో వేస్తే అంత పుణ్యము. కనుకనే పొయ్యిలో బియ్యపు గింజలు వేస్తారు.

* 35. పాలలో బియ్యం వేసి వండినది పరమాన్నము.

* 36. తింటున్నప్పుడు చేతిని నాకరాదు.

* 37. సంపాదించేటప్పుడు శాశ్వతమనుకోవాలి. దానం చేసేటప్పుడు ఉండవని చేయాలి.

* 38. హారతి వట్టి చేతితో ఇవ్వరాదు. పువ్వు గాని అక్షతలు గాని చేత పట్టుకుని ఇవ్వాలి.

* 39. స్త్రీలు ఒక గాజుతో ఉండరాదు.

* 40. ఆచమనం చేయునపుడు చప్పుడు కారాదు. క్రింది పెదవికి తగులునట్లు చేయవలెను; 3 పర్యాయములు ఎప్పటికప్పుడు చేతిలో నీళ్ళు పోసుకునవలెను. ఒకేసారి పోసుకుని ముమ్మారు త్రాగరాదు.

* 41. వనిత, పండితుడు, తీగ ఆశ్రయము లేనిదే రాణించరు.

* 42. పిల్లి పిండము కోరుతుంది, కుక్క శుభం కోరుతుంది.

1-42, -ధర్మానుష్ఠాన చంద్రిక - పరిమి రామకృష్ణ శాస్త్రి

## ధైర్యం courage

* మనల్ని కాపాడేవి దైవం, ధైర్యం.

* courage of Casablanca.

* కష్టాలు వచ్చినప్పుడు వాటిని ధైర్యంగా ఎదుర్కోవడమే ఉత్తమ మార్గము. -ప్రజాపిత బ్రహ్మాకుమారీస్
The best way to behave whe n crisis strikes is to be brave.

## నవ్వు laughter

* చిరునవ్వు, మందహాసము smile

* నవ్వు ఊపిరితిత్తులకు ఊపిరి పోస్తుంది. Laughter is a good exercise for the lungs.

* నవ్వు నాణ్యమైన ఔషధము. Laughter is the best medicine.

* చిరునవ్వుతో చికాకు జయించు. Keep away worry with a smile.

* మందహాసం మందికి ఆకర్షణ.

* నవ్వు సామాజిక శ్రేయస్సు సూచిస్తుంది, దివ్యౌషధంలా పని చేస్తుంది.... ... ఖచ్చితంగా చెప్పాలంటే తెరలు తెరలుగా 'కడుపుబ్బించే నవ్వు' కన్నా శ్రేష్ఠమైన, ఆత్మీయమైన శబ్దం మరియొకటి ఈ లోకంలో లేదు.
Laughter is the greatest humanizer and medicine ... ... There is no more beautiful, soul-satisfying sound in all the world than a solid, reverberating 'belly laugh'. -Bennet Cerf

## నిజం reality, fact

* నిజం నిష్ఠురం. Facts are stubborn things. -Smollett

* నిజం నిప్పు లాంటిది. Fact can be frightening.

* 1. నిజం(facts) వేరు, సత్యం వేరు.
2 నిదర్శనం వేరు, సత్యం వేరు. Truth is more important than facts.

## నిజాయతి honesty

* నిజాయతి నిలబెట్టు; వంచన/మోసము తోసిపుచ్చు.
Honesty is the best policy; dishonesty is the worst enemy.

## On Honesty

* The surest way to remain poor is to be honest.
- Napoleon Bonaparte

* Ninety eight of 100 of the rich men in America are honest.That is why they are rich. -Russel Herman Conwell

## నీతి morals

* నీతి వాక్యం నిండుకుండ, సన్మార్గం; అవినీతి ఓటుకుండ, దుర్మార్గం.
Highlight honesty, despise dishonesty.

* నీతులు సంఘం నెమ్మదిగా,శాంతంగా జరిగిపోవడానికి పెట్టిన కట్టుబాట్లు. -చలం

* నీతి తప్పకుండా బ్రతకడం ఉత్తమం. శరీర శ్రమతో, వ్యాపారంతో బ్రతకడం మధ్యమం. నీతి తప్పి మోసంతో బ్రతకడం అధమం, నీచం.-విదురుడు(భారతం). -సూక్తులు-హితోక్తులు-2
విదురనీతి ప్రసిద్ధి కదండీ !

## నేరం offence, crime

* Whoever profits by the crime is guilty of it. -French proverb

* ఉరితీయబడేది దొంగల ముఠా నాయకుడు గాదు, స్తైన చర్య ఆచరించే అమాయకుడు(తొత్తు).
It is not the thief who is hanged, but one who was caught stealing. -Czech proverb

* 'తప్పుచేసినా తప్పించుకుని తిరగగలము' అన్న ధీమాయే నేరప్రవృత్తికి బలమైన ప్రేరణ. సిసెరొ Cicero. -సూక్తులు-హితోక్తులు-2

* కాలు జారడం నేరం కాదు, కారణం తెలుసుకోకపోవడం ఘోరం. -శ్రీశ్రీ

## న్యాయం, చట్టం justice, law

* న్యాయం వేరు, చట్టం వేరు. Justice is different from law.

* చట్టం ప్రకారం వాదన లోతు తెలియని గుంత.
Law is a bottomless pit. -J.Arbuthnot, Title of a Pamphlet, 1700

* వాదనే చట్టానికి ప్రాణం. Reason is the life of the law. -Sir Edward Coke

* క్రూరత్వం చట్టానికి ఆవల/దూరం.
Where law ends, there tyranny begins. -William Pitt

* న్యాయం గెలుస్తుందన్న మాట నిజమే కాని గెలిచిందంతా న్యాయం కాదు. -శ్రీశ్రీ

## పగ enmity

* శత్రువులు పగరాయళ్ళుగా పరిణమిస్తారు; కాని కావాలని ఎవరినీ ఎవరూ శత్రువుగా చేసుకోరు. Enemies evolve; they are not made.

* దైవభీతి లేకపోతే పగకు పగ్గాలుండవు.
If God-concern is not there, enmity knows no bounds.

* పగ ఉంటే వగ తప్పదు/ఉంటుంది.

* పగ గలిగి/రగిలి బ్రతకటం, పామున్న ఇంట్లో బ్రతకటం ఒకటే -సామెత

## పఠనం reading పుస్తకం book

* శరీరానికి వ్యాయామం ఎట్లాగో మనసుకు పఠనం అంత అవసరం.

Reading is to the mind what exercise is to the body. -Addison, *The Tatler*

* గ్రంథపఠనం / చదువు మనిషికి సార్థకత.
Reading maketh a full man. -Bacon, *Of Studies*

* ఒక మహాత్ముని జీవిత సర్వస్వం ఒక ఉత్తమ గ్రంథం. -మిల్టన్

* చదివిన దానిని మననం చేయాలి, జీర్ణించుకోవాలి. అనంతరం ఆచరణలో మన జీవితానికి అంగముగా తయారుచేసుకోవాలి. -గాంధీజీ

## పత్రికలు newspapers

* వార్తాపత్రిక విషయాల జల్లు/వర్షం. Newspaper is a drizzle of items.

* వార్తాపత్రికలు ప్రపంచం యొక్క ప్రతిబింబాలు.
Newspapers are the world's mirrors. -James Ellis

* లక్ష తుపాకులనైనా ఎదిరించగలను కానీ ఒక్క పత్రికను కూడా ఓడించలేను. -నెపోలియన్

* సభలకేగి, అందు సమ్మానము నంది వార్త కెక్కినంత కీర్తిరాదు, వార్త బ్రతుకు కొత్తవార్త పుట్టువరకె. -నార్ల వెంకటేశ్వరరావు

## పరలోకం, స్వర్గం heaven

* స్వర్గం అంటే దైవసన్నిధి
Heaven means to be one with God. -Confucius

* భూతలస్వర్గం, ఉర్దూలో 'ఇరమ్ సూమా'. A heaven on earth. -Milton, *Paradise Lost*

* స్వర్గంలో దేవదూతలు మెండు.
In Heaven an angel is nobody in particular. -George Bernard Shaw

* జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ -ఆర్యోక్తి

## పరోపకారం help to the needy

* పరోపకారార్థ మిదం శరీరమ్. This life is for service to the needy.

* జపతపంబుల కన్న చదువు సాముల కన్న ఉపకారమే మిన్న ఓ కూనలమ్మా! -శ్రీపాద గోపాలకృష్ణమూర్తి

* ఉపకారికి నుపకారము
విపరీతముగాదు సేయ, వివరింపంగా,
యుపకారికి నుపకారము
నెపమెన్నగ సేయువాడు నేర్పరి సుమతీ. -సుమతీ శతకం

* స్వంత లాభం కొంత మానుకు
పొరుగు వాడికి తోడు పడవోయ్. -గురజాడ అప్పారావు

## పుట్టుక, చావు life and death

* జన్మ భగవంతుని వరం. Birth is a boon of the Lord Almighty.

* పుట్టుక : నగ్నశరీరంతో మాతృశ్రీ ఒడిలోనుండి ఈ సువిశాల ధర్త్రీమాత మీద వాలడం.
Birth: Cast naked upon the naked earth.

* పుట్టుట గిట్టుట కొరకే. Birth is the shadow of death.

* జనన మరణమ్ములు నాణెమ్మున కిరుప్రక్కల వంటివి. -గాంధీజీ భావన, యువభారతి

## పెద్దమనిషి gentleman

* పెద్దమనిషి: ఏవిషయంలోనైనా ఒప్పుకొనకపోయినా అయిష్టత కలిగించనివాడు.
A gentleman is a man who can disagree without being disagreeable.

* పేదమనిషి అయినా పెద్దమనిషిగా ప్రవర్తించవచ్చు.

* తనకన్నా ఉన్నతులు, తన సమానులూ, తన సేవకులూ–ఈ మూడు తరగతుల వారితో ఏ పేచీ లేకుండా సవరించుకొని ప్రవర్తించు వాడే పెద్దమనిషి. -Jonathan Swift భావన

* ఆదర్శం నిలుపుకోలేని మనిషి అభివృద్ధిని సాధించలేదు. -Goldsmith భావన

## పెళ్ళి marriage,wedding

* వివాహం: వరుని వధువు తన ఒడిలో వేసుకోవడం.
Marriage : Capture of man by woman

* సహధర్మచారి(ణి): నా ఎముకలో ఎముక, నామాంసం/కండరంలోని మాంసం.
Married Partner : Bone of my bones, and flesh of my flesh.
-Genesis II 23

* వివాహం దైవనిర్ణయం.
Marriages are made in Heaven. -Tennyson

### పాటల పందిరి

* కొత్త పెళ్ళికూతురా రారా నీ కుడికాలు ముందుమోపిరారా!

* 'శ్రీ సీతారాముల కళ్యాణము చూతము రారండి..'

* శ్రీ కారం చుట్టుకుంది పెళ్ళిపుస్తకం 'ఇక ఆకారం దాల్చనుంది కొత్తజీవితం'

* 'కోతీ బావకు పెళ్ళంట కోవెలతోట విడదంట'

* 'సన్నజాజికి గున్న మావికి పెళ్ళి కుదిరింది...'

* 'పెళ్ళంటే నూరేళ్ల పంట...'

* 'పందిట్లో పెళ్ళవుతున్నాది కనువిందవుతున్నది...'

* 'ఆకాశపందిరిలో నీకు నాకు పెళ్ళంట...'

* 'పెళ్ళిచేసుకొని ఇల్లు చూసుకుని చల్లగ కాలం గడపాలోయ్'
* 'మ్రోగింది కళ్యాణ వీణ...'
* పెళ్ళికి ముందే సిగ్గంతా నువ్వొలక బోయకమ్మా! శోభనరాత్రికి అంతో ఇంతో దాచుకోవమ్మా... కాస్త తలపైకెత్తమ్మా!

## పొదుపు frugality, economy

* అవసరంలేనిది కొనవద్దు. Buy not what you don't want.
* పొదుపు చేయనివాడు వ్యథకు గురి అవుతాడు.
He who will not economize will have to agonize. -Confucius
* Economy of thoughts and words in a speech is desirable.
* 'పొదుపు' అనేది మనపై మనం విధించుకునే సుంకం/పన్ను.
* డబ్బు ఉన్నప్పుడే పొదుపు నేర్చుకొంటే, దారిద్ర్యం మీ దరి దాపులకు రాదు.

## ప్రజాస్వామ్యం democracy

* ప్రజలచేత, ప్రజలకొరకు, ప్రజలదియైన ప్రభుత్వం-ప్రజాస్వామ్యం. -అబ్రహాం లింకన్
* ప్రతివ్యక్తికి అభివృద్ధి పొందుటకు అవకాశం కలిగించునదే ప్రజా రాజ్యమగును.
-గాంధీజీ, -భావన
* Ask not what your country can do for you: Ask what you can do for your country. -former US President John F Kennedy
* So long as we have enough people in the country to fight for their rights, we'll be called a democracy. -Roger Baldwin
* Democracy: In a democracy, dissent is an act of faith. Like medicine, the test of its value is not in its taste but in its effects. -J W Fulbright

## ప్రపంచం world,universe

* మనిషి సంఘజీవి. Man is a social animal. -Seneca
* సిగ్గు లేతవయసు గల స్త్రీకి తగును కాని ముదుసలికి తగదు.
Shyness is an ornament to the young, but a disgrace to the old.

* అగణిత దుఃఖాత్మక మిజ్జగము -తిక్కన

* ప్రపంచమొక పద్మవ్యూహం -శ్రీశ్రీ

* ప్రజల పనియే పాలకునిపని, ప్రజల సుఖమే పాలకుని సుఖము, ప్రజల ప్రియమే పాలకుని ప్రియము; ప్రజలహితమే పాలకుని హితము; ఈ విధముగా ప్రజలతో అవినాభావముగా పాలకుడు ఉండవలెను. -మహాభారతం, భావన

## ప్రవర్తనా నియమావళి Code of conduct

* **భారతదేశ పౌరులకు జాతీయ ప్రవర్తనా నియమావళి**

**1. దేశభక్తి:** మనం మాతృదేశానికి ప్రథమము, అత్యున్నతమైన స్థానము ఇవ్వాలి. దేశ సంక్షేమమే మన సంక్షేమం. అందువల్ల మన దేశం కోసం మన జీవితాలను కూడా స్వచ్ఛందముగా అర్పించుటకు ఎల్లవేళలా సంసిద్ధులము కావాలి. మన సంతానానికి, మన కుటుంబ సభ్యులకు ప్రేమను, దేశభక్తి స్ఫూర్తిని అలవరిచి మన దేశం ఎడల, తోటి పౌరుల పట్ల సేవాభావము కలిగి ఉండాలని ప్రబోధించాలి.

**2. కర్తవ్యం:** మొదట మనకు దేవుని ఎడల ఆయన ధర్మపరాయణత పట్ల ప్రథమ కర్తవ్యం ఉంది. ధర్మపరాయణతో జీవించుటయే మనము జాతికి చేసే అత్యున్నతమైన విలువైన సేవ.

**3. ప్రవర్తన:** ప్రవర్తనే మహత్తరమైన సంపద. స్వచ్ఛమైనట్టి, అవినీతికి పాల్పడకుండా ఉండే పౌరుడే మన జాతి యొక్క ఘనమైన సంపద. జాతియొక్క సంక్షేమం, భవిష్యత్తులో దాని స్థిరత్వము సత్ప్రవర్తన పై ఆధారపడి ఉండటం వల్ల సత్ప్రవర్తనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి.

**4. ఆరోగ్యం:** విజయానికి పునాది ఆరోగ్యం. ఆరోగ్యమే మహాభాగ్యం. ప్రవర్తన తరువాత మహత్తరమైన జాతీయ సంపద ఆరోగ్యమే; దానిని సంరక్షించడం మన ప్రాథమిక కర్తవ్యం.

**5. సుశీలత(సద్గుణము):** జూదమాడటం, మద్యపానం, మత్తు పదార్థములనను సేవించటం, పొగత్రాగటము వంటి దుష్కర్మలను నిర్మూలించటానికి మనమందరము సహకరించుదాము. లంచగొండితనాన్ని, అవినీతిని, స్వార్థపరత్వాన్ని, నీతి రహిత ప్రవర్తనాన్ని, మోసాన్ని, దురాచరణాన్ని మనం కలిసి నిర్మూలించుదాము. జాతికి ద్రోహం చేయటం మహానేరమే గాక క్షమించరాని మహాపాపము.

**6. ప్రజాసంపద:** ఓ పౌరులారా! ప్రజాసంపదకు మనము సంరక్షకులము. జాతీయ సంపదను పాడుచేయటం, దుర్వినియోగం చేయటము, దొంగలించటము, నాశనము చేయుటవంటి పనులను చేయుట మనకు కూడని పని. ఈ సంపదను ప్రేమతో జాగ్రత్తగా సంరక్షిద్దాము. మనదేశాన్ని స్వచ్ఛముగానూ, పరిశుభ్రముగాను ఉంచుకొందాము. ఇదే మన పవిత్ర కర్తవ్యము.

**7. ఒకే కుటుంబము:** మనదేశ పౌరులందరూ మన సోదరులే. ఈ సౌభ్రాతృత్వాన్ని అనుభవిద్దాము. మనమందరము ఒకే కుటుంబములోని సభ్యులమే కావున ఒకరినొకరిని ప్రేమించుకొందాము. ఐకమత్యముతో ఉందాము.

**8. మతము:** అన్ని మతములపట్ల, మత సాంప్రదాయముల పట్ల, మతవిశ్వాసము పట్ల సమానమైన గౌరవ భావమును మనం కలిగి ఉండాలి. ఇతురులు మనతో ఏ విధంగా ప్రవర్తించాలని మనం భావిస్తామో అదే విధముగా వారితో మనమూ ప్రవర్తించుదాము.

**9. అహింస:** ప్రతి ఒక్క రకమైన హింసను, ద్వేషాన్ని ఎన్నో కష్టనష్టాల కోర్చి అయినా విడనాడుదాము. దేశం యొక్క మంచి పేరుకు హింస మాయని మచ్చను ఏర్పరుస్తుంది. ప్రాణి హింస దేశ సంక్షేమానికి, పురోభివృద్ధికి అపారనష్టాన్ని కలిగిస్తుంది. మన జాతి ఆదర్శానికి హింస సంపూర్ణముగా వ్యతిరేకమైంది.

**10. ఆర్థిక వ్యవస్థ:** సరళజీవనాన్ని సాగిస్తూ ఉన్నతంగా ఆలోచించే విధానాన్ని అనుసరిద్దాము. మనం దుబార ఖర్చులు చేయకుండా, అధిక వ్యయాన్ని నివారిద్దాము. మితవ్యయం పాటించుదాము. మనకంటే దురదృష్టవంతులైన పౌరులతో మనకు ఉన్నదానిని పంచుకుందాము. ఈనాడు మనదేశానికి కావలసిన జాతీయ సౌశీల్యత యిదే.

**11. శాసనం:** న్యాయ శాస్త్రనియమాన్ని గౌరవిద్దాము. సాంఘిక న్యాయాన్ని నిలబెట్టుదాము. దీనిలోనే మన సంక్షేమానికి అభయమూ, శ్రేష్టతరమైన క్రమబద్ధమైన భారతదేశ పురోభివృద్ధి ఇమిడి ఉన్నాయి.

**12. అహింస:** హాని చేయకపోవటమే మన మహోన్నతమైన సుశీలత(అహింసో పరమో ధర్మః), కరుణ, దైవిక సంపద. జంతు సంరక్షణ మన పవిత్రమైన కార్యము. ఇదే భారతదేశపు ప్రత్యేక ప్రబోధము. సర్వజీవుల యెడల కరుణతో మెలగుదాము. ఆ విధముగా నిజమైన భారతీయునిగా ఉందాము. నిత్యజీవితంలో కూడా మనము కరుణకు, దయాళుస్వభావానికి, మంచితనానికి మూర్తీభవించినవారమనడానికి తగి ఉందాము.

**13. ఆవరణ శాస్త్రము :** మానవుని, ప్రకృతిని వేరు పరచలేము. మానవునికి అతని సహజ పరిసరాలకు పరస్పర సంబంధము, అన్యోన్య సంబంధాలు ఉన్నాయి. ప్రకృతిలో ప్రతి వస్తు సంపద మన రక్షణకు, పోషణకు తోడ్పడతాయి. అందువల్ల మన సహజ పరిసరాలను సంరక్షిద్దాము. ఆవరణ సమతుల్యాన్ని కొనసాగించటానికి సహాయం చేయుటయు మన కర్తవ్యము. మనం సురక్షితముగా జీవించడానికి అత్యుత్తమమైన సంక్షేమానికి ఇది అనివార్యము. మన దేశంలోని బహిరంగ ప్రదేశాలను, గాలిని, నీటిని కలుషితం చేయటం జాతీయ నేరము. గతంలో చేసిన తప్పులను మనం సవరించుకొందాము.

**14. ఐకమత్యము:** ఒక దేశ ప్రజలలో ఐకమత్యము ఎంత ఎక్కువగా ఉంటే అవరోధాలను, అపాయాలను అధిగమించే శక్తి అంత ఎక్కువగా ఉంటుంది. ఐకమత్యం మనుగడకు, విభజనం పతనానికి కారణమవుతుంది. అందువల్ల సన్నిహితమైన సామరస్యముతోనూ, ప్రేమపూరితమైన సౌహార్ధంతోను, మన దేశప్రజలందరితోను కలిసి జీవిద్దాము. దేశభక్తి అంటే దేశప్రజలను ప్రేమించటమే. భారతదేశ పౌరునిగా మాతృభూమికి చేయగలిగిన అమూల్యమైన సేవ ఇదే.

**15. విద్య :** భారతదేశపు మహోన్నతమైన సంస్కృతిని దాని ఉన్నతమైన ఆశయాలను, ఉత్తమమైన విలువలను, జీవన సూత్రాలను అందించే మౌలిక విజ్ఞానమును విద్యావిధానములో పొందుపరచాలి. మన యువత యొక్క, విద్యార్థుల యొక్క జీవన విధానాన్ని సుసంపన్నం చేయటానికి, వృద్ధి చేయటానికి మన విద్యావిధానం ఉండేలాగ నిర్ణయించాలి.

ఆ విధంగా మీదైన జీవిత విధానంతోను,ప్రవర్తనతోను మెలిగి, నిజమైన పౌరునిగా పేరును సంపాదించుకొని మీ దేశాన్ని సర్వోత్తమముగా సేవించండి.

**జైహింద్**

* 'దివ్య జీవన దశాబ్దము' 1990 నుండి 1999

Dedicated with affectionate friendship & Oneness to all citizens of our India, Hindus, Buddhists, Jains, Jews, Christians, Zorastrians, Muslims, Sikhs alike

## NATIONAL CODE OF CONDUCT

(For Citizens of India)

**1. Patriotism:** Our Mother land should be our first and highest consideration. Welfare of the Nation is our own welfare. Therefore, let us willingly be ready to offer up even our own lives for our country. Let us inculcate in our children and members of our family love for our country, the spirit of patriotism and service to our country and our fellow citizens.

**2. Duty:** Our first and foremost duty is to God, and to Righteousness. Leading a righteous life is the best and most valuable service to our Nation.

3. **Character:** Character is the greatest wealth. A pure, incorruptible citizen is the greatest asset of our Nation. This is vital and indispensable. Therefore, good character is to be given top priority, value; upon this depends our nation's welfare and its future stability.

4. **Health:** Health is the basis of success. Health is wealth. Next to character, it is the greatest national asset. As citizens, building up character and safeguarding health, should be our primary duty to the Nation.

5. **Virtue:** Let us join hands and eradicate the evils of gambling,liquor-drinking, drug-taking, tobacco-smoking and betel-chewing. Let us eradicate the evils of bribery, corruption, selfishness, immorality, dishonesty and misconduct. Disloyalty to our Nation is a crime and an unpardonable sin.

6. **Public Property:** O Citizens! We are the custodians of public property. Let us not spoil, misuse, steal or destroy National property. Let us preserve it with love and care. Let us keep our country neat and clean. This is our sacred duty.

7. **One Family:** All our citizens are brethren. Let us feel this fraternity. Let us all love each other and one another and be united because we are one family.

8. **Religion:** We must have equal reverence for all religions, creeds and faiths. Let us love as our own brothers the followers of other faiths. Let us treat others as we wish to be treated by them.

9. **Non-violence:** At all costs avoid every type of violence and hatred, for this is a blot on the fair name of the Nation. It is soul-killing and causes great harm to our country's welfare and development. It is totally opposed to our Nation's ideal.

**10. Economy:** Let us adopt simple living and high thinking. Let us not be extravagant. Let us avoid waste. Let us practice frugality. Let us share what we have with our less fortunate fellow citizens. This is the National virtue that our India needs today.

**11. Law:** Let us respect the rule of law and uphold social justice. In this lies the guarantee of our welfare and orderly progress towards better India.

**12. Ahimsa:** Non-injury is our highest virtue(Ahimsa Paramo Dharmah). Compassion is a divine quality. Protection of animals is our sacred duty. This is India's special teaching. Let us be compassionate towards all creatures. Thus be a true Indian. Try to become an embodiment of kindness, compassion and goodness in your every day life.

**13. Ecology:** Man and Nature are inseparable. Man and his natural environment are inter-related and mutuallly interdependent. Everything in Nature contributes to our protection and nourishment. Let us, therefore, protect our natural environment. Helping in maintaining the ecological balance is our duty. It is indispensable for our safe living and highest welfare. Polluting of public places and polluting of air and water of the country is a national crime. We must make amends for our past lapses.

**14. Unity :** The more united the people of a country, the greater is their ability to withstand all obstacles and dangers. United we stand, divided we fall. This is particularly true about today's India. Therefore, let us live in close harmony and loving goodwill with all our contrymen. Love of our country means love of our contrymen. This is the most invaluable service a citizen of India can offer to his Motherland.

**15. Education:** The process of education should incorporate within it the imparting of the basic knowledge of India's great culture, it's lofty ideals and noble values and principles of living. Our education has to be oriented for enriching and enhancing the quality of life, of our youth and students.

Thus, shine as a true citizen and serve your country best by the very manner of your life and conduct.

Lovers of the country

**Jai Hind**

**"Divine Decade"- 1990 to 1999.**

A.P. Divine Life Society, Sri Sivananda Ashram, 6-1-110, Padmaraonagar, Secunderabad.

* Character which includes being good, efficient work and truthfulness and purity of mind, is the Keystone of the arch both in individual life and in national life.

-C.Rajagopalachary, Bhavan's Journal , August 15, 2001.

ప్రార్థన prayer

* కరదర్శనము:

కరాగ్రే వసతే లక్ష్మీ కరమధ్యే సరస్వతీ కరమూలే స్థితా గౌరీ ప్రభాతే కరదర్శనమ్.

Memento of manus/hand:

O Manus! Reminder of hand! Glory to thee! Prostrations to Goddess Lakshmi at the edges, Goddess Saraswati at the middle (centre), Goddess Gowri at the root(of the hand).

* స్నానసమయమున: గంగేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి

నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు.

At the time of bath: I extol Thee! Sacred Rivers Ganges, Yamuna, Krishna, Godavari, Saraswati, Narmada, Sindhu, Cauvery. I come nearer to you.

* హరేరామ హరేరామ, రామ రామ, హరే హరే,
హరేకృష్ణ హరేకృష్ణ, కృష్ణ కృష్ణ, హరే హరే. -ఇది ఉపనిషత్తు మంత్రం

'హరి' అంటే హరించివేయునది అని అర్థము. మనస్సును ఆవరించియున్న మాయావృత్తులను హరించివేయునది. 'రామ' అంటే ఆనందాన్ని కల్గించు తత్వం అని అర్థం. 'కృష్ణ' అంటే నిర్వృతితత్వం, భగవంతుని లో లీనమై పోవడానికి కలిగే భగవదాకర్షన. -వ్యాసులవారు (కలి సంతారణోపనిషత్)

* అశ్వత్థ వృక్ష దర్శన సమయమున ప్రార్థన:
మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే అగ్రతః శివరూపాయ వృక్షరాజాయతే నమః

Pipul tree : Prostrations unto you, O King of Trees! who are Brahma at your root, Vishnu in the trunk and Siva at the branches. -Brahma-Narada Samvada

* **నవగ్రహములు (ఏడురోజులు,రాహువు,కేతువు):** ఆదిత్యాయ చ సోమాయ మంగళాయ బుధాయ చ గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః
*Nine 'grahas'- Planets* : Salutations to Thee! Sun, Moon, Mars, Mercury, Jupiter, Venus, Saturn, The Moon's Ascending Node, The Dragon's Descending Node.

* **శాంతి**
ఓమ్ అసతోమా సద్గమయ-తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ-ఓం శాన్తిః శాన్తిఃశాన్తిః

సర్వేజనాః సుఖినో భవన్తు లోకాస్సమస్తాః సుఖినో భవన్తు.
Peace be unto all!

* ప్రార్థన చేసే పెదవులకన్నా సాయం చేసే చేతులు పవిత్రమైనవి.
The hands that help are holier than the lips that pray.

## ప్రేమ love

* ప్రేమతో మాట్లాడే ఒక్క మాట అయినా ఎందరో దుఃఖార్తుల హృదయాలకు ఊరటనిస్తుంది. One word spoken with love can soothen the sorrowful hearts of many. -modified from Brahma Kumaris

* అందరినీ సమాన ప్రేమతో చూడు; సమదృష్టి కలిగి యుండు. (సర్వత్ర సమబుద్ధయః)
Have equal love towards all, have equanimity.

* ప్రేమ రథానికి త్యాగము, సేవ అనునవి రెండు చక్రాల వంటివి. -స్వామి సుందరచైతన్యానంద

* నిన్ను నువ్వు ప్రేమించుకోవటం నేర్చుకున్నట్లయితే అది నిన్ను ఇతరులను ద్వేషించడం నుండి విముక్తుడ్ని చేస్తుంది. Learning to love yourself frees you from hatred of others. -Brahma Kumaris

* ప్రేమ మనస్సులను కలుపుతుంది; కామం కాళ్ళ మధ్య కలయిక.
Love is between two minds; lust is between two legs.

* నా వద్ద ప్రేమ తప్ప మరో ఆయుధంలేదు. ప్రపంచంలో స్నేహంగా మెలగడమే నా ధర్మం. -గాంధీ. -సూక్తులు-హితోక్తులు. 2

* ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును. ప్రేమ నిలిపిన ప్రేమ నిలుచును. -గురజాడ

* బంధాలెన్నో వున్నాయి లోకంలో, కాని ప్రేమ బంధానికి చాలింది లేదు. -చాణక్యుడు, భావన

* తల్లి ప్రేమ కన్నా మిన్న అయినది దైవప్రేమయే; తతిమ్మావన్నీ తక్కువే.
The love of God is the only love that is higher than a mother's love; all others are lower. -Swami Vivekananda

* దైవాంశసంభూతుడైన మానవుని హృదయం ప్రేమమయం. సానుభూతి, దయ,కరుణ, దానం, త్యాగం ప్రేమ యొక్క సహజలక్షణాలు. వీటిని పెంపొందించుకుంటూ, అసహజమైన స్వార్థం, అహంకారం, ఆడంబరం వంటి మాలిన్యాన్ని హృదయం నుండి పారదోలాలి. తోటిమానవుల సేవ వలన కలిగే ఆత్మానందమే ప్రేమామృతం. -సత్య సాయిబాబా

## బాధ pain

* మైగ్రేయిన్ మేధావి మేధకు ముల్లు లాంటిది. Migraine is a stimulus to the brain of an intellectual.

## బాల్యం childhood

* The child is father of the man. -Wordsworth
పమాలవిలువ

* As morning shows the day. The childhood shows the man.
-Milton, *Paradise Regained*

* మొక్కై వంగనిది మానై వంగుతుందా?

* అసలు బ్రతుక్కి ఆనందపు ఏ లిమేర పసితనం కాక మరేముంది చెప్పండి. -దాశరథి

* నేటి బాలలే రేపటి పౌరులు. Today's tots are tomorrow's citizens.

## భంగపాటు fall,failure

* ఓటమి అనేది బాట మీది లోతు మాత్రమే, గమ్యం సాధించడానికి తుది ఆటంకంగాదు. Failure is just a bend on the road, not the end of a journey.

* కష్టాల్లో గట్టెక్కడానికి సమచిత్తత/స్థైర్యం అవసరం. Bear thy hardships with equanimity. -Mahavira

* విజయంతో విర్రవీగవద్దు, అపజయంతో క్రుంగి పోవద్దు. Let not success go to your head, nor failure to your heart -Lifco Dictionary

* భంగపాటుకు వెరవకుండా దిగజారిపోయినప్పుడల్లా తిరిగి సమస్యను ఎదుర్కొనడం ధీరుని లక్షణం. Our greatest glory is not in never falling but in rising every time we fall. -Oliver Goldsmith

* నిన్నటి ఓటమి/ భంగపాటు ఈ రోజు విజయం అవచ్చు. Yesterday's failure can become today's success.

* ఓటమి విజయానికి బాట/నాంది. Failure is a stepping stone to success.

* నేటి వైఫల్యం రేపటికి గుణపాఠం. -సూక్తులు-హితోక్తులు. 2

* చిక్కులే మనిషిని ముందుకు నడిపిస్తాయి. -Napoleon

* నిదానమే ప్రధానం. వేగం భంగపాటు. Wisely, and slow. They stumble that run fast. -Shakespeare

* భవిష్యత్తును గూర్చిన భయాలలోనే మనం నిమగ్నమై ఉంటే వర్తమానం మనకు అందించే అవకాశాలు చేజారిపోతాయి. If we get involved in fears about the future, we shall miss the chances that the present offers us. -Brahma Kumaris

## భక్తి *bhakti*, devotion

* ఎవరి ముఖము చూడగానే చూచినవారికి భగవంతుడు జ్ఞాపకము వచ్చునో, అతడే నిజమైన భక్తుడు. -శ్రీ మళయాళస్వామి

* చక్రిచింతలేని జన్మంబు జన్మమే తరళ సలిలబుద్బుదంబుగాక -పోతన

* భక్తితోడ గల్గు పట్టెడన్నమె చాలు -వేమన

## భయం fear

* భయం భేతాళం, అభయం ఆనందం.
Fear is a nightmare but faith is like a fine pillow.

* భయాన్ని గురించే భయపడాలి.
The only thing we have to fear is fear itself. -F.D. Roosevelt

* దైవభీతి ఉంటే జ్ఞానోదయం కలుగుతుంది.
The fear of the Lord is the beginning of knowledge. -Proverbs I.7

* విజ్ఞానం మరియు అవగాహన భయాన్ని పారద్రోలే మార్గాలు.
A simple way to remove fear is to seek knowledge and understanding.

## భాష language

* భాష, మాట దైవం ఇచ్చిన తొలి వరాలు.
Language, as well as the faculty of speech was the immediate gift ofGod. -Noah Webster

* భాష : మహనీయుల కార్యాలు, ప్రజల అవసరాలు, బంధాలు, వేడుకలు, సన్నిహితం/ప్రేమ, రుచులు, అభిరుచులు-వీటి నేపథ్యంలో దీర్ఘకాలంగా తరతరాల్లో వికసించిన పుష్పం.
Language... is something arising out of the work,needs, ties, joys, affections,tastes, of long generations of humanity.
-Walt Whitman, *Slang in America*

* దేశభాషలందు తెలుగు లెస్స.

* మాతృభాషా తృణీకారము మాతృదేవీ తిరస్కారము. -గాంధీజీ, భావన

## మంచితనం virtue

* ఇతరుల సంక్షేమం కోరుకో. Wish well for others.

* మంచిగా ఉంటే మనుగడలో సుఖం.
Righteousness is the root of happiness. -Chanakya

* Righteousness లో 'right' ఉన్నది; it indicates purity of heart and conduct.

* Virtue: The discovery of what is true and the practice of that which is good... -Voltaire

* నీకు కూడనిది ఇతరులకు పంచవద్దు.
Do not do to others what is disagreeable to yourself: that is virtue. -Mahabharata

* చెడుని దగ్గర చేరనీకు, మంచి చెయి.
Eschew/shun evil deeds and do good. -Buddha

* మంచి చెయి-ఇది కొంతమందిని ఆకర్షిస్తుంది. కొంతమందిని నిర్ఘాంతపడేట్లు చేస్తుంది.
Always do right-this will gratify some and astonish the rest.-Mark Twain

* మంచితనమే మనకు శ్రీరామరక్ష.

* కష్టపడి సంపాదించు కొనవలసింది కీర్తి. కష్టపడి నిలిపి ఉంచుకోవలసినది గౌరవం.
-సూక్తులు -హితోక్తులు. 2

* చేసిన చెడ్డపని తిరిగి చేయకుండా వుండటమే నిజమైన పశ్చాత్తాపం.

* ఇతరులలోని మంచి గ్రహించు, అది నేర్చుకో. Learn everything that is good from others. -Swami Vivekananda

* పంచిపెట్టిన కొద్దీ పెరిగేది మంచితనం ఒకటే.
Virtue grows as you extend good wishes to many more(people).

* What is the real good ?
Order, said the law court; Knowledge, said the school;
Truth, said the wise man; Pleasure, said the fool;
Love, said the maiden; Fame, said the leader/politician;
Equity, said the seer.

* ఒకప్పుడు దూషణ భూషణగా భావించాల్సివస్తుంది.
At times, you have to bless men when they revile you.

## మతం religion

* మనసుని అమలం చేసేది మతం, చేయనిది భూతం.
మంచి మనసు-మంచి ప్రవర్తనలే మతం. -శ్రీహరి రామనాథ్

* మతం మానవ గతికి మత్తుమందు. Religion is a dope.

* శ్రద్ధ మతమునకు మూలాధారము. అదిలేకున్న మతమే లేదు. -గాంధీజీ
'*Shraddha*' is the pivot of human religion/existence.

* హిందూమతంలో మానవుడు ఉత్తమ స్థితిని పొందుటకు మూడు మార్గాలు.
1.కర్మ 2. భక్తి 3. జ్ఞానము. -జటావల్లభుల పురుషోత్తం

* This is my simple religion: ...Our own brain is our temple, our own heart is our temple; the philosophy is kindness. -Dalai Lama

* క్రీస్తు, మహమ్మద్ మానవులుగా పుట్టి, దైవాన్ని చేరుకున్నారు. -ప్రాచీనుల మాట

* మహాత్మాగాంధి దైవాంశ సంభూతుడు.

* The Day of Judgement: చిత్రగుప్తుని చిట్టా

The records of all the deeds of individuals, communities, and mankind at large, will be there without the slightest error or omission - records of all human actions in the material world. The limbs, the ears, the eyes and all other parts of the human body will stand witness how they were used or abused in life. On the basis of this unimpeachable evidence and those complete records, the Supreme Sovereign of the Universe, Lord Almighty will decide each case with perfect Justice and pronounce the reward or penalty as the case may be.

Neither death nor coma will be able to relieve the pain and distress of the sufferer.

* మతం అంటే సిద్ధాంతాలు కావు, మనిషి మనుగడరీతి. The secret of religion lies not in theories but in practice. -Swami Vivekananda

* నిర్మల హృదయం, సత్యవాక్కు, నిష్కామకర్మ, విధినిర్వహణ- ఏ మతమైనా చెప్పేది యివే! -సుభాషితం-సూక్తులు-హితోక్తులు. 2

* For God-fearing men all religions are good and equal, only the followers of different religions quarrel against one another and thereby deny their respective religions.

* Religion is no test of nationality, but a personal matter between man and his God.

Hindus, Muslims, Parsis, Christians and others are equally the sons and daughters of India and have equal rights of citizenship.
-M.K.Gandhi. Father of the Nation, Bhavan's Journal, August 15, 2001

## The True Religious Life

Dr. S.RadhaKrishnan

The aim of life... heroism and happiness. Most of us admire self-control on the stage but shrink from it in life.

The spirit of Socrates when he drank death enthralls our imagination; he did not shrink from death to which his judges condemned him.

The crucifixion of Jesus touches our heart.

-Bhavan's Journal, August 15, 2001

## మనస్సు mind

* మనస్సు మర్కట పోకడ పోతుంది. -Dr. O.A. Sarma, *Medical Dictionary*

The mind ... ... ... can make a heaven of hell, a hell of heaven.
-Milton

* చేతిలోని కలం మనోగంటం. The pen is the tongue of the mind.
-Cervantes, *Don Quixote*

* మానవుని మనస్సు ఒక ఊట బావి. -జిడ్డు కృష్ణమూర్తి

* చేతులు కలిసిన చప్పట్లు, మనసులు కలసిన ముచ్చట్లు.

## మరణం death

* పుట్టుట గిట్టుట కొరకే. We begin to die as soon as we are borr and the end is linked to the begining. -Maniliu

* God's finger touched him, and he slept. -Tennyson, *In Memoriai*

* మరణం యమధర్మరాజు పిలుపు. Death is a visitation from God.

* శ్లో. జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మమృతస్య చ
తస్మాత్ అపరిహార్యేఅర్థే నత్వం శోచితుమర్హసి.

With noiseless tread death comes on man,
No plea, no prayer delivers him;
From midst of busy life's unfinished plan,
With sudden hand, it severs him;
And ready or not ready, -no delay,
Forth to his Judge's bar he must away ! -Schiller. *William Tell*

* పుట్టుక మనచేతిలో లేదు; కాన చావు మనం అర్థం చేసుకొని సరిగా(పేరుపొంది) చద్దాము. చనిపోయిన తర్వాతగూడా బ్రతికి ఉండువారు: మహాత్మాగాంధి, శంకరాచార్యులు, వగైరా.

* Death is hereditary; no doubt about it.

## ముక్తి *mukti*, liberation

* క్షమ, దయ, కరుణ, ఋజుప్రవర్తనము, నిత్యసంతృప్తి- ఇవే ముక్తికి సులభమార్గాలు.
-ఋషిప్రోక్తం. -సూక్తులు-హితోక్తులు. 2

## మూర్తిమత్వము personality

Personality is the integrated organisation of all the psychological, intellectual, emotional and physical characteristics of an individual, especially as they are presented to other people.

## మేధావి intellectual person

* అనేక విషయాలను కొద్ది మాటలలో చెప్పడం మేధావుల లక్షణం. -భావన
Brevity is the soul of speech.

## మోక్షం *moksha*, salvation

* మోహము విడుచుటయే మోక్షము. -అన్నమయ్య
* చికిత్సాశాస్త్రమున నాలుగు వ్యూహములున్నవి. రోగమననేమి? రోగహేతువేది? ఆరోగ్యమననేమి? ఆరోగ్యమునకు ఉపాయము అనగా చికిత్స ఏది? అట్లే వేదాంతశాస్త్రమున కూడ నాలుగు వ్యూహములు: సంసారమననేమి? సంసారహేతువేది? మోక్షమననేది? మోక్షోపాయమేది? అని. ఇది వ్యాసులవారి వివరణము. -నైష్కర్మ్యసిద్ధి, -భావన
* కామిగాక మోక్షకామిగాడు. -వేమన

## మోహం passion, concupiscence

* నారీ కుచభర, నాభి ప్రదేశమును జూచి మోహావేశమును పొందకుము. -శంకరాచార్య
* రెండు కాళ్ళసందున/మధ్య కామం దాగి ఉన్నది. Lust is in between the two legs.

## మౌనం silence

* ఒకప్పుడు వాగుడు కన్నా మౌనం మంచిది. At times, silence is golden. I regret often that I have spoken, never that I have been silent. -Syrus
* తర్కవాదములాడి దారి తప్పి మాటలాడుట కంటె మౌనంబు బహుమేలు... -వేమన
* మౌనం నిద్రలాంటిది. ఎందుకంటే అది బుద్ధిని వాడిపోనివ్వదు. -Bacon. -భావన
* మౌనం అర్ధాంగీకారం. Silence gives half consent.
* అలజడితో చల్లారదు అలజడి, మౌనమ్మొకటే దాని నణచునది. -గాంధీజీ,-భావన

## యౌవనం youth

* యౌవనంలో నేర్చుకుంటాం; వయసు ముదిరిన కొద్దీ నేర్చుకున్నది అర్థం చేసుకుంటాం. In youth we learn; in age we understand.-Marie Ebner-Eschenbach
* యౌవనము దోషములకెల్ల నాస్పదంబు. -శ్రీనాథుడు

## రాజకీయాలు politics, politicians

* రాజకీయాల్లో శాంతికి బాట శాంతిదూతలు వేస్తూనే ఉంటుంటారు. In politics, the road to peace is being laid often.

* Wars : The military does not start wars. Politicians start wars. -William Westmoreland

* Politics is a bed of ruses. -Graffiti

## లోకం రీతి/పోకడ ways of the world

* నీసాటివారికి, నీపైవారికి నీవంటే అసూయ. నీకంటే తక్కువ ఉన్నతి వారికి నీమీద ద్వేషం, ఈర్ష్య. జాగ్రత్త! -మురళీకృష్ణ

* స్త్రీలు కనుకొలకుల ద్వారా అపూర్వ సందేశాలు పలికిస్తారు. నయగారమే వారికి గల అద్భుత ఆయుధం. -సూక్తులు-హితోక్తులు. 2

* స్త్రీకి అనుమానం ఎక్కువ, పురుషునికి అధికారం ఎక్కువ. -పచ్చిగోళ్ళ సుధ

* పురుషుడు బాధను అపాత్రశిక్షగా భావించి ఓర్చుకుంటాడు, కాని స్త్రీకి పురిటి నొప్పులు సహజ అనుభవమే కదా!

* కొన్ని ఘట్టములలో ఏకాంతాన్ని పోలిన సహచరుడు మరియొకడు లేడు/ఉండడు.

* కాలంగతి, సముద్రపు పోటు ఎవ్వరూ ఊహించలేరు. Time and tide wait for no one.

* పలుకుల వల్ల పర్యవసానం పలుకబడి కావచ్చు, పతనం కావచ్చు.
One's development or decline depends on one's tongue.

* మానవ దుష్కార్యములకు "నా ఖర్మ" అనటం ఒక మబ్బు తెరలాంటిది.
"Destiny is the scapegoat which we make responsible for all our crimes and follies". -Davis

* సుదీర్ఘ పరిచయానికి శిక్ష నిర్లక్ష్యం. Familiarity breeds contempt.

* పార్లమెంటు కార్యకలాపాల్లో ఉద్రిక్తత తగ్గించడానికి ఉపాయం: వాయిదా. వాయిదావేస్తే ఏ ఘట్టానికైనా వేపు తగ్గుతుంది.
To quell a heated discussion on any issue in Parliament proceedings: Adjourn, to ameliorate the gravity of the situation.

* Human beings, who are almost unique in having the ability to learn from the experience of others, are also remarkable for their apparent disinclination to do so. -Henry Brooke Adams

* మూక ఆలోచించదు, చప్పట్లు కొడ్తుంది, అంతే! A crowd doesn't think, it cheers.

* పిరికిపంద పారిపోతాడు. A coward thinks with his legs.

* పోచికోలు కబుర్లు మంచివి కాక పోయినా చెప్పుకుంటూ ఉంటారు.
Gossip is what nobody claims to like, but what every one enjoys. -Graffiti

* నిన్ను కన్న వాళ్ళకన్నా నీవు కన్నవాళ్ళను ప్రేమించడం లోకం రీతి.
"To love the one you have given birth to" is more important than 'to love the one who gave birth to you'.

* భిన్నాభిప్రాయాలు ఉన్నా, ఐకమత్యంతో జీవిస్తుంటాం. We live in unity amidst diversity.

* క్షమాపణ అంటే సమాధానపడి సర్దుబాటు చేసుకొనటం. ఇది లేకపోతే విరోధిని ప్రేమించటం జరుగదు. Forgiveness means reconciliation. Without this, no man can love his enemies. -Martin Luther King

* సానుభూతికి ప్రతివాడు ఉబలాట పడుతాడు. తనకృషి గుర్తింపుకు పొగడ్త మరియు మెప్పు గీటు రాళ్ళు.
Every one is extremely susceptible to sympathy. Appreciation and approval are like wings to one's efforts. -V.K.Sarma

* గుర్తింపు దక్షతకు గీటు రాయి.
Recognition is the yardstick of one's achievement

* సంతాపసభ: పెదిమల కదలికేగాదు, హృదయవేదన వ్యక్తపరచాలి.
Let condolence be not lip-sympathy alone, but real heartache.

* మనస్సాక్షిగా మనీషి తన కర్తవ్యం నెరవేర్చితే, అదే తన కృషికి తనకు తాను ఇచ్చుకున్న పారితోషికం.
The pleasure a man of honour enjoys is the consciousness of having performed his duty, which is itself a reward he pays himself for all his pains. -modified from La Bruyere

* చదువు మనిషికి హుందాతనం ఇస్తుంది. సమావేశాల్లో పాల్గొనడం అతడ్ని కార్యసంసిద్ధుడుగా చేస్తుంది. రచనా కౌశలం అతనిని తీర్చిదిద్దుతుంది.
Reading maketh a full man; Conference a ready man; and Writing an exact man. -Bacon

* నీ కుమారుడు: చేప చేతికి ఇస్తే ఇవాళ తింటాడు; చేపలు పట్టడం నేర్పిస్తే జీవనబాట చూపించినట్లు. Give your son a fish, he'll eat today. Teach him fishing, he'll live happily.

* పేదరికం పెనుభూతం. Poverty is frightening.

* Way of the world: Often repeated dictum: "What the mind does not know, the eyes do not see", is quoted. -MPS Menon

* దృష్టిలో లేకపోతే దూరమయినట్లే. "Out of sight out of mind", is also quoted.

* ఒకరికి సహకరించడం అంటే బానిసగా అవ్వడం కాదు.
Being co-operative does not mean becoming a slave.

* సర్వత్రా/ఎల్లప్పుడు/ఎల్లవేళలా జయాన్నే కోరు, కాని పుత్రుల వద్ద(శిష్యుల వద్ద) పరాజయానికి బాధపడకు. Aim at success ever/always/at all times; but don't get upset for defeat at the hands of children(pupils).

* ప్రగతి బాట కొరకు ఉవ్విళ్లూరుతూ ఉంటాం, కాని భూతకాలం యొక్క విశిష్టత/జ్ఞాపకాలు మరచిపోలేం. There is no doubt we progress, but we still pine for the good old days.

* జ్ఞానమే బలం. Knowledge is Power.

* శలవు రోజంత సులువు రోజు మరొకటి లేదు. There is no easy day like a holiday.

* రసజ్ఞ పళ్ళు ఆవరించియున్న పంజరంలో నృత్యం చేస్తూనే ఉంటుంది, కాని వాటి వల్ల ఏ మాత్రం కొరకబడదు. The tongue dances in the mouth caged by the teeth, yet it does not get injured.

* లోకం రీతి : భీముడు: పెంపుడుకుక్క యొక్క యజమాని. రాముడు: రోడ్‌మీద ప్రక్కగా నిదానంగా నడుస్తున్న పాదచారి. భీముని యొక్క కుక్క రాముని కరుస్తుంది. రాముడు: ఏమయ్యా బాబూ, కుక్కను అదుపులో పెట్టుకోలేదు. పాదచారిని కరిస్తే అతనికి ఎంత ఇబ్బందో గ్రహించారా? భీముడు: నీవు కుక్కను జడిపించి ఉంటావు, అందుచేత కరిచింది. రాముడు: కాదు బాబూ నేను నా ఆలోచనలో నడుస్తూ పోతున్నాను. భీముడు: అయితే, నెమ్మదిగా నడుస్తుంటే 'దొంగ' అనుకుని నిన్ను కరచిఉంటుంది... ఇదీ వరుస.

* దెబ్బకు దెబ్బ. Tit for tat.

* ఈ ఊరికి ఆ వూరు ఎంతదూరమో ఆవూరికి ఈ ఊరు అంతదూరం.

* ఇస్తి వాయనం పుచ్చుకుంటి వాయనం.

* అపకారికి నపకారము: వంచనకు బదులు. Tit for tat.

* దొంగసంతకాలు పట్టుబడతాయి. Forgeries can always be detected.-John Fredman

* ప్రయాణ ప్రారంభంలో గమ్యస్థానం అగుపడదు; కాని గమ్యస్థానం చేరుకోవాలంటే ప్రయాణం మొదలుపెట్టాలి కదా! One's destination is not visible at the start; but one must start to reach the destination.

* Trouble is a tunnel through which we must pass and not consider it as a brick wall against which we have to break our own heads. -modified from G.B. Shaw

* ఆలస్యం తప్పు కన్నా ఆమోదకరం. Delay is preferable to error.-Thomas Jefferson

* మనిషి శీలసంపద అద్దంలో కనిపించదు. One's character is not visible in a mirror.

* విమర్శకులకు 'నింద' అనేది ఒక బాణము. Critics practice the fine art of depreciation.

* పొగడ్తకు పొంగిపోతే నిందకు కుంగిపోతావు. If you are elated by flattery, it is likely that you are depressed by adversity.

* గుంపు/జనసమూహం/మూక ఆలోచించదు. కాని చప్పట్లుకొడుతుంది.
A crowd doesn't think, but it cheers.

* నా సలహా తీసుకో నాకది అక్కరలేదు గాబట్టి Take my advice- I won't be using it.

* దేనినీ ఆశించకు! అప్పుడు నిరాశచెందవు.
Expect nothing! you'll never be disappointed.

* Say *Hello* to the wanted(people), say *Hell(o)* to the unwanted!

* పిల్లలందరూ సుఖంగా నిద్రపోతుంటే తల్లితండ్రులకు ముదం.
The joy of parenthood is what the parents experience when all the kids are in bed.

* నాకు వచ్చే జీతం బకాయిల జాబితా మాత్రమే.
My paycheck is just a receipt for deductions.

* మనతో ఏకీభవించేవాడే 'వివేకి' అని మన అంచనా.
A sensible person is any one who agrees with us.-Deccan Chronicle

* నిద్రపట్టని వానికి కల రావడం అనేది ఒక ఆశాకిరణం.
Insomniacs are always in search of a dream.-Deccan Chronicle

* రహస్యం అనేది ఏకాంతంలో ఒకడికి చెప్పినదే. A secret is something told to one person at a time. -Deccan Chronicle

* Self-interest speaks all sorts of tongues, and plays all sorts of roles. -Due de la Rochefoucauld

## వదంతి,పుకార్లు hearsay, rumour

* వదంతి నగ్నసత్యం/నిక్కం కాజాలదు. Hearsay cannot be gospel truth.

* పుకార్లు పురుషసృష్టి. Rumours are person-made.

* వదంతి ఎల్లప్పుడు తప్పుకాకపోవచ్చు. Rumour is not always wrong.-Tacitus

## వార్ధక్యం senility, old age

* Old age - senility

Unwanted baggage in the family - shunned and neglected by the family, he/she becomes a psychiatric doll.

All the world is a stage - last age/scene of all is second childhood and mere oblivion : Sans eyes, sans ears, sans teeth, sans taste, sans everything. William Shakespeare planned these lines based on grim reality. "The children feed us without any love and affection; ofcourse, that they show on their children". -from Lifco Dictionary

* Old are not considered any more useful. -Anon

* Help Age India slogan 'Give the aged a home in your heart.'

* రెండవ బాల్యమే సుమ్మీ ముదిమి -తిరుపతి వేంకటకవులు
Old age is second childhood.

* ప్రతిమనిషి నిండు నూరేళ్ళు బ్రతకాలని కోరుకుంటాడు. కాని ముసలితాన్ని మాత్రం ఏ వ్యక్తి కోరుకోడు. -Jonathan Swift, - భావన

* వయస్సు మీద పడుతున్న కొద్దీ జీవితసౌఖ్యం తగ్గిపోతుంది. -Goldsmith,-భావన

* వయసు పెరిగినంత మాత్రాన పెద్దతనం రాదు. ముసలితనం వస్తుంది. -Johnson

* Senility - Dr. O.A. Sarma, *Medical Dictionary, p 599*

## విజ్ఞానదీపికలు, rubies of wisdom

* గుమ్మడికాయల దొంగ ఎవరంటే బుజాలు తడిమి చూసుకున్నాడట.
The guilty think all talk is of themselves. -Chaucer

* It is only too easy to compel a sensitive human being to feel guilty about anything. -Morton Irving Seiden

* అభివృద్ధి ఉన్నప్పుడు మార్పులు తప్పవు/సహజం. అయితే మార్పుకి భయపడితే అభివృద్ధి ఎలా జరుగుతుంది?
When there is growth, changes are automatic/inevitable. If I fear change, how can there be growth?

* ఒక్కొక్కసారి చిరునవ్వు ఎడారిలో వానచినుకు వలె పనిచేస్తుంది.
Sometimes a smile can be like a drop of water in a desert.

* నిరాడంబరత్వం లేకుండా అందరి ప్రేమని పొందలేము.
Without simplicity, one cannot gain TRUE affection of all.

* It is not the size of the dog in the fight, it is the size of the fight in the dog, that matters. - Roosevelt

* దుష్ప్రవర్తనను సత్ప్రవర్తనతో సరిదిద్దడమే అన్నివిధాల శ్రేయస్కరం.
-J.Foster, -సూక్తులు-హితోక్తులు. 2

* దుర్జనులు తమ లోపాలను సమర్ధించుకుంటారు, సజ్జనులు విసర్జిస్తారు. -పురాణసూక్తి
Wise admit their mistakes, fools defend them.

* హక్కుకు పునాది కార్యనిర్వహణ. మనధర్మం మనం నెరవేరుస్తే హక్కులు మనపాలవుతాయి.
The true source of 'right' is duty. If we all discharge our duties, rights will not be far to seek. - Mahatma Gandhi

* ఇతరుల బలహీనతలను నా మనస్సులో ఉంచుకుంటే అవి త్వరలో నా బలహీనము కూడా అయిపోతాయి. If I keep the weaknesses of others in my mind, they soon become a part of me. - Brahma kumaris

* ఇతరుల కార్యకలాపాల గురించి పట్టించుకొనే దురభ్యాసం ఉన్నట్లయితే అది నీ పనులను పాడుచేస్తుంది. If you have the habit of minding other people's business, your own business will become bankrupt.-Brahma kumaris

* నొక్కి వక్కాణించు కాని కలహకారకుడు కావద్దు. Be assertive, not aggressive.

* శ్రద్ధలేనివాడు శుద్ధ శూన్యుడు సుమా! A person sans *'shraddha'* seldom succeeds.

* I don't wait for moods. You accomplish nothing if you do that. -Pearl Buck

* For the man sound in body and serene in mind there is no such thing as bad weather! Every sky has its beauty and storms which whip the blood but do make it pulse more vigorously. -George Gissing

* Make wisdom your provision for the journey from youth to old age. for it is more certain support than all other possessions. -Bias

* It is salutary to train oneself to be no more affected by censure than by praise. -W. Somerset Maugham

* Success in almost any field depends more on energy and drive than it does on intelligence. This explains why we have so many stupid leaders. -Sloan Wilson

* It is good to have an end to journey toward, but it is the journey that matters in the end. -Ursula K Le Guin

* History is the version of past events that people have decided to agree upon. -Napoleon

- Hereditary nobility is due to the presumption that we shall do well because our fathers have done well. -Joseph Joubert

- There is one great society alone on earth; the noble living and the noble dead. -William Wordsworth

- ఆడినమాట, వేసినబాణం, గడచిన కాలం, చేజారిన అవకాశం- ఇవి తిరిగి రావు.
  Four things come not back: the spoken word; the sped arrow; time past; the neglected opportunity.

- ప్రతి వస్తువుకు నిర్ణీతస్థానం ఉంటుంది, దాన్ని అక్కడే ఉంచాలి.
  Have a place for everything and keep the thing in that place.

- గతించిన కాల సింహావలోకనం ఉల్లాసభరితం. Think only of the past as its remembrance gives you pleasure. -Jane Austin

- Reason and calm judgement, the qualities belonging to a leader. -Tacitus

- విద్య: చిన్నవారికి సొగసు, వయోజనులకు కాలయాపన, బీదలకు భోగం, ధనవంతులకు ఆభరణం. Education is a controlling grace to the young, consolation to the old, wealth to the poor and ornament to the rich. -Diogenes Laertius

- అంతరాత్మ యొక్క శాసనం కన్నా మించినది ఏముంది?
  Where is there any law so clear to each man as that written in his heart? -Leo Tolstoy

- జీవితమంటే బాగోగుల కలయిక.
  Life is neither a good nor an evil; it is simply the place where good and evil exist. -Seneca

- It is true that liberty is precious - so precious that it must be rationed. -Nikolai Lenin

- గురువు గురుత్వాన్ని నిలబెట్టుకోవాలంటే సదా/ఎల్లప్పుడు జ్ఞానార్థిగా ఉండాలి- సదా విద్యార్థిగా సంచరించక పోయినట్లయితే మంచి టీచర్ కాజాలడు.

## Message to Teachers

A teacher to be effective should always be a learner - if he ceases to be a student, he ceases to be a good teacher. -Dr. S. Radhakrishnan

* ప్రకార్లు/వదంతులు ఉదారబుద్ధి కలిగియుండవు.
Rumours will rarely be broad-minded.

* SCHOOL :
S stands for sincerity (మనఃపూర్వక సద్భావము)
C stands for capacity (దక్షత)
H stands for honesty (నిజాయతి)
O stands for obedience (వినయ విధేయత)
O stands for orderliness (క్రమ రీతి)
L stands for learning (చదువు) -TK Yasodha as quoted in Lifco Dictionary

* స్కూల్లో గురువు తల్లి/తండ్రితో సమానము; ఇంట్లో తల్లి/తండ్రి గురువుతో సమానము.
In school, the teacher is the parent; at home, the parent is the teacher. -Delhi Public School

* ధర్మశీలత/ఋజుప్రవర్తన జాతి ఔన్నత్యం.
Righteousness exalteth a nation. - Old Testament

* వివేక వేత్తలు తప్పులను ఒప్పుకుంటారు, మూర్ఖులు సమర్థించుకుంటారు.
Wise men admit their mistakes; fools defend them.

* ప్రజలే వార్తావాహిని. News is people.

* గింజ పట్టిన కంకి ఒంగునట్లు జ్ఞానము కలిగిన వ్యక్తి నమ్రత కలిగిఉంటాడు.
–స్వామి సుందరచైతన్యానంద

* జ్ఞానం వలన అహంకారం పోతుంది. భక్తి వలన మమకారం నశిస్తుంది. –అవధూత స్వామి

* చీకటనే వస్తువే లేదు. జ్ఞానమనే దీపం లేకపోవుటే చీకటి. –మళయాళ స్వామి

* పరుగెత్తి పాలు త్రాగే కన్నా నిలుచుని నీళ్ళు తాగడం మేలు.
"Wait & watch" attitude preferable to "run & lose" attitude.

## విద్య education

* నెరవాది నిర్వచనం : విద్య : మీ సంతానానికి ప్రాపు (prop).
Deft definition : Education : a gift to ensure his future, for your child.

* విద్య అంటే వినయం. Education is character.

* విద్య నిగూఢ గుప్తమగు విత్తము రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు భోగకరి విద్యగురుండు విదేశబంధుడున్
విద్య విశిష్ట దైవతము విద్యకు సాటిధనంబు లేదిలన్
విద్య నృపాల పూజితము విద్య నెరుంగనివాడు మర్త్యుడే. -భర్తృహరి

* విద్య యొసగును వినయంబు వినయమునను బడయు పాత్రత పాత్రత వలన ధనము
ధనము వలనను ధర్మంబు దానివలన నైహికాముష్మిక సుఖంబులందు నరుడు.
-చిన్నయసూరి

* విద్య అనే ఈ సముద్రాన్ని తరచిన కొలదీ దీని వైశాల్యం మరీ మరీ ఎక్కువ అవుతుంది. -భావన

* సన్నుతంబగు విద్య చాలు నొక్కటియె. -గౌరన, -భావన

* Education is what survives after you have forgotten what you memorized. Education is what lasts after you have forgotten what you learned. -Graffiti, Deccan Chronicle

* విద్య విషయాలు తెలుసుకొనడానికే గాదు, నీతిగా బ్రతకటానికి.
Education is not only learning but character-building.

## విధి fate

* కాలం కలిసొస్తె విధి వింజామరలు వీస్తుంది.
We make our fortunes and we call them fate. -Disraeli

* విధి బలీయం. Fate is odd. Fate is forceful.

* విధి యొక్క హస్తాలతో కన్నీరు తుడవటం. Wiping tears with Fate's hands.

## వివాహం marriage, wedlock

* వివాహం: రెండు వివిధ శక్తుల సమ్మేళనం.
Marriage : an attempt at a peaceful coexistence of two different nervous systems.

* పెండ్లయిన జంటలు వివాహబంధంలో చిక్కుకున్నారు.
Married couples are wedlocked- Fevicol-fast attachment.

* నీవు ప్రేమించిన వారిని వివాహం చేసుకోకు. నిన్ను ప్రేమించిన వారిని వివాహం చేసుకో.

* సుఖంగా పెళ్ళిచేసుకో, పెళ్ళాం అనుకూలవతి అయిందా సుఖపడగలవు; కాదూ! వేదాంతివి అవుతావు.

* మెచ్చి మేనరికరంబు ఇచ్చేటి కంటె-మెడకోసి నూతిలో వేసితే మేలు-లేకుంటె గంగలో కలిపితే మేలు. -ప్రయాగ నరసింహశాస్త్రి సంకలితము -Voice against consanguinity

* వివాహం చేసుకోవడం కర్తవ్యం. అయితే రెండవ పెండ్లి చేసుకుంటే మాత్రం అది లాలసత. మూడో పెండ్లి అయితే ఉన్మాదం. -సామెత.-భావన

## వివేకి sensible person

* చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు.
It is easy to be wise after the event. -English proverb

* వివేకి విలువ అమూల్యం. The price of wisdom is above rubies.-JOB

* వివేకి జీవితంలో పండినవాడు. Wisdom is the gray hair unto men,... -Wisdom of Solomon

* వివేకి అయినవాడు మితభాషిగా ఉండాలి/ఉంటాడు.
A wise man is known for the things he does not say.

## విశ్వం universe

* ప్రపంచం భగవంతుని సొత్తు. The world is God's world, after all. - Kingsley

* ప్రపంచం జీవితచదరంగం, ప్రజలు పావులు.
All the world's a stage, and all the men and women merely players. - Shakespeare, *As You Like It*

* సర్వం ఖల్విదమ్ బ్రహ్మ. ఈ విశ్వమంతయు బ్రహ్మస్వరూపమే.

## వృద్ధి prosperity

* వృద్ధి, అభివృద్ధి. Prosperity, plenty

* సిరి కలిగితే కొందరు హర్షిస్తారు కాని పెక్కుమంది ఈర్ష్యతో శత్రువులవుతారు.
Prosperity makes some friends and many enemies. -Vauvenargues

* 1. Health Statistics 2. G D P Gross domestic product.
- indices of the prosperity of a Nation

## వైరాగ్యం renunciation

* వైరాగ్యం శృతి మించితే విరాగం అవుతుంది జాగ్రత్త!

* విరక్తుడు ఒక్క మాటలో అధైర్యపరచగలడు. - Emerson, -భావన

* కొండగుహల్లో, కారడవుల్లో వున్నంత మాత్రాన, కాషాయ వస్త్రాలు ధరించిన మాత్రాన ఆశాపాశబద్ధుదు యోగి కాలేదు. -శంకరాచార్య

* భోగములు గల్గినచో యోగంబు లేదు. యోగము కల్గిన చోటను భోగంబులు లేవు. -వెన్నెలకంటి సూరన

## వ్యసనాలు addictions, e.g. drinking, drugs

* సారాయి త్రాగుట సభకు యోగ్యతకాదు. -వేమన

* జూదమూ, వాదమూ వేదనను కల్గిస్తాయి. -అవ్వైయ్యార్

## వ్యాకులము melancholy

* వ్యాకుల చిత్తం మేకుల కుర్చీ.

* వ్యాకులము : దుఃఖకర ఘట్టము గురించి సంతసించుట.
Melancholy: feeling good about being sad.

## వ్యాధులు, వైద్యం diseases, treatment

* చికిత్సకుడు కేవలం చికిత్స చేస్తాడు. ప్రకృతి పూర్తిగా బాగుచేస్తుంది. - Aristotle

* మందిచ్చేది నేను, నయం చేసేది భగవంతుడే.
'I treat, He cures'. "I dressed him, God cured him".-Ambroise Pare

* బలహీనత అనే వ్యాధికి చికిత్స లేదు. Old age itself is an incurable disease.

* భోగలాలసతే ఒక నిజమైన వ్యాధి. "దుఃఖము, బాధ" దానికి సరిఅయిన చికిత్స. -గాంధీజీ, -భావన

## వ్యాయామం exercise

* వ్యాయామం స్వస్థతకు సోపానం. Think exercise as the essence of well-being.

* వ్యాయామం పేశీలకు కీళ్ళకు పోషకాహారం, జీవనాధారం.
Exercise is like food to muscles and joints.

* నీ గుండె కాయను వ్యాయామంతో మాలిమి చేసుకొనగలవు.
You can tame your heart with exercise.

* వ్యాయామం కాయానికి పోషణ. Exercise is food for the body.

* వ్యాయామం గుండెకు పోషణ. Exercise is food for the heart.

* శరీరానికి వ్యాయామం, మనస్సుకు వివేకం/ ఉల్లాసం– ఈ రెండూ అవసరమే.
Essential prerequisites in life : Exercise for the body, enlightenment for the psyche/mind.

* వ్యాయామం సమత్వాన్ని, సమానాధికారాన్ని, పటుత్వాన్ని మరియు 'లతను పోలిన నేవళాన్ని' పెంపొదింపజేసి, దినచర్యలో పాట్లను నివారిస్తుంది.
Exercise improves one's balance, coordination, strength and flexibility which are important in avoiding falls/injuries.

## శత్రువు enemy

* మనిషే మనిషికి దుర్భర శత్రువు. Man is his own worst enemy.-Cicero

* నీకు నీకంటె పెద్ద శత్రువు లేదు.
None but yourself who are your greatest foe. -Longfellow
(పొడుగాటి ఆయన)

* నీవు నీ యొక్క శత్రువు కొరకు రగిల్చిన మంటలు మూడు వంతులు నిన్నే కాల్చేస్తాయి.
–చైనా సామెత, –భావన

* మనోవికారములే నిజమైన శత్రువులని గ్రహించి వానితో నిత్యమూ పోరాటము సలుపవలయును. –గాంధీజీ, –భావన

## శరీరం body

* నీ శరీరమే నీ ప్రాణానికి నివాసం. Body is one's abode.

* ఆరోగ్యమైన శరీరం ఆత్మకు విడిది; అనారోగ్య శరీరం కారాగారం.
A healthy body is a guest - chamber for the soul; a sick body is a prison. - Bacon, *The Advancement of Learning*

* ఈ శరీరం విస్తరి వంటిది. భోజనానంతరం విస్తరిని జాగ్రత్త చేసుకుంటామా! శరీరమూ అంతే. -శ్రీ రమణ మహర్షి

* శ్లో॥ శరీరే జర్ఝరీభూతే వ్యాధిగ్రస్తే కళేబరే
ఔషధీ జాహ్నవీతోయం వైద్యో నారాయణో హరిః

## శాంతి peace

* పోరు మంచి కాదు భూమి నెక్కడను. - శ్రీనాథుడు

* దాంతునకైన వేదాంతునకైన శాంతములేక సౌఖ్యములేదు. - త్యాగరాజు

* శాంతి అంటే ఏమిటి? రెండు యుద్ధాల మధ్య వ్యవధి. -Bernard Shaw

* అందరూ యోధులే జీవిత సమరంలో-
కొందరు అగ్రసరులు కొందరు అనుచరులు. - భావన

* శాంతి కావాలనుకుంటే, ప్రభుత్వాలు గుండుసూదులు గుచ్చబడే సమయంలోనే మేలుకుంటే (చర్యతీసుకుంటే) తర్వాత తుపాకి తూట్లు తప్పించవచ్చు. If they want peace, nations should avoid the pin-pricks that precede cannon -shots. - Napoleon
ఇది ప్రభుత్వాలకే గాదు ఇళ్ళల్లో కూడా వర్తిస్తుంది.

* మంచితనం మరియు శాంతి తోటి ముచ్చట్లు.
Righteousness and peace have kissed each other. - Psalms

* యుద్ధసన్నాహమే శాంతి నెలకొల్పడానికి నాంది (గమనించండి యుద్ధం చేయడం అనలేదు). To be prepared for war is one of the most effectual means of preserving peace. -Washington

* ఓం శాంతిః శాంతిః శాంతిః Peace be unto you.

## శాస్త్రం science

* కళ నేను; శాస్త్రం మనం. Art is I; science is we. - Claude Bernard

* శాస్త్రం క్రోడీకరించిన జ్ఞానం.
Science is organised knowledge. -Spencer, *Education*

* శాస్త్రం మరియు కళకు 'జాతి విభేదాలు' అనే అడ్డుగోడలు లేవు.
Before science and art vanish the barriers of nationality. - Goethe

* Science is dynamic, not static; it is necessary to modify and change one's ideas as science advances.

* "It is now widely acknowledged and accepted that amongst the factors of development, mastery of Science and Technology is perhaps the most important. This has become all the more imminent with the global shift towards a knowledge-based society and economy".

## శ్రద్ధ *shraddha*

* శ్రద్ధ లేని బ్రతుకు వ్యర్థం, శూన్యం, దుర్భరం.
Life without *shraddha* is not exemplary.

* శ్రద్ధావాన్ లభతే జ్ఞానం. శ్రద్ధ ఉంటేనే జ్ఞానం లభిస్తుంది. -భగవద్గీత

## సంఘం, సమాజం society

* సంఘమందు పుట్టి, సంఘమందు పెరుగు సంఘజీవి కాడె సభ్యనరుడు?
సంఘవృద్ధి లేక స్వాభివృద్ధియు లేదు. -నార్ల వెంకటేశ్వరరావు

* చేతిలో డబ్బున్నవాడిని, శరీరములో బలమున్నవాడిని సంఘం ఏమీ చేయలేదు. -భావన

* నరుని గుండె నిబ్బరమును పరీక్షించు గీటురాయి
మంచుకొండ అంచుకాదు మానవ సంఘమ్మోయి - గాంధీజీ, -భావన

* సమాజము మనలను తయారు చేయదు. మనమే సమాజమును నిర్మింతుము.
- గాంధీజీ, -భావన

## సంతోషం happiness

* జీవితంలో "నావాడు" అని అనిపించుకోవడం పరమ సంతోషం.
Supreme happiness in life is the conviction that we are loved.
-Victor Hugo

* When one door of happiness closes, another opens; but often we look so long at the closed door that we do not see the one which has opened for us. -Helen keller

* నిజమైన సంతోషంకొరకు బయట ఎక్కడా వెదుకాడకు. అది నీ అంతరాత్మలోనే వుంటుంది. - Seneca, - భావన

* The Constitution only gives people the right to pursue happiness. You have to catch it yourself. -Ben Franklin

* సంతోషమే సగం బలం. –సామెత
Happiness is half strength. Happiness is semistrength.

* సుఖానికి బాట వేయబడుతూనే ఉంటుంది.
The road to happiness is always under constuction.

* అన్ని పరిస్థితులలోనూ సమత్వస్థితిని కలిగి యుండటమే సంతోషానికి సోపానం.
To have a balance of mind in all situations is the key to happiness.

* సంతానం నిద్ర సుఖమనుభవిస్తుంటే తల్లికి ముదం.
The joy of motherhood is what a woman experiences when all the kids are in bed.

* ఒరులను సుఖపెట్టేవాడే తన్ను సుఖపెట్టుకునేవాడు. 'అన్నదాత సుఖీభవ' అన్నప్పుడు అన్నం తిన్నవాడు, అన్నం పెట్టినవాడూ– ఇద్దరూ సంతోషిస్తారు.
The most happy is he who most promotes the happiness of others. -Zarathushtra

* Happiness is not a destination. It is a method of life.-Burton Hills

* Some cause happiness wherever thay go; others whenever they go. - Oscar Wilde

* మనపని నెరవేర్చడంలో సుఖమున్నది; కృషి 'భేష్' గా చేస్తే అదే ఉల్లాసం/ 'శభాష్'.
We enjoy ourselves only in our work, our doing; and our best doing is our enjoyment. -Jacobi

## సంప్రదాయం tradition

* సంప్రదాయం నిలిచే ఉంటుంది హమేషా, మూఢాచారాలు మారుతూ ఉంటాయి నిజం ; కాని, సంప్రదాయం తాత ముత్తాతల నాటి ధనం. –శ్రీశ్రీ

* సత్సంప్రదాయాలు కావడి కుండలు. Noble traditions are life's assets.

## సంభాషణ conversation

* కోకిలమ్మ చేసికొన్న పుణ్యం బేమి! కాకి చేసుకొన్న కర్మ మేమి;
మధుర భాషణమున మర్యాద ప్రాప్తించు -"కరుణశ్రీ"

## సంస్కారము, సంస్కరణ refinement, polished behaviour

* " సరియైనది, శుభప్రదమైనది" చేయుటలో సుఖము,శాంతి లభించును.
-modified from-భావన

* సంస్కారము లేని నడవడి / ప్రవర్తన వాసన లేని పూవు లాంటిది.
Life without refinement is just like a flower without fragrance.

## సత్యం truth అసత్యం untruth

* సత్యమేవ జయతే. Truth alone wins. -లోకవిదితము

* సత్యమహాసౌధానికి లెక్కలేని తలుపులు, తట్టిన వారందరికీ స్వాగతాల పిలుపులు.
-quoted in భావన

* నిజము బలికెదు నరులకు విజయము గలదెందు. -వేమన

* సత్యం వల్లనే భూమి స్థిరంగా వుంది. సత్యం వల్లనే సూర్యుడు తపిస్తున్నాడు.
సత్యం వల్లనే గాలివీస్తోంది. సత్యంవల్లనే జగత్తంతా నిలిచివుంది. -చాణక్యుడు, -భావన

* అసత్యం చెప్పటం పిరికితనానికి చిహ్నం. Speaking a lie is cowardice.

* ఏ కం సత్ విప్రా బహుధా వదన్తి
Reality is One; the Wise speak of it in many ways.(RIK VEDA)

* నేను సదా సత్యానికి దూరంగా ఉంటున్నానంటే అసత్య సాంగత్యం యొక్క ఆనందాన్ని
అనుభవిస్తున్నట్లే / పొందుతున్నట్లే. -Brahma Kumaris

* నీడగడియారం, గోడగడియారం, రిస్టువాచి కాలప్రవాహసత్యాలు.
Sundial and clock / watch tell the truth.

* నిరాడంబరత సత్యానికి చేరువగా ఉంటుంది.

Smiplicity నిరాడంబరత : Simplicity is nearer TRUTH.

* "సత్యమునే పలుకవలెను, ప్రియముగనే పలుకవలెను" - కాని సత్యమని చెప్పి
అప్రియమును పలుకకూడదు. -ఆర్యోక్తి

* సత్యం బలం చేకూర్చేది. Truth is strengthening.
* సత్యం శుద్ధం. Truth is purity.
* సత్యం అనేది సర్వత్ర విస్తరించిన జ్ఞానం. Truth is all pervading knowledge.
* సత్యం వెలుగుబాట. Truth will be enlightening.
* సత్యం ఉత్సాహభరితం. Truth must be invigorating. -స్వామి వివేకానంద
* సత్య స్వరూపః సర్వేశ్వరః Truth is God. -మహాత్మాగాంధి
* అపోహలు సత్యానికి చెదళ్ళులాంటివి. Assumptions are like termites to truth.

## సలహా advice

* మంచి/సత్ సలహా వెల అమూల్యం. Good counsel has no price.-Mazzini
* No one wants advice - only corroboration. -John Steinbeck
* All of us, at certain moments of our lives, need to take advice and to receive help from other people. -Alexis Carrel
* Advice is like snow - the softer it falls, the longer it dwells upon, and the deeper in sinks into the mind. -Samuel Taylor Coleridge
* స్నేహితం వర్ధిల్లుతూ ఉండాలంటే నిత్యం/ఎల్లప్పుడూ సలహాలు ఇస్తూ ఉండకూడదు. If you want to keep your friends, you should not be continuously giving them advice. -Anthony Eden

## సహనం tolerance

* 'సహనం' అనేది జీవితచక్రాల యొక్క అరిగిపోవుటను అరికట్టే భేషైన మాలిష్ తైలం లాంటిది. Tolerance is a marvellous lubricating oil which helps the smooth revolution of the wheels of life. - Swami Sivananda
* సహనం సద్గుణం, అసహనం దుర్గుణం. Tolerance is a virtue, intolerance a vice.
* ధర్త్రిమాతకు ఉన్న సహనం ఉండాలి మీకు. You must be all-forbearing like mother Earth. -Swami Vivekananda
* సహనమే సంస్కృతి. Tolerance is culture. - డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్

* సహనం ఉత్కృష్ట సంస్కారం Tolerance is a sovereign virtue.

## సాధన practice

* సాధన వలన సమకూరు కార్యములు ఇలలోన.
* ఆదర్శం వేరు ఆచరణ వేరు. Theory is different from practice.
* బోధించుటకంటే అనుచరణ మేలు. Practice is better than precept.
* సాధన మనిషిని సరిదిద్ది తీర్చిదిద్దుతుంది. తర్ఫీదు చేస్తుంది.
Practice makes a man perfect.

## సామెతలు proverbs

* ఉగాది పచ్చడి
Sour, sweet, bitter, pungent-all must be tasted. -Chinese Proverb
* Whoever gossips to you will gossip about you.-Spanish Proverb
* నిపుణుడైన వడ్రంగి తక్కువ చితుకులను మిగులుస్తాడు.
The best carpenters make the fewest chips. -German Proverb
* ఊరందరిదీ ఒక దారయితే ఉలిపిరికట్టె దొకదారి. - సామెత
* బావిలో నీరు ఎండిపోయినప్పుడే నీటి విలువ తెలుస్తుంది.
We never know the worth of water till the well is dry.
- English Proverb
* కూరిమి గల పలుకు బహుకాలం ఉంటుంది.
"One kind word can warm three winter months". -Japanese Proverb
* ఇంట్లో శాంతం కావాలనుకుంటే ఇల్లాలి పోరు ఉండకూడదు.
If you want peace in the house, do what your wife wants.
-African Proverb

Indecision is like a stepchild : if he does not wash his hands he is called dirty; if he does, he is wasting water. - African Proverb

* కూచిపూడిలో కుక్క మొరిగినా సంగీతమే. - ఒక సామెత

* గంగలో మునిగినా కాకి హంస అవుతుందా? -సామెత

* నా దగ్గర ధనం ఉన్నప్పుడు అందరు 'అన్నా' అని పిలిచేవారు.
When I had money everyone called me 'brother'.- Polish Proverb

## సుఖం pleasure

* వేపపువ్వు వేస్తేనే ఉగాది పచ్చడికి రుచి.

* కాస్త 'వగరు' తగిలితేనే రసజ్ఞకు రంజు.

* చిరునొప్పి చిద్విలాసానికి అడ్డుకాదు, ఉత్సాహప్రేరేపకం కూడా.
There is no pleasure without a tincture of bitterness.-Hafiz
"మీఠా సా దర్ద్" అని ఉర్దూలో అంటారు.

* సుఖరోగం : అంటే మనిషి ఉల్లాసం వినోదంలో అసభ్య / నీచ / లైంగిక ప్రవర్తనలో గురి అయే రోగం, ఉదా॥ ఫిరంగి రోగం (syphilis), గనేరియా (gonorrhoea)

## సూక్తులు sayings

* సకాలంలో తగిన చర్య తీసుకుంటే దాని ఫలితం కాలాల పాటు పనికి వస్తుంది.- సూక్తులు-హితోక్తులు-2
A stitch in time saves nine.

* Chinese Proverb : There is nothing like a little land well-tilled; a little house well filled; and a little wife well-willed.

* వానాలు కురవాలి వరిచేలు పండాలి
మా నాన్న తేవాలి మా అమ్మ వండాలి మా పొట్ట నిండాలి.
Littile drops of water Little grains of sand
Makes the mighty ocean and the pleasant land.
Child is the father of man. - William Wordsworth

* Nature is a perpetual source of joy and solace to the human heart.

* భాష ఔన్నత్యం పద్యం. Literature of any language is adorned by its poetry.

* అందమె ఆనందం. A thing of beauty is a joy forever.

* కష్టంలో గట్టెక్కడానికి ఆశ అనే పాశం ఉంటూనే ఉంటుంది.

* Every cloud has a silver lining.
* నిరాశలో నిస్పృహ చెందవద్దు-ఏదో ఒక ఆసరా దొరుకుతుంది. గుడ్డిలో మెల్ల?
* దుర్బలులకు గూడా ఉపాయం ఒక పెన్నిధి.
* ప్రతి కష్టంలో చిన్న సుఖం దాగి ఉన్నది.
* అవకాశాన్ని అందుకో-చేయి జారనివ్వవద్దు. Seize the opportunity.
* తెలిసిన మంది ఎక్కువైతే తగిన హితం కలిగినట్లే. Aquintance is itself a boon.
  The more hearts you reach, the more happiness you get.
* తెలిసిన వాళ్ళు ఎక్కువైనా ఇంకా తెలుసుకొనవలసిన వాళ్ళు ఉన్నారని మరిచిపోవద్దు.
  Though the ocean is ever full, still it awaits eagerly for water to flow into it.
* వసుధైక కుటుంబం. All humankind is one family.

  సర్వేజనాః సుఖినోభవన్తు లోకాసమస్తాః సుఖినోభవన్తు
* 1. Every thing big starts (with) little.
  2. You are a solution to somebody else's problem.
  3. A productive life is not achieved in a day.
  4. Faith walks in when deceit/enmity walks out.
  5. You are created for accomplishment. 1-5, -Mike Murdock
* భంగపాటు ప్రాణాంతకం కాదు. Failure is not fatal.
* జ్ఞానమే బలం. Knowledge is power.
* ఎక్కేముందు పారాడు. Try to crawl before climbing.
* 1. He who masters his time, masters his life.
  2. Utilize the strength of others. 1-2,-Mike Murdock
* నిదానమే ప్రధానం. Slow and steady wins the race.

  Even people of average ability can succeed by persistent effort.
* ప్రతికూలం/భంగపాటు కూడా ఒక ఆశానుభవమే.
  Sweet are the uses of Adversity.-William Shakespeare in "As You Like It"
  One need not be dejected of difficult days.

* సకాల సేవ అనుచితం. A stitch in time saves nine.
  Much trouble can be avoided by timely action.
* దూకేముందు పరికించు. Look before you leap.
* ఖడ్గం కన్నా కలం మిన్న. Pen is mighter than sword.
* మృతజీవి కలకాలం ఉంటాడు. Writings of writer live long.
* ఆజ్ఞకన్నా ఆచరణ మిన్న. Example is better than precept.
* స్థానబలిమితో ప్రసిద్ధికెక్కు. Be a Roman in Rome.
* దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకో. Make hay while the sun shines.
* కదలిక ఉంటే పాచి పట్టదు. A rolling stone gathers no moss (పాచి).
* భంగపాటు జయానికి సోపానం. Failures are stepping stones to success.
* ఆరోగ్యమే మహాభాగ్యం. Health is Wealth.
* ఆవశ్యకత నూతన కల్పనకు దారి తీస్తుంది. Necessity is the mother of invention
* కార్యదీక్ష ఉంటే మార్గం లభిస్తుంది. Where there is a will, there is a way.
* మెరిసేదంతా బంగారం కాదు. All that glitters is not gold.
* అన్ని పిల్లికూత శబ్దాలు ఉబ్బసం వలన కావు. All that wheezes is not asthma.
* కష్టే ఫలీ No pains, no gains; No rains, no grains.
* భిన్నత్వం జీవిత రంజు. Variety is the spice of life.
* దుప్పి దౌడు/దూకుడు గుర్రం పరుగు కన్నా వేగం. A deer runs faster than a horse.
* పెరుగుట విరుగుట కొరకే. Every tide has its ebb.
* కాకులను కొట్టి గ్రద్దలకు వేయకు. Do not rob Peter to pay Paul.
* చేతికి అందినది నోటికి అందదు. Many a slip between the cup and the lip.
* కంచే చేను మేయరాదు. The law-maker should not be a law-breaker.

* సన్మార్గం : నిష్పక్షపాతమైన న్యాయాధిపతి యొక్క కటిక మధ్యస్థతీర్పు.

* ఆవశ్యకత మేధకు ముల్లులాంటిది. Necessity is the mother of invention.

* మూర్ఖుడు ఎన్నడూ సంతృప్తి చెందడు. విజ్ఞుడు సంతృప్తిలోనే సంపద ఉందని గ్రహిస్తాడు. The fool is never satisfied while the wiseman finds wealth in contentment.

* నీవు సదా హర్షితంగా ఉండాలంటే స్వయం లోని మరియు ఇతరులలోని విశేషతలను గుర్తించి అభినందించు. To remain cheerful, congratulate the self and congratulate others on their speciality.

* నీ శక్తి సామర్థ్యాలను పెంపు చేసుకొనడానికి ఎక్కువ కాలాన్ని వెచ్చించు; ఇతరులను విమర్శించే సమయం అప్పుడు నీకు ఉండదు. Devote/Give a lot of time to improve yourself, then there is no time to criticise others. -Brahma Kumaris

* నిత్య దుఃఖమయమైన ఈ ప్రపంచంలో మనలను సుసంపన్నులుగా చేసేది ధనమా లేక ఆనందమా? In this world of constant sorrow, what brings greater wealth- money or happiness? -Brahma Kumaris

* సత్యశీలి ఎప్పుడూ తేలికగా, ఎలాంటి ఉద్రిక్తత లేకుండా ఉంటాడు.
The one who is honest and has a true heart will always feel light and tension-free. -Brahma Kumaris

* ఒక అవకాశం చేజారిపోతే కళ్ళనీళ్ళు పెట్టుకోకు. మరొక అవకాశం చేజారిపోకుండా జాగ్రత్త పడు. If you miss an opportunity do not cloud your eyes with tears. Keep your vision clear so that you'll not miss the next one. -Brahma Kumaris

* తల్లితండ్రుల నడవడి పిల్లలకు విద్యాబోధన వంటిదని మరిచిపోరాదు.
Remember! the conduct of the parents is an education to the children.

* అవసరానికి డబ్బు సంపాదించుకోవడం ఎవరికైనా మంచిదే కానీ ధనార్జనపై ఉండే అత్యాసయే చెడ్డది. It is good for a person to earn money for his needs. It is the hunger for wealth that is bad. -Brahma Kumaris

* నిన్ను సరిగా అర్థం చేసుకోలేక ప్రజలు నీకు అండగా నిలువక పోయినప్పుడు. దేవుడు నీకు తోడుగా ఉంటాడు. When people cannot stand by you because they do not understand you, God will stand by you. -Brahma Kumaris

* ప్రతిధ్వని ఎప్పుడూ ధ్వనిని ఎక్కిరిస్తూ ఉంటుంది. -టాగూర్,-సూక్తులు-హితోక్తులు-2

* ప్రేమ దోషములన్నిటినీ కప్పివేయును. Love sealeth all sins. -సామెత

* పురుషుడు అంటే 'పురం'లో నివసించేవాడని అర్థం. 'పురం' అంటే శరీరం.
-సంస్కృత సూక్తి,-సూక్తులు-హితోక్తులు-2

* మార్పుకు తల ఒగ్గనివాడు పరమ జ్ఞాని లేదా పరమమూఢుడు అయి ఉండాలి.
Only the wisest and stupidest of men never change.

* విభేదాలకు పరిష్కారం లభించనప్పుడు భిన్నత్వ భావాలకు గౌరవం ఇవ్వాలి.
If we cannot end our differences, we can make the situation safe for diversity.

* పెద్దమనుషులు ఏది న్యాయమో చూస్తారు. అల్పులు ఏది లాభమో అని ఆలోచిస్తారు.
-Confucius-సూక్తులు-హితోక్తులు-2

* అనుభవమే దొడ్డగురువు. Experience is the best teacher.

* తృప్తికి మించిన విలువైన వస్తువు మరొకటి లేదు. - సర్వగ్రంథసారం

* 1. Two forces are vital to happiness : Your relationships and your achievements.
2. Successful people are simply problem solvers.
3. Road to success : Absorb the wisdom of great people.
4. Do not build mental monsters of fear and worry.
5. Life is marathon, not a 50-yard dash! 1-5, -Mike Murdock

* దుఃఖం నుంచే సుఖానుభవం, కన్నీటి నుంచే చిరునవ్వు, ఉద్భవిస్తాయి. - మధుసూదన సరస్వతి

* "Manners maketh Man"

* A good man is God's noblest creation.

* వృక్షం విలువ దాని పండ్ల మీద ఆధారపడి ఉంటుంది. A tree is judjed by its fruits.

* "As gold is tried in fire, so the heart is tried by pain".

* A gentleman is a *gentle* man. Gentlemanliness springs from the heart.

* Good manners consist of consideration for the feeling of others.

* "The virtue of prosperity is temperance; the virtue of adversity is fortitude". -Bacon

* 1. అర్థించే వారిది పై చేయి కాజాలదు. 2. అర్థించేవారు ఏరుకొనే / కోరుకొనేవారు కాదు. Beggars are not choosers.

* తప్పు అని ఒప్పుకునే అంతవరకూ ఏ వ్యవహారం అపజయం అనిపించదు. Defeat never comes to any man till he admits it. -Joseph Daniels

* ఇతరుల తప్పులను సహించడం విశేషమే అయినా, ఆ తప్పులను క్షమించి మరిచిపోగలగడం ఇంకా విశేషమైనది. To tolerate someone else's mistake is one thing, but to forgive & forget is even greater. -Brahma Kumaris

* సత్ప్రవర్తనకు స్పందన: కొంతమంది 'భేష్' అంటారు, కొంతమంది నిర్ఘాంతపోతారు. Always do right, this will gratify some and astonish the rest. -Mark Twain

* Man has not a single right which is the product of anything but might. -Mark Twain

* The Law isn't justice. It's a very imperfect mechanism. If you press exactly the right buttons and are also lucky, justice may show up in the answer. -Raymond Chandler

* We have enough religion to make us hate, but not enough to make us love one another. -Jonathan Swift

* చెప్పింది చెయి. Let deeds match words.

* అగ్గి లేనిదే పొగ రాదు. There is no smoke without fire.

* మనస్సులో మేఘాలు నిండి ఉంటే కళ్ళ ద్వారా వర్షం కురుస్తుంది.

* మనసు కలవరంగా ఉంటే కలత చెందుతాం.

* మనసులో మబ్బు ఆవరించి ఉంటే కంట తడి తప్పదు.
If clouds remain in the mind, water will fall from the eyes.
-Brahma Kumaris

* When choosing between two evils, I always like to try the one I've never tried before. -Mae West

* Criticism is prejudice made plausible. - Henry Louis Mencken

* క్రోధావేశాలలోకి వచ్చినప్పుడు మనం నిగ్రహాన్నే కాదు, మరి ఎన్నో శక్తులను నష్టపోతాం.
When you get angry, you lose more than your temper.
-Brahma Kumaris

* A mind that is in the state of perpetual worship is never overshadowed by the dark clouds of sorrow. - Rig Veda

* In theory, there is no difference between theory and practice. But, in practice, there is.

* If has become appallingly obvious that our technology has exceeded our humanity. -Albert Einstein

* ఇతరుల బలహీనతలను మనస్సులో ఉంచుకుంటే అవి త్వరలోనే నా బలహీనతలు కూడా అయిపోతాయి. If I keep the weaknesses of others in my mind, they soon form a part of me.

* యుక్తి అవసరం అయిన చోట శక్తికి అంతగా పని ఉండదు.
Where wisdom is called for, force is of little use. -Brahma Kumaris

* ప్రాణాయామం ప్రాణనియమం. It is said that lung power could be measured not by the breaths we take, but by the breath we hold.

* హృదయనిలయమే ఇల్లు. Home is where the heart is.

* Many things can be preserved in alcohol, but not prestige.

* There are three sides to every argument-your side, his side and the right side.

* A pessimist sees the difficulty in every opportunity; an optimist sees the opportunity in every difficulty. -Winston Churchill

* Happiness is good health and a bad memory. -Ingrid Bergman

* భంగపాటు మరింత బలం చేకూర్చాలి.
Failure should make one stronger. -Richard Nixon

* "It takes two to speak the truth-one to speak, and another to hear". -Thoreau

* "I am indebted to my father for living, but to my teacher for living well". -Alexander, The Great

* "A good scare is worth more to a person than good advice".-Davis

* 1. A productive life is not an accident.
2. Yesterday's failure can become today's success.
3. The most powerful force in the world is the tongue.
4. Resist impatience. 5. Absorb the wisdom of great people.
6. You have two ears but only one tongue. Hence listen more, speak less.
7. Opposition gives birth to opportunity. (Thought stimulation)
8. Flurry, hurry, curry, worry make you less merry & sorry.
9. Today is the tomorrow you talked about yesterday.
10. What you make happen for others, God will make happen for you.
11. You'll only be remembered for two things : the problems you solve and the ones you create.
12. You don't drown by falling in the water; you drown by staying there. 1-12, -Mike Murdock

* బోధించుట కంటే అనుచరణ మేలు.
In every sphere, " example is better than precept".
అనుచరణ బోధన

* రెంటికి చెడ్డ రేవడి. "He who hunts two hares, loses both". -Proverb

* "Jack of all trades nd master of none".
* "Slow and steady wins the race".
* Only fools and fanatics believe that they cannot make a mistake. -Froude
* నీ సరివారలలో ఉత్తముడుగా నుండుము. ( సమానానా ముత్తమ శ్లోకోఽస్తు)
  - వేదాశీస్సు,-సూక్తులు-హితోక్తులు-2
* The doors we open and close each day decide the lives we live. -Flora Whittemore
* Happiness is a choice that requires effort at times. -Anon
* Any change, even a change for the better, is always accompanied by drawbacks and discomforts. -Arnold Bennett
* A dwarf standing on the shoulders of a giant may see farther than a giant himself. -Robert Burton

సూక్తిముక్తావళీ సూక్తులు

* అతి సర్వత్ర వర్జయేత్ - మితి హాయి, అతి హాని.
  Moderation in every walk of life must be the motto; abhor excesses.
* అనుత్సేకః ఖలు విక్రమాలంకారః - గర్వం లేకపోతేనే పరాక్రమానికి అలంకారం.
* ఆన్నేన క్షణికాప్రీతిః యావజ్జీవం చ విద్యయా - అన్నం (ఆహారం) వలన తాత్కాలికమైన ప్రీతి, విద్య వలన శాశ్వతానందము.
* అలసస్య కుతో విద్యా? - సోమరికి చదువు వస్తుందా? Laziness is heinous.
* అల్ప విద్యో మహాగర్వీ - అల్ప విద్యావంతునకు గర్వమధికము.
* అస్థిరే ధన యౌవనే - ధనము, యౌవనము: ఈ రెండూ అస్థిరమే.
* ఆచార్య దేవోభవ - గురువు దైవ స్వరూపుడు.
* ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ - ఆరోగ్యాన్ని సూర్యుని నుండి కోరుకోవాలి. సూర్యరశ్మి సోకితే శరీరానికి బలం సమకూరుతుంది. సూర్య నమస్కారాలు శరీర పటుత్వానికి తోడ్పడుతవి. Lord Sun, a benefactor.

* ఏకస్తపో ద్విరధ్యాయీ త్రిభిర్గీతం చతుఃపథమ్

| ఒంటరిగాతపస్సు | ఇద్దరుకలసి చదవాలి | ముగ్గురు కలిసి గానం చేయాలి | నలుగురు కలిసి ప్రయాణం చేయాలి |
|---|---|---|---|
| Meditate in solo | study in duet | sing in trio | travel in company |

* కః సూనుః వినయం వినా? - వినయం లేని పుత్రుడు వ్యర్థుడు.

* కష్టే ఫలీ - శ్రమ వలనే ఫలితం.

* ధర్మో రక్షతి రక్షితః - ధర్మమే మానవులను రక్షిస్తుంది.

* దేహో దేవాలయః ప్రోక్తో - దేహం దేవాలయం అని చెప్పబడుతున్నది.

* న ఖలు వయస్తేజసో హేతుః- తేజస్సుకు వయస్సు ఆటంకం/అడ్డు కాదు. Add life to years; not merely years to life.

* న చ వ్యాధి సమో రిపుః - రోగంతో సమానమైన శత్రువు లేదు.

* న చ విద్యా సమో బంధుః - విద్యతో సమానమైన బంధువు లేదు.

* న బ్రూయాత్ సత్య మప్రియమ్ - సత్యమైనా అప్రియం పలుకగూడదు - మనుస్మృతి

* న భార్యాయాః పరం సుఖమ్- భార్యకన్నా మరో సుఖ హేతువు లేదు. No life without wife.

* న మాతుః పర దేవతా - తల్లిని మించిన దైవం లేదు. Parents are Gods on Earth.

* నరస్య శోక దగ్ధస్య సుహృద్దర్శన మౌషధమ్ - దుఃఖాగ్ని చే దగ్ధుడైన వానికి మిత్ర దర్శనమే ఔషధం.

* న వదతి సుజనః కరోత్యేవ - సజ్జనుడు మాట్లాడదు, కార్యాన్ని సాధిస్తాడు. Deed is more important than word.

* నవస్తే ద్బహునాయకే - చాలా మంది పెత్తనం ఉన్నచోట ఉండగూడదు. Too many cooks spoil the broth.

* న వైద్యః ప్రభు రాయుషః - వైద్యుడు ఆయుస్సుకు శాసకుడు కాదు. Unfortunately, patients are not immortal.

* న హి సర్వ విదః సర్వే. న హి సర్వః సర్వం జానాతి - అందరికీ అన్ని విషయాలు తెలియవు.

* పరోపకారార్థమిదం శరీరమ్ - ఈ శరీరం పరోపకారం కోసమే. Service is superb.

* ప్రాణాయామః పరం బలమ్ - ప్రాణాయామం శ్రేష్ఠమైన బలవర్ధకం.
* మౌనేన కలహో నాస్తి - మౌనమే కలహనివారణము. Silence is golden, at times.
* యతః సత్యం తతో ధర్మః సత్యమున్నవైపే ధర్మముంటుంది.
* యతో ధర్మస్తతో జయః ధర్మమున్నవైపే జయము.
* యశోఽర్థే ధర్మసేవనమ్ యశస్సు కోసం ధర్మాన్ని సేవించాలి.
* యశః పుణ్యం చ దానేచ దానం వల్ల యశస్సూ, పుణ్యం లభిస్తాయి.
* లాభాల్లోభః ప్రవర్తతే సంపద రాగానే లోభమేర్పడుతుంది.
* వపురాఖ్యాతి భోజనం తినే భోజనాన్ని శరీరమే తెలుపుతుంది.
వపుః ఆఖ్యాతి భోజనం A man is what he eats.
* వాగ్భూషణం భూషణమ్ చక్కని వాక్కే నిజమైన అలంకారం
Tongue twist is melody.
* వాచః కర్మాతిరిచ్యతే మాటల కన్నా చేతలు మేలు. Deeds excel words.
* విద్యయాఽమృత మశ్నుతే విద్య వలన అమృతత్వాన్ని పొందుతారు.
* విద్యా దదాతి వినయం విద్య వినయాన్నిస్తుంది.
* విద్వాన్ సర్వత్ర పూజ్యతే విద్వాంసుడు అంతటా గౌరవింపబడుతాడు.
* వైద్యే, మిత్రే నిరంతరా కథా వైద్యునితోను, మిత్రునితోను ముచ్చట్లకు అంతు ఉండదు.
A doctor/friend in need is a person indeed; and in deed, too.
* శరీరం వ్యాధి మందిరమ్ శరీరం వ్యాధి నిలయం.
Body is an abode of diseases.
* శివమస్తు సర్వ జగతః సర్వ జగత్తు మంగళప్రదమగుగాక
* శుభస్య శీఘ్రమ్ అశుభస్య కాలహరణం శుభకార్యములను శీఘ్రముగా నిర్వర్తించవలెను; అశుభకార్యములకు జాగు చేయవచ్చును.
* సర్వః సర్వత్ర నందతు అందరూ అంతటా ఆనందంతో ఉందురు గాక!
* సర్వ స్తరతు దుర్గాణి అందరూ దుఃఖాలను అధిగమింతురు గాక!

* సర్వం మృత్యాది భంగురమ్ పుట్టిన ప్రతిదీ గిట్టేదే Death is the shadow of birth.

* సర్వే భద్రాణి పశ్యంతు అందరికీ శుభాలు కలుగుగాక!

* సుకృతీ గతాయుః పుణ్యాత్ములు కొద్దికాలం జీవించినా వారి జన్మ సాఫల్యం.
Those whom Gods love die young.

* పాపీ చిరాయుః పాపులు ఎక్కువ కాలం జీవించినా వారి జన్మ వ్యర్థం.

* సుపుత్రః సప్తమో రసః మంచి కుమారుడు 7వ రసం

* కుపుత్రో జాయేత క్వచిదపి కుమాతా న భవతి - చెడు కుమారుడు ఉండవచ్చునేమో గాని చెడుతల్లి మాత్రం ఉండదు.

* హంతివిద్యా మననభ్యాసః మననం చేయకపోతే విద్య నశించి పోతుంది.
Continuing education keeps one's knowledge alive/update.

## సృష్టి, కుటుంబ నియంత్రణ family planning

* చిన్న కుటుంబమే చింతలు లేని కుటుంబం. Small family is a happy family.

* రక్షించుటకు శక్తి లేనిచో సృష్టించుట మహాపాతకము. -కట్టమంచి రామలింగారెడ్డి

## సేవ service

* మంది సేవ మాధవసేవ నరులసేవ నారాయణ సేవ
జనుల సేవ జనార్దన సేవ ఊరికి సేవ ఉపేంద్రుని సేవ
ప్రజల సేవ పురుషోత్తముని సేవ బాధితుల సేవ భగవంతుని సేవ
భక్తుల సేవే భగవన్నామం Service to others is service to God.

* మంచి మార్గం తొక్కడం సేవానిరతికి సోపానం.

## సోమరితనం laziness

* సోమరిపోతులు తమ సోమరితనంలోనే నిమగ్నులై ఉంటారు.
The lazy person is preoccupied with his/her laziness.

* సోమరితనం ఒక దుర్గుణం, సహించరానిది. Laziness is a vice and intolerable.

* నిత్య సంతోషులు ఎన్నడూ సోమరులు కారు, సోమరితనం పెద్ద దుర్గుణం.
Those who remain very happy will never have internal laziness. Laziness is a great vice.

* బద్ధకానికి బానిస కాకూడదు. Don't be a slave to laziness.

* సోమరికి హితవు : పని చేయడం స్వర్గసుఖం సుమా!
Heaven never helps the men who will not act. -Sophocles

* గృహలక్ష్మికి గృహమే సర్వస్వం; పనిలో వ్యాయామమే పారితోషికం. 'వంటింటి కుందేలు' అంటే చలాకీతనం గలదని జోహారు!
" She looketh well to the way of her household, and eateth not the bread of idleness". -Proverbs 31:27

* కర్తవ్య నిర్వహణ మంచిదే; కానీ ఏమీ చేయకుండా సోమరిగా ఉండడం శోచనీయం.
I never worry about action, only inaction. -Sir Winston Churchhill

స్వామి వివేకానంద వాక్కులు/సూక్తులు

Noble thoughts, inspiring emotions
-Swami Vivekananda

* నీ పురోగమనం నీవే సృష్టించుకోవాలి. నీలో దాగి ఉన్న శక్తులను ఉపయోగించుకోవాలి.
You are the creater of your own destiny. All the strength and succour you want are within yourselves.

* ధర్త్రీమాత కున్న క్షమ నీకుండాలి. You must be all-forbearing like Mother Earth.

* పేశీబలం, నాడీ తీవ్రత సమకూర్చుకో.
Make your nerves strong. What we want is muscles of iron and nerves of steel.

* నీ సొంత ఆత్మ కన్నా వేరే గురువు లేదు. There is no teacher but your own soul.

* జీవితమనగా విశాలం, శరీరం కట్టెబారిపోతే మృతి.
Expansion is life,Contraction is death.

* జయానికి చిట్కా : గమ్యం/ధ్యేయం ఎంత ముఖ్యమో దానికొరకు సాధనకూడా అంతే ముఖ్యం. The secret of success : to pay as much attention to the means as to the end.

* ఇతరులలోని మంచిని గ్రహించు, మంచి ఏమిటో నేర్చుకో.
Learn every thing that is good from others.

* ఏ పనీ నీచం కాదు. No work is petty.

## స్వార్థము, స్వార్థపరత్వం selfishness

* 'నాది అనేది' మన దాని కన్నా, నీ దాని కన్నా మిన్న.
Mine is better than others. -Franklin, *Poor Richards Almanac*

* నీవు కేవలం నీ గురించే చూసుకుంటుంటే, ఇతరులు నీకందించే సహాయ సహకారాలు కూడా తగ్గుముఖం పడుతాయి (సన్నగిలుతాయి).
If you care only for yourself, others will begin to care less about you. -Prajapitha Brahma Kumaris

* స్వార్థమ్మేనాటికైన పరమార్థమ్మేనా? గుంటనక్క ఎన్నడైన కొదమ సింగమేనా? -గాంధీజీ, - భావన

* నాకు అందినది నాది, నాకు అందనిది మనది. -కాళోజి

## స్త్రీ woman

* సృష్టికి తలమానిక(ము). Woman, the crown of creation. -Herdeb

* స్త్రీలను గౌరవించండి (మన బస్సుల్లో ప్రత్యేక స్థానం). Honour women! -Schiller

* ఇంగ్లీషు వాళ్ళ క్రమం : Adam and Eve ; మన క్రమం : పార్వతీ పరమేశ్వరులు

* మగని కాలమందు మగువ కష్టించిన సుతుల కాలమందు సుఖము బొందు -వేమన

* ఎక్కడ స్త్రీలు పూజింపబడుతారో అక్కడ దేవతలు ఆనందంతో ఆడుతారు. -ఆర్యోక్తి

## స్నేహం friendship

* స్నేహం : నీదే నాది, నాదంతా నీదే.
Friendship : What is thine is mine, and all mine is thine. -Plautus

* స్నేహితులు : శరీరాలు వేరైనా ఆత్మ ఒక్కటే
A true friend is one soul in two bodies. -Aristotle

* పుట్టుట మన చేతుల్లో లేదు, కాని స్నేహం చేసుకోవడం మన చేతుల్లో ఉంది.
Chance makes our parents, but choice makes our friends.-Delille

* ముగ్గురు విశ్వాసపాత్రులు, స్నేహితులు . ముసలి పెండ్లాం, పెంపుడుకుక్క, జేబులో డబ్బు.
There are three faithful friends : an old wife, an old dog and ready money. -Franklin

* తరుగు పెరుగుల మాట ఎరుగునా స్నేహంబు?
స్నిగ్ధతను వీడునా స్నేహమెప్పుడైన? -కాళోజీ

## హక్కులు rights, privileges

* మనిషి ప్రాథమిక హక్కులు : తన జీవితం, స్వతంత్రం, మరియు సుఖానుభూతి కొరకై మార్గములు.
Fundamental rights : Life, Liberty and the pursuit of happiness.

* ఆత్మ రక్షణ ప్రతిమానవుని జన్మహక్కు. -గాంధీజీ

* స్వరాజ్యం నా జన్మహక్కు. -లోకమాన్య బాలగంగాధర తిలక్

## హితవు, హితవాక్కులు, బోధ goodwill

* ఆయువు, సంపద(ధనం), గృహచ్ఛిద్రము, మంత్రము, ఔషధము(?), సంగమము, దానము, మానము, అవమానము - ఈ తొమ్మిదింటినీ బుద్ధిమంతులు రహస్యముగ నుంచవలెను. -హితోపదేశము.-భావన

* పుత్రుని అయిదేళ్ళవరకూ ప్రేమగా పెంచాలి. పదిహేనేళ్ళు వచ్చువరకు కొట్టియైనను శిక్షణలో ఉంచాలి. పదహారేళ్ళు వచ్చాక స్నేహితునివలె సంభావించి,హితవు చెపుతూండాలి. -ఆర్యధర్మ

* మహావాక్య చతుష్టయము - నాలుగు మహావాక్యములు
  1. ప్రజ్ఞానం బ్రహ్మ - ప్రజ్ఞానమైన బ్రహ్మమే నా యందును కలదు.
  2. అహం బ్రహ్మాఽస్మి - నేను ఆ బ్రహ్మ స్వరూపుడనే అగుచున్నాను.
  3. తత్త్వమసి - తత్ = ఆ పరబ్రహ్మమే, త్వమ్ = నీవు, అసి = అయి ఉన్నావు.
  4. అయమాత్మా బ్రహ్మ - ఆ పరబ్రహ్మము 'ప్రత్యగాత్మ' యని చెప్పబడుచున్నది.

* ఒకే సత్పదార్థాన్ని అనగా నశింపని వస్తువును విప్రులు వివిధ రకములుగా చెప్పుచున్నారు. ఏకం సత్ విప్రా బహుధా వదన్తి.

* ఇదంతయు బ్రహ్మస్వరూపమే - సర్వం ఖల్విదం బ్రహ్మ.

* సోమరితనంలో గాని వ్యర్థ జీవనంతోగాని కాలం క్షణమైనా వృథా చేయవద్దు.

* సృజనాత్మిక ఆలోచనలతో ఓదార్పుపలుకులతో దయాళువై సంచరించాలి.

* "These three things - will, work and success,-between them fill human existence". -Louis Pasteur

* చురుకుదనం చిరాయువుగా చేస్తుంది.
  Activity prolongs longevity. -Dr. O.A. Sarma, *Medical Dictionary*, P 386

* డాక్టరుకు హితవు : నీ మందు నయం చేయలేకపోయినా సరే, బెట్ట చేయకూడదు.
  "Your medicine should do no harm even if it does no good".
  -Law of Safety

* అధిక బరువు జమ చేసుకొన్న వారికి హితవు : బీదరికం రేఖ దిగువన అలమటించి పోతూ 'అన్నమో రామచంద్రా!' అని వాపోతూ ఉన్న వాళ్ళ దుస్థితి గ్రహించి పొట్ట పెంచకండి.
  Advice to obese people : See the plight of people below the poverty line. Don't accumulate fat by overeating/evereating.

* It is better to be violent if there's violence in our hearts than put on the cloak of nonviolence to cover impotence. -MK Gandhi

* పుణ్యకర్మల చేత పాపం పోతుంది. -శ్రీ మళయాళ స్వామి

* దేహానికి వ్యాయామం ఎంత అవసరమో మనస్సుకు గ్రంథపఠనం అంత అవసరం. ఈ రెండూ మనిషికి ఆయుష్షును పెంచేవే. -ఋషిప్రోక్తం.-సూక్తులు-హితోక్తులు-2

* జయాపజయాలలో సమత్వం వహించు -శ్రీ శివానంద

* పులి పిల్లలను లాలన చేస్తున్న తల్లిపులితో తగువు వద్దు.
  జంతువులలోనే కాదు నరులలో కూడా ఇది నిజం!
  Never mess with a tigress when she is tending to her cubs.
  - an old jungle adage

  It applies to human beings, too!

* ఎంత తక్కువగా మాట్లాడితే, అంత ఎక్కువగా ఇతరులు నీ మాట వింటారు.
  The less you speak, the more you are listened to.

* సత్ ప్రవర్తన వారి ఔన్నత్యాన్ని శిఖరాగ్రాలకు ప్రసరింపజేస్తుంది. -చాణక్య
  Good conduct enhances one's merit. -Chanakya

* అనాతురత అలవరుచుకో. Let dispassion be your law. -Shankaracharya

* ఏది ముఖ్యం? ఆడంబరమయమైన జీవితమా లేక ఆదర్శ విలువలతో కూడిన జీవితమా?
What is more important ? Your standard of living or living a life with correct standards ? -Brahma Kumaris

* అధికారం అవసరమైన చోట స్థిరంగా/నిబ్బరంగా ఉండాలి, కానీ దానిని వినియోగించిన వేళ సౌమ్యముగా/సరళముగా ఉండాలి.
Be firm when authority is required, but be gentle and sweet when administering authority. -modified from Brahma Kumaris

* సాయం చేసే చెయ్యి నీ చేరువనే ఉంది.
"The biggest helping hand is at the end of your own arm".

* ప్రయత్నం మన వంతు. Attempts may fail but don't fail to attempt.

* In the present day, slow and study never wins the race; yet be not hasty.

* ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించడం సంఘటిత శక్తిని పెంపొందింప జేయడమే. -ప్రజాపిత బ్రహ్మా కుమారీస్ ఐశ్వరీయ విశ్వవిద్యాలయ

* To cultivate a spirit of universal brotherhood/sisterhood and live in harmony with nature, man and God, love & compassion for all living creatures.

* Advice హితవు

- Moderation in everything must be the motto in life.
- Avoid excesses in life, abhor tension & anxiety, live in the ambit of your capacity in any walk of life.
- Be ambitious but not greedy.
- Be assertive but not aggressive. - Be calm but not tense.
- Be wise but not foolish. - Be thrifty & frugal but not miserly.

* సదా విద్యార్థిగా ఉండు.
1. Be a student ever. 2. As long as I live, so long do I learn.

* వాగ్దానం నిలబెట్టుకో, చెప్పింది చేయి, చేసింది చెప్పు.
మాటమంతి, చెప్పు చేత సరి తూగనీ.
Suit the action to the word, the word to the action. -Shakespeare

* వినయాన్ని మించిన సులువు అభినందనము మరియొకటి లేదు.
Nothing costs less, nor is cheaper than the compliments of civility. -Cervantes

* సోమరిగా ఉంటే ఒంటరిగా ఉండొద్దు; ఒంటరిగా ఉంటే సోమరిగా ఉండొద్దు.
If you are idle, be not solitary; If you are solitary, be not idle. -Johnson

* దృఢ సంకల్పం గలవాడే మనీషి.
He only is a wellmade man who has a good determination. -Emerson

* అసమ్మతి తెలియజేస్తూ పని చేయటం పని మానుకోవడం కన్నా మంచిది.
Work under protest is better than abstinence(from work).

* సమ్మె/బందు సమయంలో ఊరికే కూర్చోడం కంటే మామూలు కన్నా ఎక్కువ సేపు పని చేయటం మంచిది. Instead of sitting idle while on "strike", work for more hours during "strike".

* తప్పు ఎన్నటం కన్నా తీర్చిదిద్దటం మంచిది. It is better to mend than find fault with.

* అపకారికి నుపకారము నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ!

* మానవుని జబ్బులలో చికిత్సకు లొంగనిది అహంభావం.
Of all the diseases, egotism is intractable.

* అవకాశం కొరకు ఎదురు చూసేవారు కొందరు; అవకాశాన్ని కల్పించుకుని ఆనందించేవారు కొందరు.
Some look for opportunities; some avail opportunities.

* తృప్తికి మించిన సంపద లేదు, సహనానికి మించిన సన్మార్గం మరొకటి లేదు.
There is no treasure equal to contentment and no virtue equal to fortitude. -Sri Sarada Devi

* బంధము సన్యాసము సమభాగములు(కావడి కుండలు)గా భావించినప్పుడే మనిషి మనీషి మరియు సుఖి అవుతాడు.
Both attachment and detachment perfectly developed, make a man great and happy. - Swami Vivekananda

* 1. నీకు ఆత్మ విశ్వాసం ఉంటే 'అలివి కానిది'/అసంభవం' అనేది ఉండదు.
Have faith in yourself and the word "Impossible" will keep away.

* 2. ఎల్లప్పుడూ మనస్సులో జయం కోరుకో. Always picture success in your mind.

* 3. దుర్బలం చేసే ఆలోచన వచ్చినప్పుడు 'కృతనిశ్చయంతో సాధిస్తాను' అని సంకల్పంతో ఆ దురాలోచనను రద్దు చేసుకో.
Whenever a negative thought comes to your mind, deliberately voice a positive thought to cancel the negative thought.

* 4. కష్టాలను గోరంతలు కొండంతలుగా చేయవద్దు.
Difficulties should not be magnified and inflated.

* 5. దైవం మనస్సులోనే ఉన్నాడనుకొని దృఢవిశ్వాసం పెంపొందించుకుంటే అంతకన్నా జయం మరొకటి లేదు, అప్పుడు అపజయం అంటూ ఉండదు.
One must keep thinking that God is within and then nothing can defeat us. 1-5. - Sudha Ramanan

* జీవించినంత కాలం నేర్చుకుంటూనే ఉంటాను. "As long as I live, so long do I learn". -Sri Ramakrishna Paramahamsa

* గత కాలపు బంధాలతో మనస్సు చిక్కుకుని ఉన్నంతవరకూ వర్తమానం అందించే సుఖాలను అనుభవించలేరు.
If your mind is caught in bondages and problems of the past, you'll not experience the joys of the present.-Brahma Kumaris

* జీవితంలో ముందడుగు వేయాలనుకుంటే కోరికలు పెరిగిపోకుండా చూసుకోవాలి.
If you want to advance in life, make sure that your WANTS don't advance. -Brahma Kumaris

* ఇతరులు నీకు విరోధంగా ఉన్నప్పుడు వారికి వెన్ను చూపకుండా, దైవానుగ్రహంతో ఏమి సాధించగలవో ఆలోచించు.
If others are against you don't put your back against the wall, see what you can gain from the company of God. -Brahma Kumaris

* నీ సహచరులు మనసు మార్చుకున్నప్పుడు నువ్వు నీ మనస్సు యొక్క స్థితిని మార్చుకోకుండా జాగ్రత్తపడు.
When your associates change their minds, make sure that you don't change your mood. - Prajapitha Brahma Kumaris

* భవిష్యత్తును గూర్చిన భయాలలోనే మనం నిమగ్నమై ఉంటే, వర్తమానం మనకు అందించే అవకాశాలు చేజారిపోతాయి.
If we get involved in fears about the future, we shall miss the chances that the present offers us.

* ఉదయం లేవగానే భార్యను, పండ్లను, పూలను, ... ... చూస్తే అశుభదోషాలు పోయి శుభం కలుగుతుంది, సుఖమూ వుంటుంది. -సుభాషితాలు

* ఎల్లప్పుడు అందరికీ అందుబాటులోనూ, సహాయకారిగానూ ఉండండి. -శ్రీ విద్యారణ్య స్వామి

* అందరి క్షేమాన్ని ఆశించి చేసే ప్రతిపనీ ధర్మయుక్తమే. -సుభాషితం

* శరీర శ్రమతో కూడినప్పుడే పని అవుతుంది; లేకపోతే అది పని అనిపించుకోదు. వినోదం. - Mark Twain, -సూక్తులు-హితోక్తులు-2

* శారీరకముగా రెండు వ్యక్తులైన స్త్రీ పురుషులు మానసికముగా ఒకే వ్యక్తి అగుటయే హిందూ దాంపత్య లక్షణం. -బోధాయన ధర్మసూత్రాలు, సూక్తులు-హితోక్తులు-2

* సత్ సంకల్పాలు మాత్రమే మనకు కలుగు గాక. -వేదం.- సూక్తులు-హితోక్తులు-2

* వాసనా రహితమైనప్పుడే వాసుదేవ దర్శనం. -శ్రీ కాశీ వరప్రసాద్ బాబు

* జలం జీవనాధారం. Water is life. జలమూలమిదమ్ జగత్.

* ద్రవమూలమిదమ్ శరీరమ్. -Dr. O.A. Sarma, *Medical Dictionary*, P 139

* నీటిలో మునిగితే మృత్యువుకు దారి. Water leads to death (by drowning).

* తల్లి గర్భంలోనుండి భూమి మీద పడ్డప్పుడు నిస్సహాయులై దుఃఖంతో వస్తారు. కన్ను మూసేటప్పుడు చిరునవ్వుతో ఆనందంగా వెళ్ళిపోవాలి.

The New Indian Express

Tender thoughts

**THREE THINGS**

Three things to respect - Old age, Religion, Law
Three things to love - Purity, Honesty, Hardwork
Three things to admire - Beauty, Intellect, Character
Three things to cultivate - Courage, Cheerfulness, Contentment
Three things to maintain - Promise, Friendship, Affection
Three things to avoid - Smoking, Drinking, Gambling
Three things to control - Tongue, Temper, Temptation
Three things to watch - Speech, Behaviour, Action
Three things to prevent - Laziness, Falsehood, Slang

C. Sushma Std x, Niraj Public School

* 1. పరుగెత్తి పాలు త్రాగే కన్నా నిల్చుని నీళ్ళు తాగటం మేలు.
  2. బీభత్సంతో కూడిన బిరియాని కన్నా తాపీగా ఒక రొట్టెముక్క తింటం మేలు.

A crumb in comfort is better than a feast in fear.

- Pippalapally Bhiksheshwar

* మేటి సత్యాలన్ని సరళతతో కూడికొని యున్నవి. మహనీయులు సరళతగలవారు.

The greatest truths are the simplest and so are the greatest men.

-Hare, Bhavan's Journal

* The Indian community in U.S.(United States), though it constitutes a brain-drain from India, it can also be looked upon as a brain-bank abroad in which India is investing for the future. -KR Narayanan " India and America"